27-4Pg1exHMNWJQERP.qxd:27-4Pg1exHMNWJQERP.qxd 01/01/01 10:09 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kakinada, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 85 పేజీలు: 12 వెల: 8.00

ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే: పాక్ ప్రధాని షరీఫ్
మానస సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ! 9లో



నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా 2లో
ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల
పంచాయితీలకు 70%,మండల పరిషత్తులకు 20% జడ్పీలకు 10% శాతం కేటాయింపు

# పి4తోనే పేదరిక నిర్మూలన



శనివారం బుడగట్లపాలెంలో జరిగిన మత్స్యకారుల సేవ సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## త్వరలో ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం
## ముఖ్యమంత్రి చంద్రబాబు

**శ్రీకాకుళం ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తామని ఆయన పేర్కొన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది తన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. ఇబ్బందులు తెలుసుకుందామనే నేరుగా మీ దగ్గరకి వచ్చా, కార్యక్రమంలో భాగంగా సీ ఎం చంద్రబాబు బుడగట్లపాలెం మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మి దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్‌ఏర్పాటు చేస్తే వేటకు సులభం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా >>2

# రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 6 పోర్టులను సమీపంలోని జాతీయ రహదారుల(ఎన్‌హెచ్'తో అనుసంధానించే రోడ్లను విస్తరించి, అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎన్‌హెచ్‌ల నుండి ఆయా పోర్టులకు చేరేందుకు ప్రస్తుతమున్న ఆర్ అండ్ బీ రాష్ట్ర రహదారులు(ఎన్‌హెచ్‌లు)విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. కళింగపట్నం, భావనపాడు, గంగవరం, రవ్వ, నిజాం పట్నం, రామాయపట్నం పోర్టులకు అనుసంధానం చేసే 15 రోడ్లను ఎంపిక చేసింది. వీటిలో కొన్ని 3.75 మీటర్లు,మరికొన్ని 5.5 మీటర్ల వెడల్పుతో ఒకే వరుసలో ఉండగా, ఇంకొన్ని 7 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలతో ఉన్నాయి. ఇలాంటి 344.34 కి.మీల మార్గాలను 10 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు. ఇందుకు రూ.1096.18 కోట్లు వ్యయం అవుతుందని ఆర్ అండ్ బీ ఇంజనీర్లు అంచనా వేశారు.శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా పరిధిలోని భావనపాడు, కళింగపట్నం, పోర్టులను కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారి-16కు అనుసంధానించే 6రోడ్ల విస్తరణకు ప్రతిపాదించారు. ఇందులో కళింగ పట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డు, గార-చింతాడ రోడ్డు,కళింగపట్నం-పర్లాకిమిడి రోడ్డు, డోల-పోలాకి-నౌపాడరోడ్డు,కోటబొమ్మాళి-సంత బొమ్మాళి రోడ్డు, నౌపడ-వెంకటాపురం రోడ్లు కలిపి మొత్తం118.60 కి.మీలు ఉన్నాయి. >>2

# రోడ్లపైకి 2వేల విద్యుత్ బస్సులు

## పదినెలల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టిన ప్రభుత్వం
## రాష్ట్ర రవాణా, క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి



క్రీడా వికాస కేంద్రంను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే స్వామి తదితరులు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్డు మరియు రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలో పర్యటన భాగంగా మడకశిర నియోజకవర్గం నందు పలుఅభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ:గత ప్రభుత్వంలో సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీని గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాం గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ విధమైన అభివృద్ధి జరగలేదు సంక్షేమమని చెప్పి సంక్షేమం కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలలలోనే అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది. నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 16500 వేల డీఎస్సీ పోస్టుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది , ఇటీవల పోలీస్ శాఖలో వివిధ పోస్టులు భర్తీ చేయడం జరిగింది, మే నెలరెండవ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నాం కర్నూలులో 2000కోట్లతో కడప ఎస్సి జెడ్ 2000కోట్లతో పనులు చేపడుతున్నాం గోదావరి జలాలతో రాయలసీమ జిల్లాల ను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడని తెలిపారు.రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇందులో భాగంగానే మడకశిర లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది రాబోయే నాలుగు సంవత్సరాలలో లోపల నా శాఖపరంగా మడకశిరలో అన్ని అభివృద్ధి పనులు చేపడతాం. అంతకు మునుపు స్థానిక ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతమైన మడకశిరనియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15వేల కోట్లతో అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు కూటమి ప్రభుత్వం మడకశిరలో నవ యుగ కంపెనీకి అతి పెద్ద సోలార్ పార్కుకు తొలి విడతగా రూ.7500 కోట్లతో జీవో విడుదల చేసిందన్నారు. అనంతరం మంత్రివర్యులు క్రీడా సముదాయాన్ని పరిశీలించారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బాల్ బ్యాడ్మింటన్ హాలును, టేబుల్ టెన్నిస్ ను. క్యారం బోర్డును మంత్రివర్యులు పరిశీలించారు. అనంతరం కదిరి అనంతపురం వయా ముదిగుబ్బ, బత్తలపల్లి బస్సు సర్వీసులను, కదిరి రాయచోటి వయ గాండ్లపెంట, ఎన్ పి కుంట బస్సు సర్వీసులను మంత్రివర్యులు ప్రారంభించారు, అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాల స్థాపనకు భూమి పూజ కార్యక్రమాల్లో మంత్రివర్యులు పాల్గొన్నారు అనంతరం మడకశిర ఆర్టీసీ డిపో నందు మంత్రివర్యులు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు.మొత్తం 1,56,964మంది విద్యార్థులు ఫీజు చెల్లించి నమోదు అయ్యారు.వీరిలో బాలురు 94,282,బాలికలు 62,682మంది ఉన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా 69సమన్వయ కేంద్రాల ఆధ్వర్యంలో 430పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉర్దూ మాధ్యమంలో హాజరయ్యే 55మంది విద్యార్థుల కోసం నంద్యాల గుంటూరు ప్రాంతాల్లో ప్రత్యేక పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 3,000 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నప్పటికీ, ఫీజుచెల్లించలేదు, వీరికోసం >>2



శ్రీనివాస రెడ్డి బావమరిది పరమేశ్వర రెడ్డి ఇంటికి విచారణకు వెళ్తున్న సిట్ బృందం

# సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

## పరమేశ్వర్ రెడ్డిని విచారించిన బృందం, రంగన్న భార్యకు నోటీసులు

**పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై విచారణ చేపట్టడానికి సిట్ రంగంలోకి దిగింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృతితో ఈ కేసును కూటమి >>2

# గిన్నిస్‌బుక్‌లోకి కీబోర్డు కళాకారులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కీబోర్డుపై స్వరాలు పలికించి అరుదైన గిన్నిస్‌బుక్ రికార్డు సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కాకాని నగర్‌కు చెందిన మాలపాటి విజయ్‌వర్ధన్ సతీమణి కూరపాటి స్రవంతి, వారి పిల్లలు మెస్సీ ఆగస్త్య, మేధా అజాలియా ఈరికార్డు నెలకొల్పారు. సంగీతంపైగల ఆసక్తి వీరిలో ఉన్నట్లు గ్రహించిన విజయ్‌వర్ధన్ హాలెల్ మ్యూజిక్ స్కూలు నిర్వహించే సంగీత శిక్షణలో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈశిక్షణ ద్వారా స్వరాలు, కీబోర్డు వాయిద్యంపై వీరు నైపుణ్యం సాధించారు. డిసెంబర్ 1న (2024)నిర్వహించిన ప్రపంచస్థాయి సంగీత కార్యక్రమంలో 18 దేశాల నుండి మొత్తం 1,090 మంది ఆన్‌లైన్ ద్వారా ఒకే టైమ్‌లో కీబోర్డుపై సరళిస్వరాలు వాయించగా 1,046 మంది అర్హత సాధించారు. గిన్నీస్‌బుక్ అధికారులు దీన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డుగా గుర్తించారు. ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు సత్కారం, సర్టిఫికెట్ల బహూకరణ నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం స్థానిక ఎంఎల్ఏ, శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు విజేతలను అభినందించి సన్మానించారు.



# మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

**విజయవాడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పు తీసుకున్న వైకాపా మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తుల వేలం దిశగా అడుగులు పడుతున్నాయి. కొంతకాలం పాటు కిస్తీలు సక్రమంగా చెల్లించినప్పటికీ ఐదేళ్ల నుంచి ముఖం చాటేశారు. సంస్థ బెంగళూరు బ్రాంచి ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపడంతో పాటు సంప్రదింపులు జరిపినప్పటికీ నిష్ఫలమే అయింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ >>2



# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకువచ్చారు. నేడు ఆయన్ను ఏసిబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితునిగా ఉన్నాడు. కేసులో ఎ-6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్ట్ చేశారు. శనివారం విజయవాడకు తీసుకువచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం హయాం నాటి రూ.వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో ఏ6గా ఉన్న ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారం చేపట్టాక నూతన మద్యం >>2

Uttarakhand Simply Heaven!
చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగం, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.
ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్
(హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి మీ హోటల్ లేదా ఆశ్రమంలో మీ ఆన్-ది-స్పాట్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మా బృందం వస్తుంది.
యాత్రికుల భద్రత / భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.
uttarakhandtourism.gov.in /UttarakhandTourismOfficialPage /UTDBofficial /uttarakhand_tourismofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్
పం.దీనదయాళ్ ఉపాధ్యాయ యాత్రాన్ భవన్, ఓఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గర్హి కాంట్., డెహ్రాడూన్

27-4pg2exHMNWJQE.qxd:27-4pg2exHMNWJQE.qxd 01/01/01 10:04 AM Page 1





శనివారం మత్స్యకారుల మహిళలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పి4తో పేదరిక నిర్మూలన

>> తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవ పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థికసాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతుందని ఆయన వారిని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చేదాని కంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని సీఎం అన్నారు. అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

## రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

>> విశాఖపట్నంలోని గంగవరం పోర్టును ఎన్‌హెచ్-16తో కనెక్ట్ చేసే 3 రోడ్లను గుర్తించారు. ఎలమంచిలి-గాజువాక రోడ్డు, అనకాపల్లి-పూడిమడక రోడ్డు, పరవాడ-అసకపల్లి రోడ్లను మొత్తం 56.55 కి.మీలు విస్తరిస్తారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రవ్వ పోర్టు నుండి కత్తిపూడి-ఒంగోలు ఎన్‌హెచ్-216కు అనుసంధానం చేసే 3 రోడ్లను ఎంపిక చేశారు. అమలాపురం-చల్లపల్లి రోడ్డు, కాట్రేనికోన-చల్లపల్లి రోడ్డు, అనంతవరం-ఒల్లంకూరు రోడ్లను 42.24 కి.మీల మేర అభివృద్ధి చేయనున్నారు. బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పోర్టుకు వెళ్ళే గుంటూరు-చీరాల రోడ్డు, రేపల్లె-నిజాంపట్నం రోడ్డు, మాచవరం-అలూ ్లరి-నిజాంపట్నం రోడ్లలో 98.90 కి.మీలు విస్తరించనున్నారు. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు కనెక్ట్ చేసే కందుకూరు-గుడ్లూరు-తెట్టు రోడ్డును 27.95 కి.మీల మేర 10 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నారు.

## సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

>> ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడం అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇటీవల చనిపోయిన రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు వరుసగా సాక్షులైన కె . శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ మూడవ తేదీన, వైయస్ జగన్ వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ ఆరవ తేదీన, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఓ ఎస్ భారతి తండ్రి 2020 అక్టోబర్ మూడో తేదీన, గంగాధర్ రెడ్డి 2022 జూన్ నెల, డాక్టర్ అభిషేక రెడ్డి 2025 జనవరి 10వ తేదీన ఐదుగురు సాక్షులు మరణించారు. దీంతో గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో సిట్ బృందం విచారణను వేగవంతం చేసింది. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి బావ మరిది కసునూరు పరమేశ్వర్ రెడ్డి ఇంటికి శనివారం సిట్ బృందము వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనక మిస్టరీ ఏంటి అన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. రంగన్న పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోనునట్లు తెలియ వస్తోంది.

## పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

>> కన్వీనర్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి హాల్ టిక్కెట్ పొందే సదుపాయం కల్పించారు. ఈ అవకాశం కేవలం ఫీజు చెల్లించలేకపోయిన విద్యార్థులకే. కొత్తగా అప్లికేషన్ చేసుకునే అవకాశం లేదు. ఆయా విద్యార్థులు 30వ తేదిన సమీప పరీక్షాల కేంద్రంలో ఫోటో ఆధార్‌కార్డు, ఫీజు సాధారణ విద్యార్థులకు రూ.400లు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.100చెల్లించి హాల్ టిక్కెట్ పొందవచ్చు. స్టడీ మెటీరియల్ అండ్ హెల్ప్‌లైన్ వివరాలు పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు), మాదిర ప్రశ్నాపత్రాలు, హెల్ప్‌లైన్ కేంద్రాల వివరాలు ఇవీ అన్నీ www.polycetap.nic.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సకాలంలో పొందుతూ పరీక్షా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# రూ.1000కోట్ల భూకుంభకోణంపై ఇడి సోదాలు

**న్యూఢిల్లీ:** గోవాలో భారీ భూ కుంభకోణం బయటపడింది. సుమారు వెయ్యి కోట్ల విలువైన ల్యాండ్ స్కామ్‌ను గుర్తించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండురోజులపాటుపలు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. గురు, శుక్రవారాల్లో తనిఖీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా సోదాలు చేపట్టారు. రోహన్ హర్‌మాల్కర్ ఈ భూ కుంభకోణంలో కీలక సూత్రధారి అని తేలింది. వెయ్యి కోట్ల మేర విలువైన ప్రాపర్టీ డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోహన్ హర్‌మాల్కర్ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేశారు. బీజేపీ టికెట్ నిరాకరించడంతో అతను ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచాడు. భూ కుంభకోణం వెనుక అతనే మాస్టర్‌మైండ్ అన్న ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన హక్కుదారులకు చెందిన భూమిని అక్రమ రీతిలో, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెవన్యూ రికార్డులను కూడా తారుమారు చేసినట్లు రోహన్‌పై కేసు బుక్కైంది. వ్యక్తిగత, ఫ్యామిలీ ఎస్టేట్‌లకు చెందిన భూముల్ని.. అక్రమ రీతిలో అమ్మేసి.. తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు. అక్రమ భూ మార్పిడి కేసులను పరిష్కరించేందుకు గోవా సర్కారు 2022 జూన్ 15వ తేదీన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి ఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 100కుపైగా ఉన్న ప్రాపర్టీలకు చెందిన 44 ఎఫ్ఐఆర్‌లను సిట్ విచారించింది. పురావాస్తు శాఖకు చెందిన అధికారుల్ని ఈ కేసులో అరెస్టు చేసింది. ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్ని విచారించేందుకు బాంబే హైకోర్టు మాజీ జస్టిస్ వీకే జాదవ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# జమ్ముకాశ్మీర్‌లో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత

### ముష్కరుల ఏరివేతలో భాగంగా భద్రతా దళాలు గాలింపు ముమ్మరం

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి తర్వాత ముష్కరుల ఏరివేతకు భద్రతా దళాలు గాలింపుచేపట్టాయి. లష్కరే తోయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు అనుమానితులకోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈక్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసంచేస్తున్నాయి. జమ్ముకాష్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేసాయి. షోపియాన్‌లోని చోటిపోరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మదక్ష నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేసాయి. మూడునాలుగేళ్లుగా ఉగ్రసంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నాడని అధికారుల వాదన. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో చురుకుగా ఉన్న టెర్రిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసంచేసారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్‌షేక్ నివాసం కూడా పేల్చేసారు. 2023 జూన్‌నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఉన్నాడు. కుల్గాంలోని ముర్రాన్‌ప్రాంతంలో ఉగ్రవాది అహసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహసన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్రశిక్షనను తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కాశ్మీర్‌లోయలోకి తిరిగొచ్చి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు తెలిపాయి. పుల్వామాలోని కాచిపొరా ప్రాంతంలో హారిస్ అహ్మద్ అనే ఉగ్రవాదిఇంటిని బాంబులతో కూల్చేసారు. 2023నుంచి లష్కరే తరపున చురుకుగా పనిచేస్తున్నట్లు అధికారులు అంచనా. ఈ ఐదుగురిపైనా ఇప్పటికే పలు కేసులునమోదయ్యాయి. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఆదిల్‌హుస్సేన్ థోకర్ మరో ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వేరువేరు పలేదు ఘటనల్లో ఇవి ధ్వంసం అయ్యాయి. వారి ఇళ్లల్లో అప్పటికే బాంబులు అమర్చి ఉన్నాయని భద్రతా బలగాలను ట్రాప్‌చేయడంకోసమే వాటిని యాక్టివేట్‌చేసారని పోలీసుల అనుమానం. అలాగే కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను భద్రతా దళాలు శనివారం అరెస్టుచేసాయి. ఖైమోహ్‌ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

## భారత్‌కు వార్నింగ్ ఇస్తున్న బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మెన్ బిలావల్ భుట్టోజర్దారీ ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత సర్కారు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని బిలావల్ ప్రస్తావించారు. సింధూ నదీ వ్యవహారంలో భారత ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి గట్టిగా బదులిస్తామని బిలావల్ తెలిపారు. భారత్ తన నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్నట్లు ఆయన ఖండించారు. సింధూ జలాలు మావే అని, అవి ఎప్పటికీ మా నీళ్లే అని, ఆ నదిలో మా నీళ్లు అయినా పారాలి లేక మీ రక్తమైనా పారాలని అని బిలావల్ తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. సింధూ నదిపై కొత్తగా కెనాల్స్ నిర్మించే అంశం గురించి ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. పరస్పర అంగీకారం లేకుండా కెనాల్స్ నిర్మించరాదు అన్న



అభిప్రాయాన్ని అక్కడ స్థానకి ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో సుకుర్‌లో జరిగిన బహిరంగ సభలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. ఈ అంశంలో పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ఆమోదం లేకుండా సింధూ నదిపై కొత్తగా కాలువలు నిర్మించరాదు అని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సింధూ నదిపై మరోసారి దాడి జరుగుతోందని బిలావల్ ఆరోపించారు. ఈసారి భారత్ ఆ ప్రయత్నానికి ఒడి గట్టిందన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌ను తప్పుగా ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ దేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు పాకిస్థాన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు బిలావల్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నదిని రక్షించుకునేందుకు, ఇండియాపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఇండియా తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు.



వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్‌ఫ్రాన్సిస్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

# పోప్‌ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి

### వాటికన్ వెలుపల బాసిలికాలో అంత్యక్రియలు

**వాటికన్ సిటీ, ఏప్రిల్ 16:** రోమన్ క్యాథలిక్ మతగురువు, వాటికన్‌సిటీ ప్రధాన క్రైస్తవ ప్రచారకుడు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది. సెయింట్ పీటర్స్ బాసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు. అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరేకు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులు డి సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.



పోప్ ఫ్రాన్సిస్ పార్థివ్ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి:డిజిపి

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఈ నెల 27 లోపు, వైద్యసేవల నిమిత్తం మెడికల్ వీసా మీద వచ్చిన వారు 29వ తేదీలోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలో అక్రమంగా ఉండే పాకిస్థాన్ జాతీయులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలో వారెక్కడెక్కడఉన్నారో గుర్తించి పాకిస్థాన్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గ్రామీణ సంస్థల కోసం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్ విడుదల చేసింది. ఈ గ్రాంట్స్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,121.20 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో పంచాయితీలకు 70%, మండల పరిషత్తులకు 20%, జిల్లా పరిషత్తులకు 10%కేటాయించింది. 2024-25సంవత్సరానికి రెండోవిడతగా కేంద్రంనుండి నిధులు విడుదల య్యాయి. జనాభాఆధారంగా గ్రామీణ స్థానికసంస్థల బ్యాంకుఖాతాల్లో పంచాయితీరాజ్ శాఖ జమచేయనుంది.

## మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

>> కార్యకలాపాలకు రుణాన్ని వినియోగించారు. రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు, వడ్డీ కలిపి ఇంకా రూ.340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదన ఉందని హెచ్‌ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించలేదు. రుణం తీసుకున్న మొత్తానికి నెలసరి వాయిదా రూ.3.40 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం భారంగా మారినందున తొలుత తక్కువ మొత్తం తీసుకుని చెల్లింపు మొత్తాన్ని క్రమేణా పెంచాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదననూ హెచ్‌ఎఫ్ఎల్ తిరస్కరించింది. రుణాలు చెల్లించడం ఆపేసినందున హెచ్‌ఎఫ్ఎల్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ప్రస్తుతం కేసు పెండింగ్‌లో ఉంది. రుణ నిబంధనలకు అనుగుణంగా బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ స్పందన రాలేదు. మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య రా.1.00
అశ్విని రా.12.38
వర్జ్యం ఉ.9.02-10.26
దు.సా.4.41-5.32
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలు అంతంత మాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలత. వస్తులాభం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** కుటుంబంలో ఒత్తిడులు ఎదురైన అనగమించి ముందుకు సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు నిదానంగా కుదురుతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో కొంత చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తు సేకరణ.

**మీనం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందడారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

>> విధానం ముసుగులో నెలనెలా రూ.50 నుంచి రూ.60 కోట్ల రూపాయల మేర ముడుపులు కొల్లగొట్టేందుకు జగన్ ముఠా నిర్వహించిన ప్రతిసమావేశంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్ర:** నంద్యాలలో ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన డిస్టిలరీలో ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్లు ఉత్పత్తి చేయించారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. మద్యం సరఫరా ఆర్డర్లను అడ్డుపెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చనే ఆలోచన అందించటంలోనూ శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్రగా సిట్ ఇప్పటికే గుర్తించింది. ముడుపుల 20 శాతానికి పెంచారు. మద్యం కుంభకోణం కుట్రదారులంతా కలిసి ముడుపుల వసూళ్ల ప్రణాళిక సిద్ధం చేశాక సజ్జల శ్రీధర్‌రెడ్డే హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముడుపులు చెల్లించే కంపెనీలకే మద్యం సరఫరా ఆర్డర్లు ఇస్తామని కాదంటే తీవ్రంగా నష్టపోతారని బెదిరించారు. కొన్ని డిస్టిలరీల ప్రతినిధులు మూలధరపై 12 శాతం ముడుపులు చెల్లించేందుకు అంగీకరించారు. తర్వాత కొద్ది రోజులకే ముడుపుల మొత్తాన్ని 20 శాతానికి పెంచేశారు. 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలా నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టవచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాంగ్రెసస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హోక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్ల రూపాయలు జమవగా ఈ అనుమానాస్పద లావాదేవీల్లో శ్రీధర్‌రెడ్డి ప్రమేయముందని సిట్ గుర్తించింది. ఆయన్ని విజయవాడకు తీసుకుని వచ్చిన ఏసీబీ ఆయనను విచారించి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది. ఈ కేసులో ప్రధాన కుట్రదారుల్లో శ్రీధర్‌రెడ్డిని ఆరో నిందితుడిగా చేర్చిన సిట్ చేర్చింది.. వచ్చే నెల 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. సజ్జల శ్రీధర్ రెడ్డితో కలిపి లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది.

## వైభవంగా శివపంచాయతన కృష్ణశిల దేవాలయ గర్భాలయ త్రిపీఠ స్థాపన

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీశివపంచాయతన కృష్ణశిల దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది.

వేదమంత్రాలు, మంగళ వాయి ద్యాల నడమ జగద్గురు శ్రీకంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శ్రీశంకరవిజయేంద్ర సరస్వతి మహాస్వామి దివ్యానుగ్రహంతో కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి శ్రీలక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి పర్యవేక్షణలో నిర్మాణ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కాగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవంలో ధర్మప్రచారకులు, తాత్వికులు చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

27-04Pg3exHMNWJQE.qxd:27-04Pg3exHMNWJQE.qxd 01/01/01 10:10 AM Page 1





పంట కాలువల్లోకి దూసుకెళ్లి ప్రైవేటు బస్సు

## పంట కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

### 30 మందికి గాయాలు

**నాగలాపురంన్రారాయణవనం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం వేంబాగం పంచాయతీ హెచ్‌డిఎసీ కాలనీ సమీపంలో శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా పంట పొలాల్లోని కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో బస్సు లోకి 30మంది కార్మికులకు గాయాలు ఏర్పడినది. గాయపడ్డ వారిలో 10మంది మాత్రమం తీవ్రగాయాలు ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక పోలీసులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ సునీల్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ అరవింద్ నిర్లక్ష్యంగా బస్సును అతివేగంతో నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను నగరి, నాగలాపురం ఆస్పత్రికి 108 వాహనాల్లో తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. స్పందించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం : ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని ఫోన్ పరామర్శించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని నగరి ఏరియా ఆస్పత్రి డాక్టర్ ప్రభావతితో పాటు నాగలాపురం డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి అవసరమైతే తిరుపతి రుయాకు తరలించాలని సూచించారు.

# మత్స్యకారుల సేవలో పథకం కింద తడ జాలర్లకు రూ. 3.32 కోట్లు లబ్ధి

**తడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ చేసింది. ఇందులో తిరుపతి జిల్లాకు సంబంధించి తడ మండలంలోని పులికాట్ జాలర్లకు రూ. 3.32 కోట్ల సాయం అందజేసారు. జిల్లాలో తడ మండలంలోనే అధికంగా లబ్ధిదారులు ఉండడంతో శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి తడ జాలర్లు ఉత్సాహంగా తరలివెళ్ళారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మెగా చెక్కు అందుకున్న వారిలో తడ జాలర్లే ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 1661 మందికి ఈ సాయం అందింది. 316 బోట్లు ద్వారా తడ మండలంలోని 16 కుప్పాల జాలర్లు వేటకు వెళ్ళుతూ విరామ సమయంలో ఈ లబ్ధి పొందారు. 57 మంది లబ్ధిదారుల పేర్లు వివిధ కారణాలతో తొలగించబడ్డాయి. 3 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయిలు తడ మండలానికి సంబంధించి సాయం అందింది. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో సూళ్ళూరుపేట మండలానికి సంబంధించి 24 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు 20 వేల రూపాయిలు చొప్పున సాయం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో వేట నిషేధ సమయంలో ఇంత పెద్ద మొత్తం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాల్యెం గ్రామంలో మత్స్యకార భృతిని అందజేయగా తిరుపతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 3947 మంది లబ్ధిదారులు ఉండగా వారికి 7 కోట్ల 89 లక్షల 40 వేల రూపాయిలు సాయం అందించారు. ఇందులో అత్యధిక లబ్ధిదారులు తడ మండలంలోనే ఉండడం చేత పులికాట్ జాలర్లను కూడా ఇందులో చేర్చడం పట్ల పులికాట్ జాలర్ల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొమ్మన్ శ్రీధర్, వివిధ గ్రామాలకు చెందిన బొమ్మన్ పళణి, జయపాల్, సుధాకర్, తడ దేశప్పన్, పరమన్, రామాపురం దేశప్పన్, తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేల చేతులమీదుగా మెగా చెక్కు అందుకుంటున్న తడ పులికాట్ జాలర్లు

# షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు భూకేటాయింపులపై సమగ్ర విచారణ చేయండి: డిసిఎంపవన్ కళ్యాణ్

### - తిరుపతిలోని దివ్వారామం క్షేత్రంలో చెట్లు నరికేయడంపై విచారణకు ఆదేశం

### - శేషాచలంలో ఫెన్సింగ్ ధ్వంసంపైనా నివేదిక కోరిన డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు, విచారణంశాలపై తక్షణం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. షిరిడీ సాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేశారని, అటవీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి కేటాయింపులు జరిపారనే అభియోగాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టిపెట్టారు. ఈ అంశంపై అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్ వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో వన్యప్రాణులు దప్పిక కోసం, తిండి కోసం బయటకు వస్తూ ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నాయని కథనాలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్ కు తగిన మరమ్మతులు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. శేషాచలం పరిధిలో మానవ ఆవాసాలకు అనుసంధానం అయిన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీటి తొట్టెల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వన్యప్రాణుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



శేషాచలం పరిధిలో ఉన్న కంచె పాడవడానికిగల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. దివ్యారామం చెట్లు నరికేయడంపై పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. తిరుపతిలో శేషాచలం అడవుల పరిధిలో అటవీ శాఖ అత్యంత సుందరంగా నిర్మించిన దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్లు నరికేయడంపై ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తిరుపతి దివ్యారామంలో చెట్లు నరికివేతలో నిబంధనల ఉల్లంఘనపై విచారణ అధికారిగా పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావును నియమిస్తూ అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు.



## అక్రమ కేసులతో కార్యకర్తలను వేధిస్తున్నారు : సజ్జల

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి పాలన అన్యాయంగా సాగుతోందని వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఆధారాలు లేని కేసులు పెట్టి వైకాంగ్రెస్ పార్టీ నాయకులను వేధిస్తున్నారని అభియోగించారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన కేసుల్లో ఎక్కడా ఆధారాలు లేవని, కేసులు పెట్టడం కోసం ఫిర్యాదులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేసులు పెట్టిన పోలీసులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు తీసుకోవడం లేదని, వాటిపైనా కోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ సోషల్ మీడియాలో అన్యాయంగా విమర్శలు చేస్తుంటే కనీసం పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం వాళ్ళు పోస్టు పెడితే వెంటాడి మరీ కేసులు పెడుతున్నారని అన్నారు. డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుతో ఉద్యోగుల్లో తీవ్ర భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారితే ఇప్పుడు కేసులు పెట్టిన పోలీసులు, వారిని ప్రోత్సహించిన వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాజధాని విషయంలో ఎంతవరకు అవసరమో అంత వరకే కట్టుకుంటే సరిపోతుందని, అనవసరంగా అప్పులు చేసి వాటిని మరలా ప్రజల నుండి వసూలు చేసే పనిపెట్టుకుంటే ఇప్పటికే అల్లాడుతున్న ప్రజలు మరీ ఇబ్బందుల్లో పడతారని తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు, వీటి వల్ల ప్రజాదరణ తగ్గదు

### - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో తమ పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్సీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఒక వ్యాఖ్య చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఏమవుతుందని ప్రశ్నించారు. జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనను 16 నెలలు జైలులో పెట్టారని పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో పార్టీ ఉందని, ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారని పేర్కొన్నారు. జగన్ వ్యాఖ్యలు హేతుబద్ధమైనవి, మద్యం కేసుతో పాటు సీనియర్ పోలీసు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఇందుకోసం కొందరు రిటైర్డ్ పోలీసు అధికారులను కూడా ఉపయోగించుకుంటున్నారని చెబుతారు. ఆ తర్వాత తమ రెడ్‌బుక్‌ను పై స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నాలు ఆరంబించారు. దీనికి తగ్గట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కూడా ఈ కేసుపై చర్చించారని అనుకోవాలని పైకి పోలవరం బనకచర్ల తదితర అంశాలపై షాను కలిసినట్లు ఎల్లో మీడియాలో వార్తలు రాయించుకున్నారు. ఆ పత్రికలలోనే జగన్‌పై మద్యం కేసు విషయంపై కూడా మాట్లాడారని తెలిపారు అంటే గంలో కాంగ్రెస్‌తో కుమ్మక్కై పెట్టినట్లుగానే ఈసారి బీజేపీతో ఒప్పందమై ఇలాంటిదేదో చేయాలని చూస్తున్నట్లు ఉన్నారు. 2014 టర్మ్‌లో బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు ప్రధాని మోడీని చంద్రబాబు కలిసినప్పుడల్లా కేవలం జగన్ కేసులపై ఏదో ఒకటి చేయాలని కోరుతుండేవారిన అప్పటి బీజేపీ అధ్యక్షుడు ఇప్పటి టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆ రోజుల్లో పలుమార్లు చెప్పేవారు అదే తరహాలో ఇప్పుడు కూడా బీజేపీ పెద్దలతో సంప్రదించి తన కుట్ర ప్లాన్ అమలు చేయాలని తలపెట్టినట్లు అనుమానాలు వస్తున్నాయి. జగన్‌పై 2011 లో పెట్టిన కేసులు ఏమిటి? ఆయన కంపెనీలలో కొందరు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని అందులో క్విడ్ ప్రోక్ జరిగిందని సీబీఐ ఆరోపించింది. అయితే ఇందుకు సంబంధించిన ఏ కంపెనీ కూడా జగన్‌పై ఫిర్యాదు చేయలేదు. అలాగే ప్రభుత్వం, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో జగన్‌కు సంబంధం లేదు. అయినా తన కంపెనీలు ఏర్పాటైన మూడేళ్ల తర్వాత కక్షపూరితంగా కేసులు పెట్టారు. జగన్‌ను ప్రజా క్షేత్రంలో ఓడించాలేమన్న భయంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిలిచారు.

## ఎన్ఐ యాక్టు కేసులో హోటల్ ఎండి అరెస్టు

**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో పేరెన్నికగన్న ఓ హోటల్ ఎండిని ఎన్ఐ యాక్టులో తిరుపతి పోలీసులు అరెస్టుచేశారు. తదుపరి అతనిని కోల్‌కతా కోర్టు ఆదేశాలతో ఆ రాష్ట్రపోలీసులకు అప్పగించారు. తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త మయూర హోటల్‌ను నిర్వహించారు. ఆయన సారధ్యంలో ఆయనకు చెందిన చక్కెరఫ్యాక్టరీకూడా నడిచేది. అయితే కరోనా సమయంలో తీవ్రంగా ఆర్థికంగా నష్టాలు రావడంతో హోటల్, చక్కెరఫ్యాక్టరీ మూసివేశాడు. గత కొన్నేళ్ళుగా ఆయన బాధితులకు దూరంగా ఉంటున్నాడు. కోల్‌కతకు చెందిన టెరాయ్ ఓవర్సీస్‌సంస్థకు 2014లో చక్కెర సరఫరాకోసం భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. అందులో భారీగానే తిరిగి చెల్లించాడు. ఇంకా బకాయిలు ఉండటంతో రుణదాత కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం ఆదేశాలతో తిరుపతి పోలీసులు ఆయనను ఆ పోలీసులకు అప్పగించింది.

# మామూళ్ల కోసం వచ్చిన అధికారులపై ఎదురు తిరిగిన మెడికల్‌షాపు నిర్వాహకులు

### ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఘటన

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మాముళ్ళ కోసం ఔషధ నియంత్రణ అధికారులు తరచుదాడులు చేస్తున్నారంటూ ఎన్టీఆర్ జిల్లా నందిగామల్లో ఔషధ నియంత్రణ అధికారులకు మెడికల్ షాపుల యాజమానులు ఎదురుతిరిగారు. మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారుల దాడులు చేస్తున్నారు. అయితే చీటికి మాటికి వారు తనిఖీలు పేరిట విసిగిస్తున్నారంటూ మెడికల్ మెడికల్ షాపుల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ అధికారుల తనిఖీలను వారు అడ్డుకుంటున్నారు. అయినప్పటికి అధికారులు తనిఖీలకు రావడంతో మందుల షాపుల యాజమానులు అడ్డుకున్నారు. దాంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఔషధ నియంత్రణ అధికారుల దాడులను దుకాణాల యజమానులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వ్యతిరేకించారు. దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న సమయంలో గొడవ ప్రారంభం కాగా మెడికల్ షాపుల యజమానులు అందరు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులపై ఎదురుదాడికి దిగడంతో అక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాయిడు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులకు అండగా నిలిచి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు. అధికారుల తనిఖీలతో నందిగామలో మెడికల్ షాపులన్నింటినీ మూసివేశారు. దీనివల్ల మందుల కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. తమ విధులను అడ్డుకున్న షాపుల యజమానులు, ఛాంబర్ ప్రతినిధులపై ఔషధ నియంత్రణ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఔషధ ఇప్పటికే ఫిర్యాదు చేసారు. పట్టణంలో మెడికల్ షాపుల యజమానుల మధ్య వ్యాపారపరంగా పోటీ ఉండటం, సమన్వయలోపంతో ఈ గందరగోళానికి కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో . ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు చేసుకోవడంతో అధికారులు తనిఖీలకు వచ్చారు. ఈ సమయంలోనే దుకాణాల యజమానులు అధికారులకు అడ్డం తిరగటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. తమ విధులను నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నందిగామలోని రెండు మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు దాడులు చేశారు. ఈ సమయంలో అధికారులకు, దుకాణాల యజమానులకు మధ్య వాగ్వాదం నెలకొంది. మామూలు కోసమే అధికారులు దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మెడికల్ షాప్‌ల యజమానుల సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ఆరోపించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ నెలవారీగా తీసుకునే మామూళ్లు చాలక అదనంగా డిమాండ్ చేస్తున్నారని మెడికల్ షాపుల యజమానులు సురేష్‌పై విరుచుకుపడ్డారు. మామూళ్ల అడిగినంత ఇవ్వకపోతే ఈగల్ టీం సిబ్బందిని పంపి తనిఖీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని, జిల్లాలోని వివిధ మెడికల్ దుకాణాలపై దాడులు సందర్భంలో వాటి నిర్వహకులు ఎదురు తిరుగుతున్నారు.

# తిరుమల సమాచారం

## మే 11నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:చి** చిటిటిడి ఆధ్వర్యంలోని తిరూచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 13వరకు మూడురోజులు వసంతోత్సవాలు నిర్వహించిచనున్నారు. మేనెల 10వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. భక్తులు 150 రూపాయలు చెల్లించి ఒక్కొక్కరు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. వసంతోత్సవాల్లో భాగంగా మేనెల 12వతేదీ ఉదయం 9.45గంటలకు అమ్మవారి స్వర్ణరథోత్సవం నిర్వహిస్తారు. వసంతోత్సవాలు జరిగే మూడురోజులు మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతారు. కాగా మేనెల 6వతేదీ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది.

## వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు

**తిరుమల,ఏప్రిల్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో బాటు వారాంతపుకావడం, శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఐదుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్థరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. వేసవిసెలవులు కూడా కావడంతో రద్దీ విపరీతంగా ఉంది. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఒక్కోవాహనం క్షుణ్ణంగా తనిఖీకి 15నిమిషాలు సమయం పడుతోంది. టోల్‌గేట్ తనిఖీలకు ఉదయం నుండి వాహనాలు బారులుతీరాయి.

## నాయీబ్రాహ్మణుల వేతనం పెంపుతో పూజలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితోబాటు ఇతర దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణుల జీతాలను భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తిరుమల,తిరుపతిలోని నాయీబ్రాహ్మణుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాయీబ్రాహ్మణుల పెంచిన వేతనాలు 25వేల రూపాయలు విడుదల చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,దేవాదాయమంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద కల్యాణకట్ట నాయీబ్రాహ్మణుల సంఘం కార్యదర్శి జి.ప్రసాద్, అధ్యక్షుడు శ్రీహరి ,శేఖర్, గిరిధర్, కల్యాణకట్ట నాయీబ్రాహ్మణులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు.

## ఆక్టోపస్ నిఘాలో తిరుమల - కొనసాగుతున్న తనిఖీలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రనిఘావర్గాల ముందస్తు సమాచారంతో హిందువుల పుణ్యక్షేత్రం తిరుమలకు నాలుగంచెల భద్రత కొనసాగుతోంది. కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ నుండి ఔటర్,ఇన్నర్ రింగురోడ్డులు పూర్తిగా ఆక్టోపస్ బలగాలు నిఘాలో ఉన్నాయి. తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ ,ఆక్టోపస్ బలగాలు నిరంతరం తుపాకులతో పహారాకాస్తున్నారు. కొండంతా నాలుగువేలకుపైగా సిసికెమెరాలు నిఘా ఉంచడంతోబాటు పరిసరాలన్నీ పూర్తిగా భద్రతలవలయంలో ఉన్నాయి. మూడురోజుల క్రిందట జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో హిందూపుణ్యక్షేత్రం తిరుమలలో హైఅలర్ట్ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం నుండి రెండో,మొదటి ఘాట్‌రోడ్లు పూర్తిగా బాంబుడిస్పోజల్ పోలీసులు, ఆర్మ్‌డ్‌రిజర్వు పోలీసులు, ఎస్‌టిఎఫ్ దళాలు తుపాకులతో, పోలీసు జాగిలాలతో కొండక వస్తున్న ప్రతి భక్తుడిని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగాతనిఖీ చేసి పంపుతున్నారు. అనుమానం కలిగితే ఘాట్‌రోడ్లపై మధ్యలోనే ఆపివేసి తనిఖీలుచేస్తుండటం భద్రతను అప్రమత్తం చేసింది. తిరుమలకు ప్రదాన ప్రవేశమార్గం అలిపిరి టోల్‌గేట్‌లో భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మరింత నిశితంగా యాత్రికుల లగేజీలు, వాహనాలను, యాత్రికులను తనిఖీ చేస్తున్నారు.

లింకురోడ్డు వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరచారి. వెంకట్రావు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రల పర్యవేక్షణలో పోలీసులు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం తిరుమలలోని మేదరమిట్ట, అర్చకుల నిలయం సమీపం ప్రాంతం, ఎస్వీమ్యూజియం, ఔటర్‌రింగురోడ్డు, పాపవినాశనమ్ మార్గంలో ఆక్టోపస్ బలగాలు, పోలీసులు ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. తిరుమల,తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతోబాటు భక్తులు బసచేసే యాత్రికుల వసతి సముదాయలు, పలుచోట్ల పార్కింగ్‌లలో ఆపిన వాహనాలను మెటల్‌డిటెక్టర్లతో పరిశీలిస్తుండటం విశేషం.

## తప్పిపోయిన బాలుడు

### తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాత వార్త ప్రతి నిధి:** కర్నాటక శివమొగ్గకు చెందిన ఓ భక్తుల కుటుంబం తిరుమలకు రావడం, శుక్రవారం రాత్రి మాధవనిలయం వద్ద మాన్విత్(06)తప్పిపోయాడు. తల్లిదండ్రులు తిరుమల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శనివారం ఉదయం 8గంటలలోపు బాలుడ్ని గుర్తించారు. రాత్రి తల్లిదండ్రుల చెంత నుండి కనిపించకుండా పోయిన బాలుడు ఆర్టీసి బస్టాండుకు సమీపంలో ఉండగా శనివారం ఉదయం కమాండ్ కంట్రోల్ సిబ్బంది గుర్తించారు. తిరుమల 2టౌన్‌పోలీసులు బాలుడ్ని అప్పగించారు.



## అలిగి వచ్చిన విశాఖ మహిళ అప్పగింత

**తిరుమల, ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబసమస్యలతో ఇంటినుండి అలిగి తిరుమలకు వచ్చిన ఓమహిళను తిరుమల పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. విశాఖపట్నం అక్కయ్యపాలెంకు చెందిన రమ్యరాజు(40) ఇంట్లో సమస్యలతో గురువారం రైలులో తిరుమలకు చేరుకుంది. విశాఖలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తిరుమలకు చేరుకున్న మహిళ శుక్రవారం మధ్యాహ్నం ఓ ఫోన్ నుండి ఇంటికి ఫోన్‌చేసి వివరాలు తెలిపింది. విశాఖ 4వ టౌన్ పోలీసులు తిరుమల పోలీసులకు సమాచారం అందించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరుగాలం కష్టమంతా వృధాఅయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపారనష్టాన్ని మిగిల్చింది. వరుణాగ్రహానికి చేతికందొచ్చిన పంటనేల పాలైంది. కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నట్టేట ముంచాయి. నోటికాడి బుక్క నీటిపాలడంతోదిక్కు తోచక తలలుపట్టుకున్నారు. అకాల వర్షాలు అన్నదాతల ఆరుగాల కష్టాన్ని ఆగంఆగం చేస్తున్నాయి. పొట్టదశలో ఉన్నపైరు, కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్నధాన్యం నీటి పాలవుతుండటాన్ని చూసి రైతన్న గుండె చెరువవుతోంది. రాలిపోతున్న మామిడి కాయలు, నాశనమవుతున్న కూరగాయలతో ఆశలు అడియాశలవుతున్నాయి. రబీ సీజన్‌లో పంటలు వేసిన మొదట్లో సాగునీటి కొరతతో రైతులు కష్టాలుపడ్డారు. కానీ ప్రస్తుతం కోతల సమయంలో అకాల వర్షాలు వారికి శరాఘాతంగా మారాయి. మధ్యలో మార్చిలోనూ వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిన్నాయి. ముందు వేసవిలో భారీవర్షాలు, ఈదురుగాలులు అన్నదాతల వెన్నువిరుస్తున్నాయి. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణంగా నవంబర్ నుంచి మే వరకు యాసంగి కొనసాగుతుంది. అయితే వాతావరణ మార్పులు రైతుల ఆశలకు గండి కొడుతున్నాయి. అకాలవర్షాలు, వడగళ్లతో ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, మామిడిపంటలకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కొన్నేళ్లుగా ఈనష్టాలు ఆనవాయితీగా మారాయి. పంట నష్టాలకు ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నిధులనుంచి సాయం అందించాలి. అకాల వర్షాల విషయంలో మాత్రం సరిగా అందడంలేదు. వ్యవసాయశాఖ నిబంధనలు కూడా అసంబద్ధంగా ఉంటున్నాయి. ఒక రైతుకు సంబంధించి మూడోవంతు కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే సాయం పొందేందుకు అర్హులుగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆలోపు నష్టపోయిన వారికి ఎలాంటి సాయం అందడం లేదు.

# పంట పరిహారం అందేనా!

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతను ప్రకృతి పరీక్షిస్తోంది. విత్తు నాటిన నుండి పంట చేతికొచ్చేంత వరకూ ఏదోఒక రూపంలో రైతులను దెబ్బతీస్తోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కురిసిన అకాల, వడగండ్ల వానలు రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఈ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లింపు ప్రశ్నార్థకంగా మారింది. నష్టపరిహారం కోసం రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. అయితే ప్రభుత్వాల ఆంక్షలు, మార్గదర్శకాలతో పంట దెబ్బతిన్న పలువురు రైతులకు పరిహారం ఎంతవరకూ అందుతుందనేది సందేహాస్పదమే అవుతోంది. రెండు రాష్ట్రాల్లో వడగండ్ల వానకు ఆహార ధాన్యాలతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మొక్కజొన్నతో పాటు, మామిడి, అరటి, కూరగాయల తోటలు నేలవాలాయి. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయలు చెల్లిస్తామని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఇంత వరకూ దానిపై ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోపక్క పంటకీలక దశలో వర్షాలు కురుస్తుండటంతో దిగుబడులు భారీగా తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు తీసుకొచ్చి పంటలుసాగుచేస్తే నష్టాలే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే పరిహారం కాసింత ఊరట నిచ్చే అవకాశంఉన్నా రైతులకు మాత్రం నిరాశే మిగులుతోంది. ఇటీవల కురిసిన పంట నష్టంపై సమగ్రంగా పరిశీలించి అంచనా వేయడంలో సైతం రైతులకు అన్యాయమే జరుగుతోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టంపై వ్యవసాయ శాఖలు సర్వేలుచేస్తున్నాయి. గత నెల నుండి ఇటీవల వరకూ రాష్ట్రంలో ఈదురుగాలలతో కూడిన అకాల, వడగండ్ల వానాలు పడ్డాయి. ఈ నేపథ్యంలో పంట నష్టాలపై సర్వే చేసి దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. గ్రామాల వారీగా, సాగుదారులైన రైతులు, కౌలురైతులతో సహా సర్వేచేపట్టి నష్టం వివరాలు పూర్తిగా పంపాలని స్పష్టంచేసింది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

ఇటీవల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు సర్వే చేసి వివరాలను సేకరించారు. కాగా పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. అంటే వేసిన పంటలో 33శాతానికి మించి నష్టం జరుగుతుందో ఆ పంటను, సంబంధిత రైతులపేర్లను పరిహారం జాబితాలో చేర్చుతారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పంట



నష్టం వివరాలను అధికారులు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. క్లస్టర్ల వారీగా పంట గ్రామాల్లో ఏ పంటలు, ఎంత మేరకు సాగయ్యాయి, అందులో దెబ్బతిన్న పంట ఏవి తదితర సమాచారాన్ని సేకరించారు. ఈ విధంగా సేకరించిన వివరాలతో పాటు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు, బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. వీటిని మండల, జిల్లాస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మదింపు చేసి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తదుపరి వీరు ఇచ్చే నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వనుంది. కాగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు రైతు సంఘాల అంచనా. అయితే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే గత నెలలో కురిసిన వర్షాలకు తెలంగణలో ఇన్‌పుట్ సబ్సిడీకింద ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున మార్గర్శకాలకు అనుగుణంగా పంపిణీచేస్తామన్నా అది పూర్తిస్థాయిలో ఇంకా అమలు కాలేదు. తదుపరి రెండు దఫాలుగా కురిసిన వడగండ్ల వానాలు కారణంగా దెబ్బతిన్న పంటకు ఇంతవరకూ పరిహారం అంద లేదు, అదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే అసలు పంట నష్ట పరిహారం పంపిణీ కాలేదు. మార్చి 21 నుండి ఈ నెల 15 వరకు కురిసిన వడగళ్ల వానలతో జరిగిన పంటనష్టంపై వ్యవసాయ శాఖ నివేదికలు తెప్పించింది. దాదాపు 16 జిల్లాల్లోని 78 మండలాల్లో సుమారు 15,600 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దెబ్బతిన్న పంటల్లో 9500 ఎకరాల్లో వరి, 4900 ఎకరాల్లో మొక్కజొన్న, 380 ఎకరాల్లో మామిడి ఇతర పంటలు ఉన్నాయి. వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న, శనగ ఉండగా, ఉద్యాన పంట అయిన మామిడి, సపోటా, కూరగాయలు తదితర తోటలకు నష్టం వాటిల్లింది. పంట నష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించినాఅది కార్యరూపం దాల్చలేదు. గత ఏడాదిలో అకాల వర్షాలకుదెబ్బతిన్న పంటకు ప్రభుత్వం రూ.10వేలు పరిహారం పంపిణీ చేసింది. ఈసారి అకాల వర్షాలకు కూడా రూ.10వేలు ఇచ్చేందుకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు పంపించింది. చాలా మంది రైతులకు రైతుభరోసా జమకాలేదని, కనీసం పరిహారం పెంపుతోనైనా ఉపశమనం కలుగుతుందని రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలోనే పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో అధికారులు వేసిన అంచనాల్లో కూడా గందరగోళం నెలకొంది. ఆయా జిల్లాల్లో వ్యవసాయశాఖ అధికారులు ఏఓల నుండి రమారమి అంచనాలతో నివేదికలు రూపొందించారు. కొన్ని చోట్ల అయితే అది కూడా జరగలేదు. ఈ విధంగా వివిధ జిల్లాల్లో అధికారుల ప్రాథమిక అంచనాలకు వాస్తవంగా దెబ్బతిన్న విస్తీర్ణానికి ఎక్కడా పొంతన లేకుండా పోయిందని రైతుల వాదన. కాగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతన్నలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి, ధాన్యం, మొక్కజొన్న, కాకరవంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, కోట్లాది రూపాయల నష్టంవాటిల్లింది. గాలివాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఈదురుగాలులకుమామిడి, బొప్పాయి నేలవాలింది. అనంతపురం జిల్లాలో భారీ ఈదురుగాలులకు మామిడి పంట నేలరాలింది. మామిడి పంట మరో నాలుగైదు రోజుల్లో కోయాల్సి ఉండగా ఇంతలోనే ఈదురు గాలులకు కాయలన్నీ రాలిపోవడం దురదృష్టకరం. విజయవాడ శివారుప్రాంతాల్లో ఈదురుగాలులకుమామిడి పంట దెబ్బతింది. ఎక్కువస్థాయిలో చెట్టు నుంచి కాయలు రాలి కిందపడ్డాయి. రేపో, మాపో పంటను కోసి మార్కెట్‌కు తీసుకువెళ్దామని రైతులు భావించేలోపే అకాలవర్షం వారి ఆశలను నేలకూల్చింది. అసలే ఈ ఏడాది అంతంతమాత్రంగా మామిడి దిగుబడులు రాగా, ఉన్న పంట కాస్తా వర్షార్పణమైంది. లక్షల రూపాయలు వెచ్చించి మరీ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మామిడి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భారీవర్షాలతో దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఇక వరి, మొక్కజొన్న పంట వేస్తే ఎకరానికి రూ.23వేల వరకు పెట్టుబడి వస్తోంది. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం ఎకరాకు పరిహారం రూ.20 వేలు చెల్లించాలని రైతుసంఘాలు కోరుతున్నారు. పంట నష్టం లెక్కింపును దెబ్బతిన్న పంటలో 33 శాతం కాకుండా ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనావేసి దానిప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. రెండు సీజన్లకు సంబంధించిన పెట్టుబడి సాయం దక్కలేదని, కనీసం పంట పరిహారమైన పెంచి అప్పుల నుంచి ఆదుకోవాలనే డిమాండ్ ఉంది. ●

జమ్ముకాశ్మీర్

పహల్గావ్‌లో జరిగిన దాడి తర్వాత దాయాది దేశంలో వణుకుపుడుతున్న సంగతి మనం దరం చూస్తూనే ఉన్నాం. ముందు నుంచి వాచాలత్వం ఎక్కువ ఉన్న పాకిస్థాన్ పాలకులు ఈసారికూడా అదే వంత పాడారు. పాక్ మాజీ ప్రధాని భుట్టో తరహాలోనే ఆయన తనయుడు కూడా ఈసారి తన నియంతృత్వాన్ని చాటుకున్నారు. మా నీళ్లైనా పారాలి లేకుంటే భారతీయుల రక్తమైనా పారాలి అంటూ అసందర్భపు ప్రేలాపనలు చేసారు. ఒక్కసారిగా భారత్ చేపట్టిన కార్యాచరణతో మింగుడుపడని పాకిస్థాన్‌కు ఏంచేయాలో అర్థం కానిస్థితిలోనే ఇలా వాచాలత్వం ప్రదర్శిస్తున్నారు. ఓపక్క పాక్‌తో తెగతెంపులు చేసుకుంటూనే భారత్ తనదైన శైలిలో యాంటి టెర్రర్ ఆపరేషన్ చేపడుతోంది. ఉగ్రవాద సానుభూతిపరులు, ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నవారిని క్రోడీకరించింది. పహల్గావ్ తర్వాత ఇక మొత్తం ఆపరేషన్ షురూ చేసింది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను గుర్తించి వాటిని పేల్చివేసింది. ఒక్కొక్కరి ఇంటిని గుర్తించి వెనువెంటనే వాటిని ధ్వంసం చేసింది. అంతేకాకుండా బండిపోరాలో ఎన్‌కౌంటర్‌లో లష్కరే టాప్ కమాండర్‌ను అంతం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌వైపు ఫోకస్ పెంచింది. అటుగా వస్తున్న సరిహద్దు కవ్వింపు చర్యలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తూనే మరోవైపు దేశంలో ఉగ్రవాదుల ఏరివేత, నిర్మూలన పెద్దఎత్తునే చేపట్టింది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్న సామెతగా జమ్ము కాశ్మీర్‌లో నెలకొన్న పేదరికం కారణంగా మిలిటెంట్ గ్రూపులు స్థానికులను ప్రలోభాలకు గురిచేసి సైనికదళాల ఆనుపానులు తెలుసుకుంటున్న సంగతి తెలిసిందే. ఏళ్లతరబడి ఇదే కుట్రలను అమలు చేస్తూ ఉగ్రముష్కరులు తమకుట్రలు అమలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు భారత్ దళాలు చేపట్టిన ఏరివేతలో ఉగ్రవాదులతోపాటు వారి సానుభూతిపరులపైనా ఫోకస్ పెంచడంతో ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో ఈ కుటుంబాలు బిక్కుబిక్కుమని కాలంగడిపే రోజులు వచ్చాయి. ఇదొక నిరంతర కార్యాచరణగా కొనసాగితే తప్ప జమ్ము కాశ్మీర్‌లో అధికరణం రద్దుకు సాధికారత ఉండదు.

# మూలాలను పెకలించాల్సిందే!

**ఎ.వి.వి ప్రసాద్**

అలాగే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఆరాష్ట్ర అసెంబ్లీకి కూడా పరమార్థం ఉండదనే చెప్పాలి. ఇందుకోసం కేంద్రం చేపట్టిన కార్యాచరణకు విధిగా ఇప్పుడు అక్కడ ఎన్నికైన పాలకులు కూడా శ్రద్ధచూపించాలి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్, షోపియాన్, బండిపోరా, రాజౌరి వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఈ ఉగ్రకదలికలు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర సర్కారు ఎప్పుడో గుర్తించింది.



ఉగ్రవాదులు

ఉగ్రవాదులతో పాటు ఉగ్ర సానుభూతి పరులపైనా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాల్సిన అవసరాన్ని ఇప్పటి పరిస్థితులు చాటి చెపుతున్నాయి. సరిహద్దుల మీదుగా పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడ ఉగ్రశిబిరాల్లో శిక్షణ పొంది సొంత గడ్డపైనే మిలిటెన్సీని అమలు చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోను క్షమించేది లేదని అటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇటు ప్రధాని నరేంద్రమోడీ సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నారు. అంతేకాదు ప్రతి రక్తం బొట్టుకు ఉగ్రవాదులు మూల్యం చెల్లించుకుంటారని, అంతేకాకుండా వారికి ఆశ్రయం ఇస్తున్న, సహకరిస్తున్న దాయాదికి సైతం ఇక నూకలు చెల్లాయన్న సంకేతాలు బలంగానే పంపించారు. పహల్గావ్ దాడి జరిగి ఇప్పటికి నాలుగురోజులు గడుస్తున్నాయి. ముందు సరిహద్దు గడ్డపై ఉన్న ఉగ్రవాదుల ఏరివేతను ఎలాగూ విజయవంతం చేసుకోగలిగే భారత్ ఇప్పుడు దాయాది పై చేపట్టే కార్యాచరణ ఎలా ఉంటుందన్నదే ఆసక్తికరంగా మారుతోంది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు భద్రతా బలగాలు పేల్చివేస్తే మరో రెండు ఇళ్లు ఉగ్రవాదులే స్వయంగా పేల్చుకున్నట్లయింది. భద్రతా దళాల కోసమని అమర్చిన శక్తివంతమైన పేలుడు సామగ్రి యాక్టివేట్ అయినట్లు గుర్తించిన వెంటనే అక్కడి నుంచి వచ్చేసిన మన బలగాలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాయి. ఇక అప్పటి నుంచే ఏరివేత భారీఎత్తున కొనసాగిస్తోంది. ఈసంగతి అటుంచితే పుల్వామా దాడి తర్వాత మెరుపు దాడులతో పాక్‌ను గడగడలాడించిన భారత్ ఇప్పుడు అంతకంటే ఎక్కువ మందిని అంటే 26 మందిని పొట్టనపెట్టుకున్న పహల్గావ్ ముష్కరులను ఎట్టిపరిస్థితుల్లోను వదిలిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఉంది. మంచిదే. ఉగ్రమూకలకు భారత్‌లో స్థానం అనేదే ఉండకూడదు. మూలాలను సైతం పెకిలించాల్సిందే. అయితే ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అమాయక ప్రజలు బలయిపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత కూడా కేంద్రం పైనే ఉంది. ఉగ్రవాదానికి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయన్నది జగమెరిగిన సత్యమే. అక్కడ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చెందుతున్న భారత్ పైకి ఉసిగొల్పడం అనేది నిత్యకృత్యంగా మారింది. దాయాది దేశంలో ప్రభుత్వం నడుస్తున్నా సైనిక పాలనకే ఎక్కువ మొగ్గు. అందువల్లనే అక్కడ ఐఎస్ఐకి ఎక్కడ లేని ప్రాధాన్యం లభిస్తుంది. ఆ నిఘా సంస్థకు పట్టుకున్న జాడ్యం వల్లనే ఇప్పుడు మనదేశంలో ఇలా అమాయక పౌరులు బలైపోతున్నారు. పైగా హిందువులను వేరుచేసి మరీ వారిని కాల్చివేస్తున్నారంటే వారిలో కరుడుగట్టిన ఇస్లామిక్ వాదం ఏమేర ఉందో తెలుస్తుంది. అటు దాయాదిపై కార్యాచరణ చేపట్టడంతోపాటు ఇటు సొంతగడ్డపై ఉన్న ముష్కరులను సమూలంగా ఏరివేయకపోతే భారత్‌కు ఎప్పటికీ దాయాది నుంచి ఈ ముప్పు కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదుల ఏరివేతకంటే వారికి సహకరిస్తున్న సానుభూతి పరులే ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద ముప్పు అని పాలకులు గ్రహించాలి. ముష్కరుల ఇళ్లను ఎలా కూల్చివేస్తున్నారో అదేరీతిలో సానుభూతిపరులకు సైతం గుణపాఠం చెప్పకపోతే దాయాది నుంచి ఇలాంటి అసాంఘిక మూలాలు ఎప్పటికీ భారత్‌కు ముప్పుగానే పరిణమిస్తాయి. ●

పాకిస్థాన్

మా దేశంలో ఉగ్రవాదానికి తావు లేదని, అసలు ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలు మా దేశంలో లేనేలేవని బుకాయిస్తూ వచ్చిన పాకిస్థాన్ ఎట్ట కేలకు నోరుజారో, లేక నాలుక్కరు చుకునోకాని తప్పును అంగీకరించింది. గడచిన మూడుదశాబ్దాలుగా తమ దేశంలో ఉగ్రవాదులున్నారని, వారిని పెంచి పోషించిందికూడా తామేనంటూ సాక్షాత్తూ ఆదేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టం చేసారు. ఈ చెత్త పనులన్నీ కూడా తాము అమెరికా కోసం మాత్రమే చేసామని నేరం అమెరికాపై నెట్టేసారు. సీమాంతర ఉగ్రవాదాన్ని విభజన నాటి నుంచే కొనసాగిస్తున్న దాయాది దేశం అంతర్జాతీయ వేదికలపై కూడా భారత్‌ను తిట్టిపోస్తూండటం, వాటిని భారత్ కడిగిపారేయడం వంటివి జరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితిలో తరచూ భంగపాటుకు గురవుతున్నా ఉగ్రవాదాన్ని తాము ప్రోత్సహించడం లేదని, తమ దేశంలో లేనేలేదని చెప్పుకుంటూ వచ్చింది. అప్పటి పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ హయాం నుంచి ఇప్పటి షెహబాజ్‌షరీఫ్ సంకీర్ణ సర్కారు వరకూ కూడా ఇదేపాట పాడింది. అయితే పహల్గావ్ దాడి తర్వాత ఒక్కసారిగా ఆదేశంలో వణుకు బయలుదేరిందనే చెప్పాలి. పీవోకేపై మెరుపు దాడులు జరుగుతాయనో లేక ఏ క్షణంలో అయినా యుద్ధం ప్రకటించవచ్చనే ఆందోళనతోనో కాని పాకిస్థాన్ పౌరుల్లోను, పాలకుల్లోను కూడా నరనరాల్లోను భయంపీడిస్తోంది. అందుకే రక్షణమంత్రి ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రసంస్థలకు నిధులు సమీకరించడం, ఉగ్రవాదులకు శిక్షణ, ఉగ్రవాదానికి మద్దతివ్వడం, ఉగ్రసంస్థల కార్యాలయాలకు స్థావరాల వసతి కల్పించిన పాక్ ఇప్పుడు పహల్గావ్ దాడి ఒక కుట్రగా అభివర్ణిస్తూ అంతర్జాతీయ విచారణకు ఆదేశించాలని అందుకు తాము పూర్తిగా సహకరిస్తామంటూ కొత్తరాగం అందుకుంది. ఇవన్నీ ఇలా ఉంటే దాయాది దేశ రక్షణమంత్రి మాత్రం ఉన్నదున్నట్లు చెప్పేసారనే మనం అనుకోవాలి. అమెరికా, బ్రిటన్‌తోసహా ఇతర పశ్చిమ దేశాలు, పాశ్చాత్య దేశాల ఒత్తిడితోను, వాటిప్రాపకం కోసమే ఇదంతా చేసామని అంగీకరించారు. దీనివల్ల మూడు దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు పడినట్లు కూడా

# ఔను..వాళ్లున్నారు!

**గన్ని మోహన్**

చెప్పిన రక్షణమంత్రి ఇది పొరపాటు కార్యాచరణే నని ఆ తర్వాత తెలుసుకున్నామన్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ చేరకపోయి ఉంటే ఇప్పుడు తిరుగులేని ట్రాక్ రికార్డు ఉండేదన్నారు. పాక్ రక్షణమంత్రి వైఖరి ఇలాఉంటే సాక్షాత్తూ ఆదేశ ఉపప్రధాని ఇషాక్‌ధర్ మాత్రం నరనరానా తన ఇస్లామిస్టు వాదాన్ని జీర్ణించుకున్నారు.



ఖవాజా ఆసిఫ్

పహల్గాంవ్‌లో దాడిచేసిన వారుబహుశా స్వాతంత్ర్య సమరయోధులై ఉంటారని చెప్పడం ఆ దేశ మత ఛాందసవాదానికి పరాకాష్ట. తాజాగా పాక్ రక్షణమంత్రి పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర సంస్థల వివరాలు వెల్లడి తోపాటు లష్కరే తోయిబాకు గతంలో పాకిస్థాన్‌తో కొన్ని సంబంధాలు కూడా ఉన్నాయని అంతర్జాతీయ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో అంగీకరించారు. అయితే ఈఉగ్రవాద సంస్థ ఇప్పుడు పాకిస్థాన్‌లో అంతమైందని, అలాంటప్పుడు అనుబంధ సంస్థ అంటూ చెపుతున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఎక్కిడిదని ఆయన ఎదురు ప్రశ్నలు వేసారు. లష్కరేనే లేనప్పుడు ఇక ఆఫ్‌షూట్ సంస్థ ఎక్కడి నుంచి వస్తుందని కొంతమేర తప్పించుకునే వైఖరి ప్రదర్శించినా మొత్తంగా తమదేశం ఉగ్రవాద, సంస్థలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఒప్పుకున్నారు. కేవలం పశ్చిమదేశాల ప్రాపకం కోసమే ఇదంతా చేస్తున్నామని, అయితే ఇది తప్పుఅని తెలుసుకున్నామని, అందుకే పాకిస్థాన్ ఇప్పటికీ భారీ మూల్యం చెల్లించుకుంటున్నదని అన్నారు. సోవియట్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలోను, 9/11దాడుల్లో పాక్ చేరకపోయి ఉంటే తమ దేశానికి నిష్కళంకమైన ట్రాక్‌రికార్డు ఉండేదని చెప్పారు. సోవియట్‌కు వ్యతిరే కంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ అమెరికాకు మద్దతిచ్చింది. అలాగే అల్‌ఖైదా2001సంవత్సరం సెప్టెంబరు 11న న్యూయార్క్‌లో జరిపిన దాడి తర్వాత ఆఫ్ఘానిస్థాన్‌పై దాడికి కూడా అమెరికాకు మద్దతిచ్చింది. ఆఫ్ఘానిస్థాన్‌లో ఉన్న సోవియట్ సేనలతో పోరాడేందుకు అమెరికా ఉగ్రవాదులను ప్రాక్సీలుగా ఉపయోగించుకుందని ఖవాజాఆసిఫ్ వెల్లడించారు. ఇప్పుడు పాకిస్థాన్‌లో సంక్షోభం సృష్టించే ప్రయత్నంలో భాగంగా భారతదేశం పహల్గావ్ ఉగ్రదాడిని పావుగా ఉపయోగించుకుంటున్నదని ఆసిఫ్ ఆరోపించారు. పాకిస్థాన్ వీధుల్లో యధేచ్ఛగా ప్రభుత్వ బందోబస్తుమధ్య తిరుగుతున్న హఫీజ్‌సయీద్ ఫోటోలు ఇటీ వలి అంతర్జాతీయ మీడియాలోసైతం వచ్చాయి. వీటిని చూసి అయినా రక్షణమంత్రి తమ దేశం గడ్డ మీద ఉన్న ఆసంస్థ చీఫ్ హఫీజ్ సయీద్ కనుసన్నల్లోనే ఈ దాడి జరిగిందన్నది ఒప్పుకోవలిసిందే. ఇదంతా ట్రాష్ అంటున్న రక్షణమంత్రి లష్కరేకు తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాత్రమే చెప్పారు. తమ గడ్డపై లేదని మాత్రం స్పష్టత ఇవ్వలేకపోయారు. హఫీజ్ నేతృత్వంలో పహల్గావ్ దాడి జరిగిందన్నది మాత్రం నగ్నసత్యం. వీటన్నింటినుంచి బయటపడేందుకు ఇప్పుడు ఈదాడిపై అంతర్జాతీయ దర్యాప్తు అవ సరమని, అందుకు తమదేశం పూర్తిగా సహకరిస్తుందని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సింధుజలాల ఒప్పందం ఏకపక్షం అని భారత్‌లాగే తమకు సైతం చట్టాలున్నాయంటూ పాక్ మంత్రులు కొందరు అసందర్భపు ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. అలాగే లండన్‌లోని పాక్ హైకమిషన్ వద్ద ఉన్న పాక్ ఆర్మీ అధికారి పహల్గాంవ్ దాడికి నిరసన తెలుపుతున్న ప్రవాస భారతీయులను గొంతుకోస్తామని సంజ్ఞలుచేస్తూ హెచ్చరించడం కూడా ఆదేశం భారత్‌పట్ల అనుసరిస్తున్న వైఖరిని తేటతెల్లం చేస్తుంది. మొత్తంగా చూస్తే తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని పొరుగు దేశం బాహ్యాప్రపంచాన్ని నమ్మించే విఫలయత్నం చేస్తుందని మాత్రం స్పష్టం అవుతోంది. ●

# ప్రతీకారేచ్ఛలో భారత్.. సంకటంలో పాక్



**సుంకవల్లి సత్తిరాజు**

పహల్గాం సంఘటన తర్వాత భారత్ పాక్‌పై తీసుకుంటున్న చర్యలకు ప్రతీకారంగా పాక్ కూడా భారత్‌పై ప్రతిచర్యలకు పూనుకుంది. పాకిస్థాన్ గగనతలంపై భారత విమానాలకు అనుమతి రద్దు చేసింది. భారత దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించింది. సైన్యానికి సెలవులు రద్దు చేసి భారత్‌తో యుద్ధానికి సై అంటూ సంకేతాలు పంపించింది. పహల్గాం సంఘటనపై భారత్‌కు సంఘీభావం తెలిపిన ప్రపంచదేశాలు భారత్, పాక్ మధ్య యుద్ధం సంభవిస్తే ఎవరి పక్షం వహిస్తాయో ఇప్పుడే చెప్పలేం. అమెరికా, రష్యాలు భారత్ వైపే నిలబడే అవకాశాలున్నాయి. పాక్‌తో అంటకాగుతున్న చైనా ఈ విషయంలో భారత్‌కు మద్దతిస్తుందని చెప్పలేం. ఇస్లామిక్ దేశాలు భారత్‌కు మద్దతిస్తాయా లేదా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఏదిఏమైనప్పటికీ పాక్ వైఖరి ప్రపంచాన్ని మరోమారు యుద్ధ వాతావరణంలోకి నెట్టింది. భారత్, పాక్‌ల మధ్యయుద్ధం గనుక సంభవిస్తే పాకిస్థాన్ మనుగడ ప్రమాదంలో పడుతుందని విస్పష్టంగా చెప్పగలం. ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అందుకు తగ్గట్టుగానే ఉగ్రవాదులను భారత్‌పై ఎగదోస్తున్న పాకిస్థాన్‌పై మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన చర్యలకు ఉపక్రమించింది. ఎప్పటి నుంచో అనేకమంది భారతీయ మేధావులు, రాజకీయ పండితులు ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. సింధునదీ జలాలను పాక్ వైపు పోకుండా నిరోధించాలని సూచించిన దేశభక్తుల ఆశలు నెరవేరబోతున్నాయి. భారత్ నిర్ణయంతో ట్రాన్స్ హిమాలయన్ రివర్ "ఇండస్' ప్రస్తుతం ఒక చర్చనీయాంశంగా మారింది. 'ఇండియా' అనే పేరుకు కారణమైన ఇండస్ నది దురదృష్టవశాత్తూ పాకిస్థాన్‌కు ఆయాచితవరంగా మారడం, ఇండస్ జలాలు అత్యధిక శాతం పాక్‌వైపు తరలిపోవడం బాధాకరమే అయినప్పటికీ, ఇప్పటివరకు "ఇండస్ వాటర్ ట్రీటీ'ని అమలు చేసినందుకు కనీస కృతజ్ఞత చూపని పాక్‌కు భారత్ ప్రస్తుత నిర్ణయంతో తగిన శాస్తి జరిగిందనే చెప్పాలి. సింధునది ఒప్పందం నుండి భారత్ వైదొలగడం సముచిత నిర్ణయమే. అయితే భారత్ నిర్ణయం ఆచరణ సాధ్యమా? కాదా? అనే అంశం అంతర్జాతీయ చట్టాలు తేల్చాలి. ఇటీవల ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ మైదానంలో కాల్పులు జరిపి 28మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పైశాచిక సంఘటనను భారతదేశం తీవ్రంగా పరిగణించింది. పర్యాటకులను చంపే ముందు కూడా వారిని మతం పేరుతో పరీక్షచేయడం అత్యంత దారుణం. ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని మోడీ తీవ్రంగా హెచ్చరించడమే కాకుండా, పాక్‌పై పలు ప్రతీకార చర్యలు తీసుకోవడం గమనార్హం. పాక్ పౌరులు భారత్‌లో ప్రవేశించడంపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడమే కాకుండా అనేక కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ పాక్‌ల మధ్య గతంలో కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందం నుండి వైదొలగడం వీటిలో అత్యంత ప్రధానమైనది. భారత్ పాక్‌ల మధ్య 1960లో సింధునది నీటి పంపిణీకి సంబంధించిన ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లు సంతకాలు చేయడం జరిగింది. ఈ ఒప్పందంపై ఇప్పటి ప్రపంచ బ్యాంకుగా పిలుస్తున్న అప్పటి "ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐ.ఆర్.బి.డి) మధ్యవర్తిగా వ్యవహరించింది. "ఇంటర్ వాటర్ ట్రీటీ' నిబంధనలకు అనుగుణంగా భారత్ నిరాటంకంగా పాకిస్థాన్‌కు గత 64 సంవత్సరాలకు పైబడి నీటిని సరఫరా చేస్తున్నది. సింధునది చైనా ఆధిపత్యం క్రింద నలిగిపోతున్న టిబెట్‌లోని మానస సరోవరం వద్ద పుట్టి, కేవలం 8 శాతం చైనాలో ప్రవహిస్తూ, పాక్ లోని 80 శాతం భూములను సస్యశ్యామలం చేస్తున్నది. పాక్ విద్యుత్ అవసరాలను, సాగు నీరు తదితర అవసరాలను తీరుస్తూ ఆ దేశ స్థూల జాతీయోత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నది. అత్యధిక శాతం నీరు పాక్‌కు తరలిపోతు



న్నది. దక్షిణ ఆసియాలోను, భారత ఉపఖండంలోను అత్యంత పొడవైన నది సింధు. సింధునది పాక్ ప్రజల జీవనాడిగా ప్రసిద్ధి గాంచింది. భారత్ లో అతి పొడవైన నదిగా "గంగానది" ప్రసిద్ధి చెందింది. 'ఇండియా'కు ఆ పేరు రావడానికి సింధునది(ఇండస్) కారణం. నాగరికతకు సంకేతమై, 'ఇండియా'అనే పేరుకు మూలాధారమైన సింధు నది దేశ విభజన తర్వాత అత్యధికభాగం దాయాది దేశానికి ధారాదత్తం చేయబడింది. ప్రపంచంలోని అతి పెద్ద నదుల్లో ఒకటిగా గుర్తింపబడింది. సింధు నదికి సంబంధించిన అనేక ఉపనదులు భారత్ లోని జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌ల మీదుగా ప్రవహించి పాకిస్థాన్‌లో ప్రవేశిస్తాయి. పాకిస్థాన్ మాత్రం ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా భారత్ వలన మేలు పొంది, తిన్నింటి వాసాలు లెక్కబెడుతూ, భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైనది. పాక్ దుశ్చర్యలను అరికట్టడానికి, భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకోకతప్పదు. మారుతున్న పరిణామాల నేపథ్యంలో పాక్‌ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాల సహకారాన్ని తీసుకుంటూనే, మరోవైపు పాక్ తెంపరితనాన్ని అణచడానికి భారత్ తనకున్న మార్గాలను అన్వేషించాలి. సింధునదీ జలాల పంపిణీపై గతంలో జరిగిన ఒప్పందంనుండి ప్రస్తుతం వైదొలగడాన్ని అంతర్జాతీయ చట్టాలు అంగీకరించవని పాక్ పేర్కొంటున్నది. అయితే ఇప్పటి వరకు పాక్‌తో ఎన్ని యుద్ధాలు జరిగినా, ఉగ్రవాదుల ఊచకోతకు భారత పౌరులు, జవాన్లు తమ ప్రాణాలను కోల్పోయినా, భారత్ మాత్రం తన భూభాగం నుండి పాక్‌వైపు ప్రవహిస్తున్న సింధునదీ ప్రవాహాన్ని నిలువరించలేదు. ఇది భారత్‌దేశం ప్రదర్శిస్తున్న మానవత్వానికి, సహనానికి మచ్చుతునక. అయితే సహనం హద్దులు దాటినప్పుడు దండోపాయమే శరణ్యం. సింధు నదీ జలాల ఒప్పందానికి భారత రాష్ట్రపతి ఆమోదముద్ర లేదని కొంత మంది వాదన. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అంతర్జాతీయ న్యాయస్థానం అంగీకరిస్తుందా? అనే అనుమానం ఉంది. పాక్, చైనాలు భారత్‌తో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడంలో లేని అభ్యంతరం ఇండియా ఉల్లంఘిస్తే తప్పేమిటి? అగ్రదేశాలు అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడే ఉంటున్నాయా? అంతర్జాతీయ న్యాయస్థానం అగ్రరాజ్యాలను అదుపులో ఉంచగలుగుతుందా? భారత్ తన దేశ శ్రేయస్సును ఆశించి సింధు జలాల ఒప్పందం నుండి వైదొలగడంలో తప్పేముంది? పాక్‌కు సింధునదీ జలాల పంపిణీ నిలుపుదల చేసిన భారత ప్రభుత్వం దీనిపై వచ్చే అంతర్జాతీయ న్యాయపరమైన చిక్కుల గురించి కూలంకషంగా అధ్యయనం చేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలోను, భారత్ భూభాగాల విషయంలో చైనా ప్రదర్శిస్తున్న వైఖరి విషయంలోను భారత్ తన వ్యూహాన్ని మార్చుకోవాలి. 1965లో ఇరుదేశాల మధ్య యుద్ధం జరిగింది. 1971లో బంగ్లాదేశ్ విమోచన కోసం మరోసారి ఇరు దేశాలు యుద్ధానికి తలపడ్డాయి. ఈ రెండు యుద్ధాల్లో పాక్ భారత్ చేతిలో చిత్తుగా ఓడిపోయి, ప్రపంచ దేశాలను శరణుకోరడంతో భారత్ శాంతించింది. ఈ సందర్భంగా జరిగిన ఇరు దేశాల ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కి భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు అండగా నిలుస్తున్నది. 1999లో కార్గిల్‌లో చొరబాట్లకు పాల్పడి, చావు దెబ్బతిన్న పాక్ ఇంకా గుణపాఠం నేర్చుకోలేదు. 2016లో జరిగిన పఠాన్ కోట ఎయిర్ బేస్‌పై దాడి, యూరి పట్టణం పైదాడి, 2019లో పుల్వామా దాడివంటి పలు పాక్ ప్రేరిత ఉగ్రవాద విధ్వంస కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పదేపదే భారత్‌ను కవ్విస్తూ, కయ్యానికి కాలుదువ్వడం పాక్ తెంపరితనానికి నిదర్శనం. లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, వాజ్ పేయి, మోడీలు పాకిస్థాన్ చర్యలకు ధీటైన సమాధానం చెప్పారు. అయినప్పటికీ భారత్‌లో పాక్ ఆగడాలు ఆగడం లేదు. పాక్ వైఖరిలో మార్పు రావడం లేదు. ఉగ్రవాదం వలన భారత్ తన అపారమైన వనరులను అభివృద్ధికి వెచ్చించలేకపోతున్నది. రక్షణ రంగానికి అధిక నిధులను కేటాయించవలసి వస్తున్నది. ఉగ్రవాదులకు ఊతమిస్తున్న పాక్ ఆర్థికంగా పీకల్లోతు కష్టాల్లోకి నెట్టబడింది. పాక్ భవితవ్యమే అగమ్యగోచరంగా మారింది. పాక్ ప్రజలుకూడా పాక్ ప్రేరిత ఉగ్రవాదంపట్ల అసహనంగా ఉన్నమాట వాస్తవం. భారత్ పాక్‌ల మధ్య యుద్ధం సంభవిస్తే పాక్ ఉనికి ప్రమాదంలో పడుతుంది. రణమా? శరణమా?అనే విషయం మతోన్మాద పాక్ తేల్చుకోవాలి. ●

## పోలీసు ముందస్తు చర్యలతోనే అమ్మనబ్రోలులో శాంతి

**- హత్య కేసు దర్యాప్తులో పోలీసులు**

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి హత్య నేపథ్యంలో ఆయన స్వగ్రామం అమ్మనబ్రోలు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడంలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా జిల్లా ఎస్పీ దామోదర్ చేపట్టి తక్కువకాలంలో ముద్దాయిలను గుర్తించే ప్రక్రియ అధునాతన టెక్నాలజీతో గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన మరో నేత వీరగంధ దేవేంద్రనాథ్ కుటుంబానికి వీరయ్య చౌదరికి మధ్య కొంతకాలంగా చిన్న చిన్న వివాదాలు పోలీసు స్టేషన్లో గ్రామంలో తెలుగుదేశం నాయకులు వద్ద పంచాయతీలు నడిచాయి. చిలికి చిలికి వివాదాలు పెద్దవిగా మారడంతో ఈ హత్య దేవేంద్రనాథ్ చౌదరి పాత్ర ఉంటుందని గ్రామస్తులు, పోలీసు అధికారులు భావించి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అదే గ్రామానికి చెందిన మరో నేత ముప్పవరపు సురేష్ పాత్ర ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వీరందరూ అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వారు తెలుగుదేశం పార్టీలో ముగ్గురు కొనసాగుతున్నారు. దేవేంద్రనాథ్ చౌదరి వీరయ్య హత్య కేసులో ముప్పవరపు సురేష్ మరికొందరు ఉన్నారని వదంతులు వ్యాపించడంతో గ్రామంలో ఒక్క సారిగా ఇరు వర్గాల ప్రజలు ఆందోళనలు ఉద్రేకంతో వీరగంధం కుటుంబ ఆస్తులతో పాటు వారిపై దాడులు చేసిన సిద్ధమయ్యారు. ముందుగానే ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ దామోదర్ గ్రామంలో పర్యవేక్షించి గ్రామస్తులకు గ్రామ పెద్దలకు కేసు పురోగతి విచారణ గోప్యత గురించి వివరించారు. ఎలాంటి దుందడుగు చర్యలు చేపట్టిన వారిపై కఠినంగా పోలీసు శాఖ వ్యవహారిస్తుందని హెచ్చరించడంతో పాటు గ్రామంలో ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో శాంతి నెలకుందని గ్రామస్తులే బాహాటంగా చెప్పడం విశేషం.

**దొరికిన ద్విచక్ర వాహనంతో చేధించిన వీరయ్య హత్య కేసు మిస్టరీ :**

చీమకుర్తిలో దొరికిన ద్విచక్ర వాహనం ద్వారా ప్రకాశం జిల్లాలో సంచలనంగా మారిన మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు మిస్టరీ చేధించిన పోలీసులు ఈ కేసులోని సూత్రధారులు పాత్ర దారులు అందరూ నాగులుప్పలపాడుకు చెందినవారుగా గుర్తించినట్లు తెలుస్తోంది. వీరు అధికార పార్టీకి చెందిన వారు కాగా ఈ హత్య కేసులో ఆర్థిక లావాదేవీలు, ఆదిపత్యపోరు ప్రధాన కారణం అని తెలుస్తుంది. ఇందులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు వీరయ్య చౌదరి స్వగ్రామానికి చెందిన వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి, ముప్పవరపు సురేష్, నల్లూరి రాజాలతో పాటు వినోద్ ఈ హత్యలో కీలక పాత్రదారులుగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ప్రస్తుతం శుక్రవారం నాడు చీమకుర్తి హైవే రోడ్డు పక్కన ఉన్న ఆర్ఎస్ దాబా దగ్గర దొరికిన ఏపీ 39 హెచ్సీ 2628 స్కూటీకి ఉన్న రక్తపు మరకలు వీరయ్య చౌదరి రక్తపు మరకలు నమూనాలు సరిపోవడం జరిగింది. దీని ఆధారంగా ఎంక్వైయిరీ ప్రత్యక్షంగా పాల్గొన్న నలుగురు నిందితుల్లో వినోద్ ఒకడు హత్య జరిగిన తరువాత స్కూటీ ఆర్ఎస్ దాబా దగ్గర పార్కింగ్ చేసి వైజాగ్ పారిపోగా వైజాగ్ పోలీసులు అక్కడ అరెస్టు చేశారు. ఇతను హత్యకి సుపారి తీసుకున్నట్లు తెలుస్తుంది. కోట్లాది రూపాయల ఆస్తులు ధ్వంసం కాకుండా ప్రాణ నష్టాన్ని జరగకుండా కాపాడిన ఘనత పోలీసులకి దక్కింది.

## పశువైద్యుల సేవలు అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**




**ఒంగోలు, ప్రభాతవార్త**

మూగజీవాల పాలిట ప్రాణదాతలుగా పశు వైద్యులు అందిస్తున్న వైద్యసేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని ఎన్జీవో కళాశాలలో ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఈనెల 22న ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పంపిన సందేశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తున్న పశుసంవర్ధకశాఖ సిబ్బందికి ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని తెలుపుతున్నట్లు అన్నారు. మానవాళికి ప్రత్యక్షంగానే ఉపయోగపడే మూగజీవాలకు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. పశువుల వైద్య సేవలతో పాటు పశువుల నుంచి సోకే జూనోటిక్ వ్యాధుల నివారణలో పశువైద్యులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర 2047విజన్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశంజిల్లా విజన్ డాక్యుమెంట్లో లైవ్స్టాక్ సెక్టార్ 9,735 కోట్ల రూపాయల జీవీఏతో మొదటి స్థానంలో ఉందన్నారు. అలాగే పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని,17,525 కుటుంబాలను పేదరికంలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానంలో వీరిని అభివృద్ధి చేసేలా 15శాతం వృద్ధి రేటుతో ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎక్కువ శాతం పేద కుటుంబాలు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పాడి పరిశ్రమలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు పశుసంవర్ధకశాఖ అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పశుసంవర్ధకశాఖ సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బేబిరాణి, పశుసంవర్ధకశాఖకు సంబంధించిన వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చుండూరి రవిబాబును సన్మానించిన ఏడుకొండలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

నగరంలో ఉన్న వైఎస్సార్సీపీ జిల్లా ఆఫీసులో చుండూరి రవిబాబుని ఏడుకొండలు, కుటుంబ సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల క్రితం గుండాయపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ ఎంపీటీసీ భర్త ఏడుకొండలుతో కలిపి నలుగురిని తాలూకా పోలీసులు అక్రమ నిర్బంధం, అక్రమంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. తదనంతరం చుండూరి రవిబాబు చొరవతో కోర్టుకి హాజరు పరిచారు. తదనంతరం రిమాండ్కు తరలించారు. ఆ తరువాత వారి కుటుంబ సభ్యులకు చుండూరి రవిబాబు రెండు రోజులలో వారికి బెయిల్ మంజూరు చేయిస్తాను అని హామీ ఇచ్చారు. అయితే చుండూరి రవిబాబు చెప్పినట్లుగా వారికి నిన్నటి బెయిల్ మంజూరు చేయించారు. ఈ రోజు వారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి చుండూరి రవిబాబుని కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి బెయిల్ కోసం పోరాటం చేసిన వైఎస్సార్సీపీ లీగల్సెల్ అధ్యక్షుడు ఎన్ఎస్ఆర్ కూడా సన్మానించడం జరిగింది. ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కబ్జా కోరల్లో పందిళ్లమ్మ ఆలయం

**- దారి లేక భక్తులు ఇక్కట్లు - దేవాలయ భూమిని దోచుకుంటున్న గుత్తేదారులు**

**- కబ్జాదారుల నుండి దేవాలయ భూమిని విడిపించాలని అధికారును వేడుకుంటున్న గ్రామప్రజలు**

**చీరాల(వేటపాలెం), ఏప్రిల్ 26, ప్రభాతవార్త**





వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పందిళ్లమ్మ తల్లి దేవాలయ ఆస్తులు కబ్జా కోరల్లో గత రెండు వందల యాభై సంవత్సరాలకు పైబడి స్వయంభుగా వెలిసిన పందిళ్ళమ్మ తల్లి దేవాలయానికి సంబంధించిన భూములు కొందరి కబంధ హస్తాలలో బందీగా ఉండటం శోచనీయం. వందల సంవత్సరాల నుండి కులమతాలకు అతీతంగా పందిళ్లపల్లి గ్రామంలోని అన్ని కులాలకు కుల దేవతలు దేవరులు ఒకే చోటు ఉంటూ పూజలందుకుంటున్న దేవదేవరులు వారి కృపా కటాక్షలు ప్రజలు పొందుతున్న నేపథ్యంలో ఆ మహోన్నత తల్లి పుడమి భూమిని కూకటి పెకలాళ్లతో పెకలించుకుని పోతున్నారు. కొందరు భూ బకాసులు. దాదాపుగా 255 సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసిన పందిళ్ళమ్మ తల్లి ఆలయం ఆమెతో పాటు అన్ని వర్గాలకు చెందిన దేవత మూర్తులను తన కొలువులో నిలుపుకొని ఆది కాలం నుండి పూజలు అందుకుంటున్న దేవాలయం నేడు భక్తుల రాకపోకలకు నోచుకోలేని పరిస్థితి నెలకొంది. గత 80 సంవత్సరాల క్రితం వరకు పందిళ్ళమ్మ గుడి ఎదురుగా ఉన్న సోనా పోరంబోకు దారిలో రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో అప్పటి పెద్దలు నిర్ణయంతో మరొక దారిని నిర్ణయించగా గత 80 సంవత్స ఊరాల నుండి ఆ దారి నుండి రాకపోకలు జరుగుతుండగా దారిని నేడు భూ బకాసులు ఆక్రమించుకుని హక్కులు లేవంటూ గౌర్జన్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై నిలబడి గ్రామ దేవత ఆస్తులను కాపాడే చర్యలు చేపట్టే విధంగా చేయాలని శనివారం సమావేశం అయ్యారు. త్వరలో జిల్లా ఉన్నతాధికారులరు సమస్యను తెలియపరిచి తగు చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ రూపొందించుకున్నట్లు తెలియపరిచారు. వందల సంవత్సరాల నుండి అనేక జిల్లాల నుండి వస్తున్న భక్తుల సౌకర్యాలకు ఆటంకాలు కలిగిస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## ఆర్ఎస్కే సిబ్బందికి అవగాహన



**చీరాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

చీరాల మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో రైతులకు, ఆర్ఎస్కే సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. భూసార పరీక్ష, మట్టి నమూనాల సేకరణ, ఆవశ్యకత నేలలో పోషకాలు ఏ స్థాయిలో ఉంది. వాటి లోప నివారణ భూసార పరీక్ష ద్వారా తెలుసుకుని తద్వారా ఎరువులపై పెట్టే పెట్టుబడి ఖర్చు భాగా తగ్గించవచ్చు. క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి శాస్త్రయుక్తంగా చూపించడం జరిగింది. వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీపై ఇచ్చే పచ్చిరొట్టె పైర్ల విత్తనాలను రైతులు పొంది భూమిలో పూత దశలో కలియదున్నిన యెడల భూమికి 7 నుండి 8 టన్నుల పచ్చి రొట్ట కలిసి భూమి భాగా సారవంతం అవుతుందన్నారు. 100శాతం చివికిన పశువుల ఎరువును నేలలో కలియదున్నాలన్నారు. రైతుల రిజిస్ట్రేషన్, మొదలైన అన్ని పథకాల గురించి విపులంగా జిల్లా వనరుల కేంద్రం, బాపట్ల నుండి విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది, జెడ్బీఎన్ఎఫ్ స్టాఫ్, రైతు సోదరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కాదు.. విసిగిపోయిన భారత్

**- మాజీ కేంద్రమంత్రి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్**

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆకలి, అప్పులు, ఆవేదన, కన్నీళ్లు, నిరుద్యోగం కనిపిస్తుందని, దేశంలో ఇదే వికసిత్ అని మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్ అన్నారు. శనివారం స్థానిక ఎంసీపి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రేణుగుంట రైల్వే స్టేషన్లో ఉంటే పీఎం వికసిత్ భారత్ గురించి చెప్తుంటే విన్నానన్నారు. రూ.8లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా పేదలకు ఇచ్చానని అంటున్నారని, నిజంగా భారతదేశం వెలిగిపోతుందా, ఎక్కడ చూసిన ఆకలి, నిరుద్యోగం, అసంతృప్తి, అప్పులు, ఆవేదన కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వికసిత్ భారత్ కాదని, విసిగిపోయిన భారత్ అని ఆయన పేర్కొన్నారు. తిరుపతిలో కూడా ముస్లిం సోదరులు రోడ్లపైకి వస్తున్నారని, ధరలు భాగా పెంచేశారని, టాక్స్లు భాగా పెరిగాయని, పన్నులు పెరగడం, ధరలు పెరగడం ప్రజలు రోడ్లపైకి రావడం ఇదేనా వికసిత్ భారత్ అని ఆయన విమర్శించారు. ఉగ్రవాదం నశించాలి, కాంగ్రెస్పార్టీ తరుపున సంపూర్ణంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పంజాబ్, జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదం మొదలైందని, దీనిపై రీసెర్చ్ జరగాలని, శాంతియువత చర్చలు అవసరమన్నారు. దళిత ఇళ్లల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని, మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమం ఎక్కడి నుండిమొదలు పెట్టారో చాలా మందికి తెలియదన్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసింది కాంగ్రెస్ అని, ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ అని, మంత్రిని కూడా చేసింది కాంగ్రెస్పార్టీ అని,ఎన్టీఆర్ను కాదని చంద్రబాబునాయుడును 1995 లో ముఖ్యమంత్రిగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని చింతా మోహన్. చంద్రబాబుకు బీజేపీ ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఎన్టీ రామారావును దించి తెలుగుదేశం పార్టీని చంద్రబాబు లాక్కుంటే, ఎన్టీ రామారావు పీవీ నరసింహారావుకు ఫోన్ చేసి మీ పార్టీతో పొత్తు పెట్టుకుంటామని చెప్పాడని ఆయన పేర్కొన్నారు. కానీ పీవీ నరసింహారావు ఎన్టీఆర్ ప్రతిపాదనకు ఒప్పుకోలేదని, చంద్రబాబునాయుడుకు ఫుల్ మద్దతు ఇచ్చి ఆయన ముఖ్యమంత్రి కావడానికి అన్ని రకాల సహకారం అందించారని ఆయన పేర్కొన్నారు. అప్పట్లో పీవీ నరసింహారావు, కాంగ్రెస్ అండతో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారనివివరించారు. అంతే కాదు చంద్రబాబు నాయుడును పులిచర్లయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని చేసింది కాంగ్రెస్ అని ఆయన పేర్కొన్నారు. కారంచేడులో ఆరు మంది నా రక్తసంబంధికుల రొమ్ములు కోశారు. ఒకరికైనా శిక్షలు పడ్డాయా అని విమర్శించారు. ఒంగోలులో వీరయ్యచౌదరి హత్యకు గురైతే చంద్రబాబు వచ్చి పరామర్శించి వెళ్లారని ఆయన గుర్తు చేశారు. వీరయ్యచౌదరిపై తీసుకున్న శ్రద్ధ కాంరచేడులో దళితులు చనిపోతే ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రాజ్యాధికారం వైపు దళితుల అడుగులు వేస్తుంటే వారిని అణిచివేయడానికి వర్గీకరణ ఆర్డినెన్స్ తెచ్చారని అన్నారు. ప్రభుత్వం ఆర్డినెన్స్ వర్గీకరణ కాదు అది వక్రీకరణ అని అన్నారు. నర్సు ఉద్యోగాల్లో, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఉపాధ్యాయ పోస్టుల్లో వగ్రీకరణ కాదు, వర్గీకరణ కావాల్సింది ప్రభుత్వం కాంట్రాక్టర్లలో, చీమకుర్తి గనులలో వగ్రీకరణ కావాలన్నారు. బ్యాంకు రుణాల్లో వగ్రీకరణ జరగాలి, దేశ సంపదలో సమాజిక న్యాయం కావాలని ఆయన పేర్కొన్నారు. దేశ జనాభాలో 25శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీలకు ఒక్క శాతం బ్యాంకు రుణాలు అందుతుందని, 50 శాతం జనభా కలిగిన ఓబీసీ లకు 2 శాతం బ్యాంకు రుణాలు ఇస్తున్నారని అన్నారు. కార్పొరేటర్లకు వేల ఎకరాల భూములు ఇస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎందుకు ఇవ్వరని చింతా ప్రశ్నించారు. పాస్టర్ ప్రవీణ్ను హత్య చేశారని, ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రజలు అనుకుంటున్నారని, వేల మందికి అన్నం పెట్టి ఉద్యోగాలు ఇచ్చిన ప్రవీణ్ హైదరాబాద్ నుండి రాజమండ్రికి మోటారు బైక్పై రావాల్సిన అవసరం లేదని చింతా తెలిపారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయేంద్ర ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్య ఫీజుల మోత

**- తండ్రిదండ్రుల ఆశలతో విద్యావ్యాపారం**

**- సౌకర్యాలు నిల్, నిబంధనలు బేఖాతర్**

**- ప్రచార హోరు, పీఆర్వోల దండయాత్ర**

**- కొరవడిన అధికారుల నియంత్రణ**

**ఒంగోలు, ప్రభాతవార్త**

పిల్లల చదువులతో పెద్దలకు వేసవిలో కూడా చలి జ్వరం వస్తుంది. ప్రవేశాలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచారం ఉదరగొడుతున్నాయి. ఇప్పటికే ప్రవేశాలు మునిగిపోయాయనే ప్రచారంతో తల్లిదండ్రులు ఆలోచించుకునే అవకాశం కూడాలేదు. ఇంగ్లీష్ మీడియం చదువులు ఆరాటంతో తల్లిదండ్రులు ప్రైవేటు విద్యా సంస్థల వైపు చూస్తున్నారు. ఫీజుల భారంతో కొందరు వెనుతిరిగితే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు వెలవెల బోతుంటే కార్పొరేట్ ప్రైవేటువిద్యా సంస్థలు కళకళలాడు తున్నాయి. పేదవారు సైతం వాటివైపే ఆకర్షితులవుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివే వారికి తల్లికి వందనం, ఫీజు రియింబర్స్ మెంట్ తదితర రాయితీలు నిలిపి వేస్తే తప్ప ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం కావని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు ఉన్నా జీవోలు ఉన్నా కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యా వ్యాపారం సాగిస్తున్నాయి. కొన్ని స్కూళ్లు, కళాశాలలో ప్రవేశాల సమయంలోనే ఒకే సారి మొత్తం ఫీజు చెల్లించాలని పీడిస్తున్నాయి. కొన్ని చోట్ల పదో తరగతికి రూ.70వేలు, ఇంటర్కు రూ.లక్ష వరకు ఫీజులు వసూళ్ల చేస్తున్నారు. ఇవి కాకుండా హాస్టల్, ఇతర సౌకర్యాలకు లక్షఅదనం. 2024-2025 విద్యాసంవత్సరం ఫీజులను 7 నుంచి 10శాతం పెంచుతున్నట్లు సమాచారం. ఒంగోలు నగర పరిధిలోని కార్పొరేట్ కళాశాలలు ట్యూషన్ ఫీజు పేరుతో 80 నుంచి రూ.90వేలు వసూళ్ల చేస్తున్నట్లు సమాచారం. హాస్టల్ పేరుతో మరో రూ.60వేలు బాదేస్తున్నారు. ఇరుకు గదుల్లో తరగతుల నిర్వహణ పేరుకే ల్యాబ్లు ఉన్నా కనీస వసతులు ఉండవు. ఫీజులు మాత్రం షాక్ కొట్టిస్తున్నాయి. ఇతర ప్రైవేటు కళాశాలలో కూడా ఇందుకు మినహాయింపు కాదు.ఫీజులు తక్కువ మూడు నాలుగు వాయిదాల్లో ఫీజులు కట్టే సదుపాయం ఉందని ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఇంటింటా తిరిగి ప్రచారం చేసుకుంటున్నారు. విద్యా సంస్థల్లో సమర్థవంతులైన అధ్యాపకులు అందుబాటులో ఉండటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు , కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చేస్తామని కార్పొరేట్ స్కూళ్లు, కళాశాల ఫీజులలో ప్రక్షళన చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటనలు నీటిమూటలుగా మారాయి. విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూళ్ల చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కష్టార్జితాన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు జలగాళ్ళ పీల్చి వేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాల స్థాపన, నిర్వహణ నిబంధనలు ఉల్లంఘించిన పట్టించుకునే వారే లేరని పలువురు విమర్శిస్తున్నారు. ఒంగోలులోని రెండు కార్పొరేట్ కళాశాలల్లో యాజమాన్యాలు కేవలం అడ్మిషన్ నిమిత్తమే 20మందికి పైగా పీఆర్ఓలను నియమించుకుని వారికి నెలకు రూ.25 వేలు జీతం, అడ్మిషన్కు రూ.5వేలు చొప్పున కమీషన్ ఇవ్వడం గమనార్హం. ప్రవేశ సమయంలో పీఆర్వోలను రెండు మూడు నెలలు ఉపాధి కల్పిస్తున్నారు. మూడు నెలలు సుమారు రూ.15లక్షల వరకు పీఆర్వోలకు వెచ్చిస్తున్నారు.

## సీతారామ మెమోరియ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

### మాతా శిశు వైద్యశాలలో గర్భిణీలకు బ్రెడ్ ఫ్రూట్స్ పంపిణీ

**- పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలు చేసుకోవడం మంచి సంప్రదాయం**

**- ఒంగోలు నగర్ మేయర్ గంగాడ సుజాత**

**- కార్యక్రమంలో పాల్గొని పంచుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు మండవ మురళీకృష్ణ**





**ఒంగోలు, ప్రభాతవార్త**

పుట్టినరోజులను ఆర్భాటంగా చేసుకునే ఆనవాయితీ నుండి సేవా కార్యక్రమాలు వైపు దృష్టిసారించడం అభినందనీయమని ఒంగోలు నగర మేయర్ గంగాడ అన్నారు. సీతారావమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు మాతా శిశు వైద్యశాలలోప్రవా స భారతీయులు అమర్ చంద్ నాగ కిన్నెరల కుమార్తె తలశిల సౌమిక 11వ జన్మదినం సందర్భంగా గర్భిణీలకు బ్రేడ్, బిస్కెట్స్ పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణలతో కలిసి ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సీతారామమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, కరోనా సమయంలో కూడా వారి సేవలు ప్రజలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ద్వారా తమ పుట్టినరోజులను జరుపుకుంటే ఇంకొకరికి మేలు చేసినవారు అవుతామని ఆమె పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాతా శిశు వైద్యశాలలో ఎక్కువ మంది పేద మహిళలు ఉంటారని అటువంటి వారికి ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ సేవలను పొందాలని అయనకోరారు. మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ దాదాపు 5,6 సంవత్సరాలుగా సీతారావమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చేసే సేవా కార్యక్రమాల్లో తాము పాలుపంచుకున్నామని, నిస్వార్థంగా పదిమందికి సేవ చేయటం అనేది పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ సేవ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షుడు నూక తోటి శరత్ బాబు, మాతా శిశు వైద్యశాల సూపరెంటెండ్ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు, బొడ్డపాటి వెంకట్. మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




**చీరాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ సెంటర్ మహాలక్ష్మీ అమ్మవారి చెట్టు వద్ద ఉచిత మజ్జిగ చలివేంద్రంను పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సుబ్బారావు ప్రారంభించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ వారు ఇతర గ్రామాల నుండి వచ్చే పాదచారులకు, వెహికల్స్ మీద, ఆటోలలో వచ్చే వారికి వేసవి దాహం తీర్చడం అభినందనీయమని వారు ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, శ్రీరాం రమేష్, మధు, గుద్దంటి రమేష్, రాఘవరావు, సుభాషిణి, పెనుగొండ శ్రీనివాసరావు, సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, బ్రహ్మానందం, వాకింగ్ మిత్రులు పాల్గొన్నారు.

## చీరాల రాంనగర్లో పోలీసులు కార్డెన్ సెర్చ్


**- 28 బైక్లు, 6 ఆటోలు స్వాధీనం - 5 వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**



**చీరాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మండలం రాంనగర్ న్యూ కాలనీ, సాయి కాలనీ, పలు ప్రాంతాలలో డీఎస్పీ మహమ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆ ప్రాంతంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని 28 బైకులను, ఆరు ఆటోలను అనుమానస్పందంగా గుర్తించి ఆ వాహనాలను పోలీసులు రెండవ పట్టణ పోలీసు స్టేషన్కు తరలించారు. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నాటుసారా తయారీస్థావరాలపై తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సారా తయారీకి ఉపయోగించే ఐదు వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. కాగా సారా తయారీకి ఉపయోగించే సమాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా డీఎస్పీ మొయిన్ మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించిన, నాటుసారా తయారీకి ఎవరైనా పాల్పడిన వారి వివరాలను స్థానికులు గుర్తిస్తే సమాచారం వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. నేరాల నియంత్రణకు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్డెన్ సెర్చ్లో వన్టౌన్ సీఐ సుబ్బారావు, టూటౌన్ సీఐ నాగభూషణం, రూరల్ సీఐ శేషగిరిరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య, ఎస్సైలు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, నాగశ్రీను, రఫీ, పవన్ కుమార్, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణ



**పొన్నలూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మండల టీడీపీ నాయకుడు మండవ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఈ పథకం ద్వారా మహిళలపై స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఎంపీడీఓ డాక్టర్ సుజాత మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం 70 రోజుల వరకు ట్రైనింగ్ ఉంటుందని, ఈ శిక్షణ మొత్తం 144 మంది శిక్షణకు అర్హులుగా ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని అమలు చేసి ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ చేస్తారని, పేదింటి మహిళల స్వయం ఉపాధి కోసం ఉచిత కుట్టు మిషన్ పంపిణీతో పాటు టైలరింగ్ కూడా ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇస్తుందని, కుట్టు నైపుణ్యంతో ఇంటి నుంచే ఆదాయం పొందవచ్చు అని, శిక్షణ తర్వాత కుట్టు మిషన్ ఇవ్వడం వల్ల వెంటనే పని మొదలు పెట్టుకోవచ్చని, కొంత అనుభవం తర్వాత టైలరింగ్ షాపు ఓపెన్ చేసుకోవచ్చని, అదనపు ఆదాయంతో కుటుంబ ఖర్చులు సులభంగా భరించవచ్చు, నైపుణ్యం నేర్చుకోవడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కర్ణ కోటిరెడ్డి, ఈవోఆర్డి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ నారాయణ, రవణమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి, ఏపీఎం శ్రీనివాస్, శిక్షణ పొందుటకు వచ్చిన మహిళలు, ట్రైనర్ సంపూర్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపాడులో ద్విచక్ర వాహనం చోరీ

**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రంలోని ఇస్లాంపేటలో శుక్రవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఇస్లాం పేటకు చెందిన షేక్ రియాజ్ శుక్రవారం తన ద్విచక్ర వాహనం బుల్లెట్ బండిని ఇంటి ముందు సిమెంట్ రోడ్డుపై పార్కు చేశాడు. గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి బుల్లెట్ బండిని అపహరించుకుని పోయారు. శనివారం ఉదయం లేచి చూసేసరికి బుల్లెట్ వాహనం కనిపించకపోయేసరికి బాధితుడు రియాజ్ మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

# ఎపి రిటైర్డు ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక



**అద్దంకి , ఏప్రిల్ 26,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల అద్దంకి యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. అద్దంకిలోని గీతా మందిరం ప్రాంగణంలో షేక్ మస్తాన్ అధ్యక్షతన సమావేశం జరగగా, కార్యదర్శి టి.కృష్ణయ్య గత ఏడాది నివేదికను సమావేశంలో సమర్పించారు. ఈ సమావేశంలో రిటైర్డు ఉద్యోగుల నూతన భవన నిర్మాణ విషయమై సహకరించిన దాతలకు ఆసోసియేట్ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకోవాలని బాపయ్య చౌదరి సూచించారు. ఆమేరకు అద్దంకి యూనిట్ నూతన అధ్యక్షులుగా అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు, కార్యదర్శిగా నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారిగా వరణాసి రఘురామశర్మ, ఆసోసియేటెట్ అధ్యక్షులుగా నర్రా గోపాలరావు, పల్లపు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా కె.దేవసహాయం, ఉపాధ్యక్షులుగా ఎ.ప్రభాకరరావు, పొన్నపల్లి బ్రహ్మనందం, పల్నాటి జయరాణి, ఆకుల చిన యోగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మక్కెన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా పెండ్యాల ఆంకయ్య, ఆవుల చిన రామచంద్రారెడ్డి, చేకూరి మోహనరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశంలో బాపట్ల జిల్లా కార్యదర్శి కె. కమలేశ్వరరావు, మార్టూరు యూనిట్ అధ్యక్షులురామారావు, తేలుకుట్ల మురళీధర రావు, సిహెచ్ అంజిలీదేవి, బి. అంజయ్య, కె. సత్యనారాయణ, గంజి సైదా, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, డాక్టర్‌య.దేవపాలన,చెన్నుపాటి రామాంజనేయులు,జ్యోతి చంద్రమౌళి,మోపర్తి వెంకటరావు,తాతయ్య, టి.వేణుగోపాలరావు,అచ్చారావు,పాటిబండ్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొంగపాడు రైతులకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా





**అద్దంకి ,ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మండలంలోని కొంగపాడు రైతులకు 11కెవి ఫీడర్ సంబంధించిన విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. 11కెవి విద్యుత్ లైన్‌కు సంబంధించి, సుబాబుల్, జామాయిల్ తోటలవలన విద్యుత్‌లో అంతరాయం ఏర్పడగా, ఆచెట్లను పూర్తిగా తొలగించి మరమ్మత్తుల చేసి రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం త్రీఫేస్ విద్యుత్‌ను పునరుద్దరించినట్లు విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాల నిర్వాహణ కమిటీ ఎన్నిక



**అద్దంకి ,ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

శ్రీవిరాట్ పోతులూరి వీర బ్రహేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో నిర్ణయించారు. శనివారం కాకానిపాలెంలోని శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అభివృద్ధి కమిటీ సమావేశం అధ్యక్షులు పొన్నపల్లి బ్రహ్మనందం ఆధ్వర్యంలో జరిగింది. మే 7వ తేదిన జరిగే వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు ప్రత్యేక కమిటీని ఎంపిక చేశారు. ఈ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఉలవలపూడి రవికుమార్, వైస్ చైర్మన్‌గా చెన్నుపల్లి కోటిలింగాచారిలను నియమించారు. అనంతరం స్వామివారి ఆరాధన, ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆలయంలో ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని, నిర్ణయించారు. ఉత్సవం రోజు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈసమావేశంలో చెన్నుపల్లి శ్రీనివాసాచారి, జాగర్లమూడి శ్రీనివాసరావు, మిద్దెబోయినఆంజనేయులు, అద్దంకి రమేష్‌బాబు,గోళ్ళపాటి శ్రీనివాసాచారి, ఆళ్ళగడ్డ వీరసుందరరాచారి, అనంత వెంకటసుబ్బారావు, కొండముది రమేష్,ఏలూరి వీరబ్రహ్మాచారి, ముత్తలూరు హరిబాబు,చోడ పూర్ణచంద్రరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ - పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తల నేపథ్యంలో
## పోలీసులు హైవేలపై ఆకస్మిక వాహన తనిఖీలు



**సంతమాగులూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులను పుస్కరించుకుని బారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపేందుకు సన్నద్ధమౌతున్నందున భారత్ - పకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తల నేపధ్యంలో .కేంద్రప్రభుత్వ ఆదేశాలమేరకు రెండు తెలుగురాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఒక వైపు పాకిస్తానీయులను దేశం వదిలి వెళ్లి పోవాలని ఆదేశాలు జరీ చేసియుండగా మరో వైపు అరాచక శక్తులు తప్పించకుని భారత్‌లో ఏమూలనీ తల దాచుకోకుండా ఖఠినమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రాష్ట్ర ,జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలను పోలీసు బలగాలు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాంగా అద్దంకి-నార్కెట్‌పల్లి, గుంటూరు-కర్నూలు రహదారులపై సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, ఎస్సై పట్టాభిరామయ్య తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గంటపాటు ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీలు చేస్తూ వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు ఎవరు ఎక్కడ ఇనుండి ఎక్కడకు ప్రయాణిస్తున్నారు అనే వివరాలను నమోదు చేసుకున్నారు.


### కొమ్మాలపాడు ఉరుసు భక్తులకు కాలేషాగారి సైదా, చాంద్‌బీ చారిటబుల్ ట్రస్ట్
### మినరల్ వాటర్ మజ్జిగ పంపిణీ



**సంతమాగులూరు ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో శనివారం నుండి రెండు రోజుల పాటు జరిగే శ్రీఖాదర్ మస్తాన్ ఆలీషా , దరియా హుస్సేన్ అలీషా మరియు ఖాశింసా అలీ భాదరీల 122వ ఉరుసు మహోత్సవం సందర్భంగా .కొమ్మాలపాడుకు చెందిన కాలేషాగారి సైదా, చాంద్‌బీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్యంలో ఉచితంగా మెనరల్ వాటర్ మజ్జిగ పంపిణీ చేశారు. ఉరుసు ఉత్సవం జరుగు రెండు రోజులు ఉచిత మంచినీరు , మజ్జిగ చలివేంద్రం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు షేక్ మొహిద్దిన్ భాషా, కాలేషాగారి వలి తెలిపారు.

# 122 వ ఉరుసు మహోత్సవం





**సంతమాగులూరు ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో శనివారం నుండి రెండు రోజుల పాటు జరిగే శ్రీఖాదర్ మస్తాన్ ఆలీషా , దరియా హుస్సేన్ అలీషా మరియు ఖాశింసా అలీ భాదరీల 122వ ఉరుసు మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. దర్గా దర్మకర్తలు షేక్ దరియాహూస్సేన్ సోదరులు ఆద్యంలో మొదటి రోజైప దర్గాలో పెద్దలకు సాంప్రాయ బద్దంగా ఆరాదన జరిగాయి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. దర్గా ప్రాంతాన్ని విద్యుత్ దీపాల వెలుగులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు అఖంగ బోజన వితరణ జరిగింది.రాత్రికి భక్తల జాగరణకు 'వీరబ్రహ్మం గారి కాలజ్ఞాన చరిత్ర' నాటక ప్రదర్శనలు కొమ్మాలపాడు గ్రామంలో జరిగిన శ్రీఖాదర్ మస్తాన్ ఆలీషా , దరియా హుస్సేన్ అలీషా మరియు ఖాశింసా అలీ భాదరీల 122వ ఉరుసు మహోత్సవం సందర్భంగా సమాజానికి ఆదర్శంగా దేశంలో నేటి పరిస్థితులకు భిన్నంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని జీవనం సాంగిచే గ్రామీణ ప్రాంతాల వాతావరణానికి ప్రతీకగా ఉరుసు ముస్లిం సాంద్రాయం కాగా భక్తుల జాగరణకు హిందూ సాంప్రదాయ కాలజ్ఞాన బోదకుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మం చరిత్ర నాటికను రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే గొప్ప రంఘస్థల నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గిద్దలూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని రాచర్ల 33కెవి లైన్ మరమ్మతుల కారణంగా నేడు ఆదివారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిఈఈ శేషగిరిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ మొత్తం, అంబవరం రూరల్స్, పాములపల్లె, కొండపేట, మరియు ఉప్పలపాడు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావునా ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**బల్లికురవ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మద్యం గొలుసు దుకాణాలను నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. మండలంలోని కొత్తూరు అరుణగిరి తండాకు చెందిన కాలనీ వాసులు తమ గ్రామంలో గొలుసు దుకాణాలు నిర్వహించవద్దంటూ, అలా నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. గొలుసు దుకాణాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించే వారి సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌కు అందించవచ్చన్నారు. అరుణగిరి తండాలో గొలుసు దుకాణాల సమాచారం అందుకున్న ఎస్సై సిబ్బందితో శనివారం దాడులు నిర్వహించారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి - ఎంపీడీఓ



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ లబ్దిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయుటకు క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లబ్దిదారులను మోటివేట్ చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్దిదారులకు పెంచి ఇస్తున్న మొత్తం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కొండయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శీలంవారిపల్లిలో రైతులకు జీవన ఎరువులు పంపిణీ



**సీఎస్‌పురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

రైతులు జీవన ఎరువులు వాడడం వలన పంటలు అధిక ఉత్పత్తిని సాధిస్తాయని ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జీ అసిస్టెంట్‌ప్రొఫెసర్ పి.శ్రీవిద్య అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎరువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం శీలంవారిపల్లి గ్రామంలోని రైతులకు ఉచితంగా జీవన పక్రియ సాధకాలు, వానపాము ఎరువులు పంపిణీ చేశారు. ఈ ఎరువులు వాడడం వలన నాణ్యమైన పంటలకు దిగుబడి సాధించి అధిక ఉత్పత్తిని సాధిస్తాయని రైతులకు శ్రీ విద్య సూచించారు. అదే విధంగా చీడ పురుగులు నివారణకు ఉపయోగపడుతాయని తెలిపారు.

### వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా నియమితులైన శ్రీనివాసరావును సన్మానించిన నాయకులు



**జరుగుమల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

జరుగుమల్లి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా నియమితులైన పిన్నిక శ్రీనివాసరావుని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు కనపర్తి శేషారెడ్డి, కొండపి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కొమ్మాలపాటి మధు సూదన్‌రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బత్తిన మదన్ మనోహర్, వైఎస్సార్‌సీపీ ఎడ్లూరుపాడు నాయకులు చుండిసురేష్, జరుగుమల్లి గ్రామ సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, జరుగుమల్లి వైస్ సర్పంచ్ దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, బిట్రగుంట గ్రామ నాయకులు కుందా చెంచిరెడ్డి, వెంకారెడ్డి, వైసీపీ నాయకులు జైపాల్ తదితరులు ఉన్నారు.

# నమూనా సేకరణలపై రైతులకు అవగాహన



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణపై రైతులకుశనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి మండలానికి 668 మట్టి నమూనాలు సేకరణ చేయడానికి ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ మట్టి నమూనాలను అన్ని గ్రామాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా మట్టి నమూనాలను మే 10వ తేదీ లోపు సేకరణ చేసి ల్యాబ్‌కి పంపించడం జరుగుతుంది. కాబట్టి గత రెండు సంవత్సరాలు మట్టి పరీక్షలు చేపించుకోని రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు.

# గిరిజనగూడెం రోడ్లకు దుర్ధశే.. పాపం ఏదీ మహర్ధశ..?





**పెద్దదోర్నాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

దశాబ్దాల తరబడి తారు రోడ్డు సౌకర్యానికి నోచుకోని గిరిజన గూడెలకు ఇటీవల ప్రభుత్వం తారు రోడ్లు మంజూరు చేసింది. దీంతో కాంట్రాక్టర్ ఎర్త్ వర్కు పని పూర్తి చేసి డస్ట్, కంకర పరిచి మెటల్ రోడ్డు నిర్మాణ పనులు అండర్ ఫ్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఆ తదుపరి తారు రోడ్డు నిర్మిచాల్సి ఉంది. దీంతో కొన్ని దశామ్దాల తర్వాత తారు రోడ్డు సౌకర్యంతో గూడెలకు మహర్ధశ పట్టిందిలే అనుకుంటే వారి ఆశలు అడియాశలయ్యాయి. వన్యప్రాణి సంరక్షణ ప్రాంతమని తారు రోడ్డు నిర్మిచరాదని అటవీశాఖ అధికారులు అభ్యంతరాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో గిరిజన గూడెల రోడ్లకు మహర్ధశ పట్టిందిలే అనుకుంటే అటవీశాఖ అభ్యంతరంతో పాపం గిరిజనులకు దుర్ధశే పట్టింది. పెద్దదోర్నాల మండలం నల్లమల అటవి ప్రాంతంలోని నల్లగుంట్ల గ్రామం నుండి అడవిలో ఉన్న అయ్యన్నకుంట, పోతురాజు కుంట గూడెలకు వెళ్లే మార్గంలో తారు రోడ్డు పనులకు ఆటంకం ఏర్పడింది. కాంట్రాక్టర్ మెటీరియల్ తొలి పనులు చేస్తుండగా అటవీ అధికారులు అభ్యంతరం తెలపడంతో తారు రోడ్డు నిర్మాణానికి చేయబోయే పనులు నిలిచిపోయాయి. దీంతో చేసేది లేక ఉన్నతాధికారుల అనుమతి వచ్చే వరకు తారురోడ్డు పనులు నిలిచిపోవాల్సి వచ్చింది.

# పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**వెలిగండ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలం పందువ గ్రామ పంచాయతీకి పంచాయతీ నూతన భవన నిర్మాణానికి రూ.32 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణానికి టీడీపీ నాయకురాలు తీట్ల చెన్న లక్ష్మీ భూమి పూజ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 12 లక్షలు, పంచాయతీ రాజ్ ద్వారా 20 లక్షలు నిధులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కేసరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కటుకూరి మదార్, బత్తుల చిన్న కొండయ్య, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు తీట్ల నారాయణ, ఈవోపీఆర్డీ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులను ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**అద్దంకి రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలో పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులను నిరసనగా ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో శనివారం శాంతిర్యాలీ నిర్వహించారు.ఏపీయూడబ్ల్యుజే బాపట్ల జిల్లా తరపున సంఘ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అద్దంకిలో ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీలో సంఘ జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు, ఉపాధ్యక్షులు దర్మవరపు దుర్గా ప్రసాదు, యూనియన్ నాయకులు గడ్డమడుగు మురళి, చల్లా శ్రీనివాసరావు, నరిసేటి నాగేశ్వరరావు, సోమ శ్రీనివాసరావు, తుళ్ళూరి సుభాష్ చంద్రబోస్, మంద వేణు, చిక్కాల కొండలరావు, దూళ్ళిపాళ్ళ శివ, మన్నేని పణి కుమార్, సింగయ్య, విష్ణు, హరికృష్ణ, శ్యామ్యుల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరాంజనేయస్వామి తిరుణాళ్ల మహోత్సవం



**బల్లికురవ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మండలంలోని అంబడిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామి 42వ వార్షిక తిరుణాల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు స్వామివారికి పొంగళ్ళు పెట్టి మొక్కు బడులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి సింధూరభిషేకం, ఆకు పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పాటు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాల వెలుగులతో శోభాయమానంగా మారింది. అంబడిపూడి, చిన్నమ్మడిపూడి గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. టీడీపీ మద్దతు దారులు రెండు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. బృందావన భజనలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది. ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో భద్రతా కార్యక్రమాల పర్యవేక్షణ కొనసాగింది.

# జేపి చెరువులో 16 రోజుల పండుగ



**రాచర్ల, ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త**

మండలంలోని జేపిచెరువు గ్రామంలో ఈనెల 28వ తేదీ అనగా సోమవారం 16రోజుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి మరియు బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు పూర్తయి సోమవారానికి 16రోజులు అవుతున్న సందర్భంగా ఆ రోజు 16రోజుల పండుగ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జేపిచెరువు గ్రామంలోని శ్రీ ఈశ్వరి రంగనాయకి స్వామి ఆలయంలో ఉదయం 8గంటల నుండి పూజలు, అభిషేకాలు, జరుగుతాయని గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. రాత్రి 8గంటలకు తెనాలి వారిచే బాలనాగమ్మ నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 16రోజుల పండుగ సందర్భంగా ఉదయం 8గంటల నుండి నియోజకవర్గ స్థాయి రెండుపాలపళ్ళసైజు ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు, రెండవ బహుమతి రూ.10వేలు, మూడవ బహుమతి రూ.8వేలు, నాల్గవ బహుమతి 5వేలు, 5వ బహుమతి రూ.3వేలు, 6వ బహుమతి రూ.2వేలు అందివ్వడం జరుగుతుందని వివరాలకు సిద్దం చిన్న నరసింహులు (9505681744), ఒంటేరు మౌలాలి (7997474026), సెల్ నెంబర్లను సంప్రదించాలని, బండపందాల యాంకర్‌గా అక్కపల్లెకు చెందిన కొండు వెంకటరామిరెడ్డి 9866710054 వ్యవహరిస్తారని వారు తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి ప్రజలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

# కిశోర వికాసం కార్యక్రమంపై అవగాహన సదస్సు



**గిద్దలూరు, ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త**

గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గిద్దలూరు మండలం ఇన్చార్జి సిడిపిఓ బి జ్యోతి అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయం నందు శనివారం కిశోర వికాసం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ 11 నుంచి 18 సంవత్సరాల అమ్మాయిలకు,అబ్బాయిలకు కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, విఓఏలకు, మహిళా సంరక్షణ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. 11 సంవత్సరాల నుండి 18సంవత్సరాల పిల్లలను గ్రూపులుగా చేసి వారంలో రెండురోజులు మంగళవారం, శుక్రవారం సమావేశాలు ఏర్పాటు చేసి వారి అవసరాలు, పోషణ అవసరాలు, కౌమార బాలికల సమస్యలు, సంరక్షణ ఆరోగ్యము, సాధికారత, సుశక్తి సమర్థవంతమైన జీవితం, సంపన్న జ్ఞానం పెంపొందించడానికి అవసరమగు విషయాల గురించి పరిజ్ఞానాన్ని పెంపొందించమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఈఓ, ఏపిఎం, హెల్త్ సూపర్‌వైజర్స్, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి

## - టిబి, కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ జిల్లా అధికారి శ్రీవాణి



**రాచర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టిబి కుష్టు ఎయిడ్స్ నియంత్రణ జిల్లా అధికారిణి బెజవాడ శ్రీవాణి అన్నారు. మండలంలోని అనుముల వీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుష్టు, టిబి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వ్యాధిగ్రస్తుల వివరాలు తెలుసుకొని, ఎవరికైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్సలు ప్రారంభించాలని తెలిపారు. సిబ్బంది ఈ వ్యాధులకు సంబంధించిన చికిత్సలపై అవగాహన కలిగి ఉండాలని ఆ తరువాతే పరీక్ష చేయాలని అన్నారు. రోగులు వాధులతో వైద్యశాలకు వస్తే వ్యాధులను గుర్తించి అవసరమైన పరీక్షలు చేయాలని పరీక్షల అనంతరం చికిత్సలు ప్రారంభించాలన్నారు. ప్రతి వ్యాధికి మందులు ఉన్నాయని, ముఖ్యంగా రోగులకు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. కొందరు కొన్ని వ్యాధుల గురించి చెప్పుకోవడానికి సంశయిస్తారని అలాంటి వారికి సిబ్బంది ధైర్యం చెప్పి ట్రీట్‌మెంట్ తీసుకునే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె కొందరు సిబ్బందికి పరీక్షలు చేయించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాదేవీ, డాక్టర్ భాను కుమార్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, ఎం ప్రసాద్, రామలక్ష్మమ్మ, వీరకుమారి, రవీంద్రారెడ్డి, శివరామకృష్ణ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ళవాగు పోరంబోకు విస్తీర్ణం ఎంత అనేది నిగ్గు తేలుస్తాం

## - వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి



**యర్రగొండపాలెం రూరల్, ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త**

రాళ్ళవాగు పోరంబోకు అక్రమ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికను సోమవారం కలెక్టర్‌కు నివేదిస్తామని వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం పట్టణ దాపు మిల్లంపల్లి ఇలాఖాలో వాగు పొడవునా సర్వే నెంబరు 28లో వాగు పోరంబోకు, ప్రభుత్వ భూమి దాదాపుగా 40ఎకరాల 60సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నట్లు సూచిస్తుందని, అయితే ఈ 40ఎకరాల 60సెంట్ల స్థలం అక్రమంగా వివిధ రూపాలలో ఆక్రమణకు గురైందని అధికారుల బృందం తెలుపుతున్నారు. పట్టణంలో వాగు పోరంబోకు భూములు చాలాకాలంగా అక్రమంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నట్లు వినబడుతున్న మాట. పట్టణంలోని మాచర్ల రోడ్డు దగ్గర బ్రిడ్జి మొదలు పుల్లలచెరువు రోడ్డు బలపాల ఫ్యాక్టరీ వరకు విస్తరించి సాగుతున్న రాళ్ళవాగు ఇప్పటివరకు దాదాపు ప్రభుత్వ లెక్కల ప్రకారం 40.60సెంట్ల వరకు వాగుకు అటు ఇటుగా వాగు పోరంబోకు ఉంది. ఇదంతా ఇప్పుడు వివిధ రకాలుగా ఆక్రమణలో ఉందన్నారు.

**రాళ్ళవాగు భూమి అక్రమాలపై వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి వివరణ :**

విచారణ అధికారి వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి విలేకరులతో ముచ్చటిస్తూ రాళ్ళవాగుపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా బ్రిడ్జి పరిసరాలు మొదలు రాళ్ళవాగు బ్రిడ్జి హుడా పార్కు, గోళ్ళవారి పెట్రోల్ బంక్, ఆ తరువాత పాత బలపాల ఫ్యాక్టరీ వరకు ఎక్కువగా పట్టణ పంచాయితీ పరిధిలో వాగు పొడవునా ఎక్కువగా వాగు పోరంబోకు ఆక్రమణకు గురైందని తెలియజేశారు. రాళ్ళవాగు పరిసరాల వెంట వాగు పోరంబోకు స్థలం వివిధ రూపాలలో మూడురకాలుగా ఆక్రమణకు గురైనట్లు వివరించారు. వాగువెంట 115ఇళ్ళు నిర్మాణం జరిగినట్లు రిపోర్టులో ఉందని, లే అవుట్లలో మరి కొంత కలిపేసుకున్నట్లుగా మిగతాది వ్యవసాయం క్రింద కొంత ఆక్రమణలో ఉందని తేలిందని వివరించారు. వాగు పోరంబోకును సబ్‌డివిజన్ చేయకూడదు అనే నిబంధనను పక్కనబెట్టి 1ఏ, 1బిగా సబ్ డివిజన్ చేశారని 1ఏలో 2.40ఎకరాల స్థలాన్ని 1బిలో 1.40ఎకరాల పొలంగా పక్కఆగా సబ్ డివిజన్ చేసినట్లు తేలిందని తెలిపారు. సరిహద్దురాళ్ళు చెరిపారని కొందరు ఆరోపణలు చేస్తున్నప్పటికీ హద్దు రాళ్ళు చెరిపిన ప్రభుత్వ రికార్డు ఎక్కడికి పోదని సూచించారు. సర్వే నెంబరు రాళ్ళవాగు పోరంబోకుపై సమగ్ర రిపోర్టు తయారయిందని, సోమవారం ఈ రిపోర్టును కలెక్టర్‌కు నివేదిస్తామని, నివేదిక తరువాత రాళ్ళవాగు పోరంబోకు స్థలంపై ఆమె ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారనేది తెలస్తుందని వివరించారు. ఒక్క యర్రగొండపాలెం మండల పరిధిలోనే వాగులు, కొండలు, గుట్టలు అనే తేడా లేకుండా దాదాపు రెండువేల ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమి మొత్తం అనధికారికంగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు యర్రగొండపాలెం మండల పరిధిలో రెవెన్యూ శాఖపై దృష్టిసారిస్తే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి గాయత్రి సింగ్‌కు ఘనసన్మానం




**యర్రగొండపాలెంరూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణానికి చెందిన బొందిలి గాయత్రి సింగ్ యర్రగొండపాలెం పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 582మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని గాయత్రి సింగ్‌ను, ఆమె తండ్రిని మాచార్లరోడ్డు మిల్లంపల్లి ఇలాఖాలోని ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయంలో ముస్లిం యూత్ సొసైటీ (ఐఎస్ఎం) ఫౌండేషన్ సహకారంతో ఘనంగా సత్కరించి రూ.5వేల ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన కిశోర్ సింగ్ కుమార్తె గాయత్రి సింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్షలలో 600మార్కులకు గాను 582మార్కులు సాధించి యర్రగొండపాలెం పట్టణానికి పేరు తేవడం గర్వంగా ఉందని ప్రశంసించారు. ఈ విద్యార్థినీ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కులమతాలకతీతంగా నిరుపేద కుటుంబానికి మెరిట్ స్టూడెంట్స్‌లను దాతలు ముందుకు వచ్చి చేయూతను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అమానుల్లా, షేక్ షరీఫ్, షేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, సయ్యద్ అల్లామాలిక్, డి నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి



**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి ఒంగోలు వైపు నుంచి మేదరమెట్ల వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం మండల పరిధిలోని దొడ్డవరప్పాడు భారత్ పెట్రోలియం బంక్ సమీపంలో జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో బాపట్ల జిల్లా అద్దంకి మండలం, నాగులపాడు గ్రామానికి చెందిన మందపల్లి శ్రీహరి(35) అక్కడిక్కక్కడే మృతి చెందినట్లు స్థానిక ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేఇస దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం శవపంచనామా నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి మృతదేహాన్ని తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించాలి

**- జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లక్ష్మీ**




**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మీ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంఎల్‌హెచ్‌పీలు, జీఎంఎస్‌కేలు, వీఓఏలు, అంగన్‌వాడీ వర్కర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమెన్ ట్రాఫికింగ్, అక్రమ రవాణా, బాల్య వివాహాలు తదితర అంశాలపై ఆమె మాట్లాడుతూ బాలికల్లో అవగాహన కల్పించేందుకు కిశోర వికాసం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. మే నెల రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు వారానికి రెండు రోజులు పాటు ప్రతి గ్రామంలో 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల్లో వారితో సన్నిహితంగా మెలుగుతూ వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా అత్యాచారాలు, బాలికల అక్రమ రవాణా బాల్య వివాహాలను నిర్మూలించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీడల్ ఆఫీసర్ బి.రత్న ప్రసాద్, ఎంపీడీఓ డీఎస్వీ ప్రసాద్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆనందమోహన్, ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వీఓఏలు, జీఎంఎస్‌కేలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆకస్మిక పోలీస్ తనిఖీలు



**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
అసాంఘిక శక్తులను, నిషిద్ద వస్తువుల రవాణాను అదుపు చేసే క్రమంలో అనుమానిత వ్యక్తులు జిల్లాలో ప్రవేశించ కుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై బి.శివరామయ్య సమక్షంలో స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది జిల్లా సరిహద్దు ప్రాంతమైన గుండ్లపల్లి గ్రోత్ సెంటర్ నందు వాహనాలను తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మద్దిపాడు సచివాలయంలో శనివారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్ వరప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల పాటు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. మొత్తం 144 మందికి ఉదయం మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లుగా కుట్టు శిక్షణలో మెలుకువలు నేర్పుతారని ఆయన వివరించారు. శిక్షణ అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తారని ఎంపీడీఓ తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్‌రెడ్డి, టైపిస్టు వినయ్, కుట్టు మిషన్ ట్రైనర్ జ్యోతి, మహిళలు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## అధికార పార్టీలో బయటపడ్డ లుకలుకలు

**- ఆధిపత్యపోరులో నలిగిపోతున్న అధికారులు**

**మద్దిపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
అధికార పార్టీలో ఆదిపత్య పోరుతో అధికారులు నలిగిపోతున్నారు. శనివారం మండల కేంద్రం మద్దిపాడులోని టైలరింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత పనుల దృష్ట్యా రాలేకపోతున్నానంటూ తెలపడంతో మండల నాయకులను ఎంపీడీఓ ఆహ్వానించారు.ఈ క్రమంలో ఒక నాయకుడు తాను రానని తెలిపారు. ఆ నాయకుడు లేకుండా మేమెందుకు అంటూ మరో ఇద్దరు నాయకులు మొహం దాటేశారు. మరో నాయకుడు ఒంగోలు నుండి మద్దిపాడు వచ్చి సాయంత్రం ఐదున్నర వరకు ఎదురుచూసి తిరిగి వెళ్ళిపోయారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీలో లుకలుకలు బహిర్గతం కావడంతో మండల రాజకీయం వేడెక్కింది.


## లబ్దిదారులతో మాట్లాడి త్వరగా ఇళ్లు పూర్తి చేయాలి

**- ఎంపీడీఓ డాక్టర్ సుజాత**



**పొన్నలూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డాక్టర్ సుజాత అధ్యక్షతన శనివారం గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ లబ్దిదారులతో మాట్లాడి త్వరగా ఇల్లు పూర్తి చేయాలని పూర్తి చేయకపోతే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియపరిచింది. అనంతరం జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వే గురించి ఐజీఓటీ కర్మయోగి లాగిన్ ప్రక్రియ గురించి, ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి, బీసీ కార్పొరేషన్ రుణాల గురించి, టైలరింగ్ శిక్షణ గ్రామ పంచాయతీ కార్యక్రమాల గురించి, పిఆర్‌వన్ గురించి,ఎండలు ఎక్కువగా నీరు సౌకర్య లభ్యత గురించి, ఫ్లోరినేషన్ గురించి ఎస్‌డబ్ల్యూపీసీ తదితర విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, హౌసింగ్ సూపర్‌వైజర్ సుధీర్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## కిశోరి బాల వికాసంపై అవగాహన



**టంగుటూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన టంగుటూరులోని ఇచ్డ్స్ డిపార్టుమెంట్ వారిచే కిశోరి బాల వికాసం ఫ్రోగ్రాంనకు సంబంఇంచిన మీటింగ్ మండల కాంప్లెక్స్ నందలి వెలుగు ఆఫీసర్ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవసేన కుమారి, ఇచ్డ్స్ సూపర్‌వైజర్ సోర్స్, ఏపీఎం సుబ్బారావు, వెలుగు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ డాక్టర్ సుజాతకు వినతిపత్రం అందజేసిన 108 సిబ్బంది



**పొన్నలూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 108 సిబ్బంది ఎంపీడీఓ డాక్టర్ సుజాతకు విశ్రాంతి భవనం కోసం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశ్రాంతి భవనం కొరకు స్థలంను పరిశీలించి ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, పల్లపోతు వెంకట్రావు, మాదాల ప్రసాద్, నరసింహారావు, 108 సిబ్బంది కే.వాసుబాబు, వి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులు ర్యాలీ




**సింగరాయకొండ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త**
కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దొంగ చాటున జరిపిన దాడికి నిరసనగా శనివారం హిందు ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక కందుకూర్ రోడ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులపై జరిపిన దాడి పిరికిపంద చర్యయని దేశంమొత్తం అంత ఖండిస్తుంది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న మట్టుపెట్టి బాధితులకు అండగా నిలవాలని అన్నారు.త్వరగా ఉగ్రవాదులు ను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, యువ నేస్తం పౌండేషన్ సభ్యులు,ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు



**సింగరాయకొండ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త**
జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సింగరాయకొండ మండల కేంద్రంలోని రద్దీ ఏరియాలలో 8 మంది ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రద్దీ ఏరియాలైన రైల్వే స్టేషన్,బస్ స్టేషన్,మార్కెట్ సెంటర్స్‌లో పోలీస్ బృందాలు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆర్ఎస్ఐ ఎన్. వి.శివప్రసాద్,పోలీస్ బృందాలు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దుశ్చర్యలకు జర్నలిస్టుల నిరసన



**మార్కాపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**
జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గాంలో ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమన్ని ఖండిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు స్థానిక ప్రెస్ క్లబ్ లో సమావేశమై అనంతరం ఉగ్రవాద దుశ్చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రెస్ క్లబ్ నుండి కంభం బస్టాండ్ రీడింగ్ రూమ్ దోర్నాల బస్టాండ్ మీదుగా బ్యానర్లు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు , ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు జరిపి ప్రాణాలను బలి తీసుకోవడం క్షమించ రానిదని అన్నారు, ఉగ్రవాద దుశ్చర్యలను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని పేర్కొన్నారు, సీనియర్ జర్నలిస్ట్ వార్త బ్యూరో మూల అల్లూరి రెడ్డి మాట్లాడుతూ శాంతి యుత భావనతో ఐక్యతతో ఒక్కటిగా జీవించే భారతీయ సోదరులందరూ ఉగ్రవాద దుశ్చర్యలపై తీవ్రంగా స్పందించాల్సి న అవసరం ఉందని అన్నారు, పర్యాటకులను ఆత్మీయులుగా భావించి గౌరవించే జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదులు మారణ హోమానికి పాల్పడం మన దేశంపై దాడులకు పాల్పడినట్లే అని అన్నారు,,, యావత్ భారతదేశం ఉగ్రవాదుల దాడులపై నిరసన వ్యక్తం చేస్తున్నారు అంటే భారతదేశ ప్రజల ఐక్యత ఏ పాటిదో గుర్తించాలన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద చర్యలపై ఉక్కు పాదం మోపా లని ప్రాణాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కేవీ సత్యనారాయణ, షేక్ బాజీ వలి, సయ్యద్ షాకీర్ హుస్సేన్, మహబూబ్ సుభాని, లతోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయంగా దెబ్బతీసేందుకే మాలపాటిపై తప్పుడు ప్రచారం



**మార్కాపురం ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త**
అన్నదమ్ములకు సంబంధించిన భూ పంచాయతీలో ఎటువంటి సంబంధం లేని తెలుగుదేశం పార్టీ నియర్ నాయకుడు మాలపాటి వెంకటరెడ్డి పై తప్పుడు ప్రచారం చేయడం రాజకీయంగా అతనిని అనగ దొక్కే ప్రయత్నమే అని గొలమారి వెంకటరెడ్డి అన్నారు, స్థానిక దోర్నాల బస్టాండ్ సెంటర్లో తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు స్థానిక తూర్పు వీధి బజారులో ఉపవాసం ఉండే తమకు సర్వేనెంబర్ 11:32/3లో తల్లితండ్రుల ద్వారా ఆ స్తి సంక్రమించి ఉందని ఒంగోలు!! కర్నూలు జాతీయ రహదారి నిర్మాణంలో కొంత భాగం రహదారి నిర్మాణానికి పోగా ఆ సమయంలో భూమికి సంబంధించిన నష్టపరిహారం కూడా తనకు ప్రభుత్వం ద్వారా లభించిందని, మిగిలిన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నానని వెంకటరెడ్డి తెలిపారు, ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య భూ పంచాయతీ జరుగుతుందని, ఈ భూమిలో టిడిపి నాయకుడు మాలపాటి వెంకటరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని, ఉద్దేశపూర్వకంగా మాలపాటికి రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రపన్నీ అతనిపై అసత్య ఆరోపణలు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని గొలమారి వెంకటరెడ్డి తెలిపారు, కొన్ని పత్రికలలో సామాజిక మాధ్యమాలలో మాలపాటి పై తప్పుడు వార్తలు ప్రచురిస్తూ దురుద్దేశ పూర్వకంగా ఏ సంబంధం లేని మాలపాటి వెంకటరెడ్డిని భూ వివాదంలోనికి లాగుతున్నారని, మాలపాటి వెంకటరెడ్డిపై వచ్చే వార్త కథనాలు అన్ని అసత్య ఆరోపణలు నని గోలమారి వెంకటరెడ్డి పేర్కొన్నారు,

## ఆధునిక వైవాహిక జీవితానికి అర్ధనారీశ్వర తత్వం ఆదర్శం





**ఒంగోలుకల్చరల్,ఏఫ్రిల్ 26,ప్రభాతవార్త**
ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఆధునిక వైవాహిక జీవితానికి పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వర తత్వం ఆదర్శంగా నిలుస్తుందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రెంటచింతల సీతామహాలక్ష్మి పేరుతో మార్కాపురంలోని మార్కండేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన స్మారక ఉపన్యాసంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు "అర్ధనారీశ్వర తత్వం ఆధునిక వైవాహిక జీవితం" అనే అంశంపై ప్రసంగించారు. సృష్టి ప్రారంభంలోనే పరమేశ్వరుడు పార్వతి దేవికి తన శరీరంలో అర్ధం భాగాన్ని ఇచ్చి కలియుగంలో భార్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. కొత్తగా వివాహమైన నూతన దంపతులు అర్ధనారీశ్వర తత్వాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా నిండు నూరేళ్ల భార్యాభర్తలు రెండు శరీరాలు ఒక ఆత్మగా గడపవచ్చని అన్నారు. అటువంటి కుటుంబాల వల్ల కుటుంబ శ్రేయసే కాకుండా, సమాజ శ్రేయస్సు, ప్రపంచ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటాయని అన్నారు. శివుడు అంటే శాంతి స్వరూపుడని, శివ ఆరాధన వల్ల సకల ఐశ్వర్యాలు, సంపదలు కలగటమే కాకుండా మోక్షాన్ని కూడా ఇచ్చే మహాదేవుడు పరమేశ్వరుడని తెలిపారు. ఉపన్యాసం అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రెంటచింతల అంబయ్య శాస్త్రి, సీనియర్ అడ్వకేట్ పురాణం సుబ్రహ్మణ్యం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు కె.వి.రమణారెడ్డి, రఫీ,ఎం.వి. రమణ,తోట శ్రీనివాసరావు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ డి. మధుసూదనరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కీలక ఆదేశాలు జారీ చేసిన కేంద్రం



**దొనకొండ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇంధన వనరుల వాడకని తగ్గించడం కోసం ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులకు సెలవు ప్రకటించారు . మే నెల 14వ తేదీ నుండి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందనిపెట్రోల బంకుల యజమానులు సంఘం తెలియజేసింది. పెట్రోలియం వాడకం తగ్గించడం ద్వారా ఇంధన వనరుల పరిరక్షణ చేయుట కొరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

# రంగస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**రాచర్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
మండలంలోని జేపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. అందులో భాగంగా ఈ శనివారం కూడా ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వందలాదిలా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం నాగయ్య అవసరమైన చర్యలు చేపట్టారు. ఆలయ సిబ్బంది రాజేశ్వరరావు లక్ష్మయ్య, రాంబాబు తదితరులు భక్తులకు అందుబాటులో ఉండి సహకారం అందించారు. ప్రత్యేక పూజలు సందర్భంగా ఆలయంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ సత్రంలో భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించినట్లు సత్ర నిర్వాహకులు కన్నసాని గోపాల్ రావు, తోట చంద్రయ్యలు తెలిపారు.

## వాహనాల ఆకస్మిక తనిఖీ



**వేటపాలెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు వేటపాలెం గ్రామ రావూరు రోడ్డు దగ్గర ఆకస్మిక వాహనాల తనిఖీని చీరాల సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అంతే కాకుండా రైల్వే స్టేషన్, బస్టాండ్, రిసార్ట్స్ నందు ఏక కాలంలో తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాలు నివారించే క్రమంలో డ్రోన్ల సహాయంతో తనిఖీ నిర్వహిస్తున్నట్లు సీఐ తెలియజేశారు. వాహనాలకు సంబంధించి సరియైన పత్రాలు లేని వాహనదారులకు ఫైన్ విధించడం జరిగింది. అలాగే వాహన దారులు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నగంజాంశాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం

**చిన్నగంజాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ వారి ఆధ్వర్యంలో శాఖా గ్రంధాలయం చిన్నగంజాం నందు ఈ నెల 28 నుండి జూన్ 6వ తేదీ వరకు చిన్నగంజాం శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుచున్నది. రేపు సోమవారం నుంచి ఈ శిక్షణా శిబిరం ప్రారంభమగును, ఈ శిక్షణ శిబిరంనకు ఆరో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులు వరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్, తెలుగు బోధనా పద్దతులు, వివిధ సృజనాత్మక అంశాలపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం పూర్తిగా ఉచితంగా నిర్వహించడమైంది. కావున విద్యార్థులు యొక్క అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని చిన్నగంజాం గ్రంధాలయం శాఖ తెలియజేశారు.

## ఉత్తమ నాయకత్వ పురష్కారం అందుకున్న అసోది భాగ్యలక్ష్మీ



**చిన్నగంజాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
ఉమ్మడి ప్రకాశం జిల్లా చిన్నగంజాం జడ్పీటీసీ సభ్యురాలు అశోది భాగ్యలక్ష్మీకి ఉత్తమ నాయకత్వ పురష్కారం అందజేశారు. పంచాయతీ రాజ్ దినోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించిన పురష్కార ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమె ఈ పురష్కారాన్ని అందుకున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి



**సీఎస్‌పురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు కేంద్ర నిర్వహణలో పౌష్టికాహార పంపిణీలో సమయపాలన పాటించి ఆదర్శ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సీడీపీఓ కే.దేవకృపావరం , ఎంఈఓ జే.ప్రసాదరావులు అన్నారు. స్థానిక వడ్డెపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి సమావేశాన్ని విధిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, జవాబుదారితనంగా పని చేయాలని సూచించారు. ఎంఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో నమోదై ఉన్న 6 సంవత్సరాల పిల్లల జాబితాను రూపొందించుకుని వారందరిని అంగన్‌వాడీ కేంద్రం నుండి సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతిపై సీడీపీఓగా బాధ్యతలు చేపట్టిన కృపావరాన్ని అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యేల్, యాక్టివ్ సూపర్‌వైజర్ సరళారెడ్డి, రజని, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేధంపై గ్రామాలలో తల్లిదండ్రులను చైతన్యపరచాలి

**- ఎంపీడీఓ సురేష్‌బాబు**




**సంతనూతలపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
బాల్య వివాహాల నిషేధం, బాలికల అక్రమ రవాణా, బాలికలపై అత్యాచారాల నిర్మూలన తదితర వాటిపై గ్రామ స్థాయిలో తల్లిదండ్రులను మరింతగా చైతన్య పరచాలని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్‌కార్యాలయంలో శనివారం జరిగిన కిషోర్ వికాసంపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ డి.వెంకారెడ్డి అధ్యక్షత వహించారు. బాలికలకు విద్యా, ఆరోగ్యం, పరిశుభ్రత, మచి పోషక విలువలు గల ఆహారం తీసుకొనుట తదితర అంశాలపై సమావేశంలో ఎంపీడీఓ సురేష్‌బాబు సమీక్షించారు. కిషోర్ వికాసం ప్రతి గ్రామ పంచాయతీ పరిదిలో ఐసీడీఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగలక్ష్మీ, పార్వతి బాయి, మండల స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**టంగుటూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రావూరి వెంకట సుబ్బయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ శాఖ, శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయినట్లు ఫౌండేషన్ అధికార ప్రతినిధి రావూరి తిరుమల రాధాకృష్ణ తెలిపారు. శిబిరంలో సుమారు 170 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 125 మందికి ఆపరేషన్‌లు అవసరం అని డాక్టర్లు నిర్ధారించడం జరిగింది. వీరందరిని ఆదివారం మధ్యాహ్నం ఆసుపత్రి వారి వాహనం లో ఆసుపత్రికి తరలిస్తారని తెలిపారు. అనంతరం వచ్చిన వారందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు అపర్ణ, చంద్రశేఖర్, కోటిరెడ్డి, మురళికృష్ణ, ఫౌండేషన్ ప్రతినిధులు గోపిసాయికృష్ణ, మురళి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ



**టంగుటూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీ ఏఆర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సీఐ సీహెచ్ హజరత్తయ్య పర్యవేక్షణలో టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు నేతృత్వంలో వారి సిబ్బందితో కలిసి వాహనాలను, ప్రజలను తనిఖీ చేస్తూ వారి వద్ద ఉన్న బ్యాగులలో అనుమానిత వస్తువులు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ నిర్వహించారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



**టంగుటూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన టంగుటూరులోని టైలర్స్ ట్రైనింగ్ బీసీలకు టైలర్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు ఎంపీడీఓ దేవసేన కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ట్రైనింగ్ ఇచ్చి కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ క్లాస్‌ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగి లోను తీసుకునేందుకు సర్టిఫికేట్ ఉపయోగపడుతుందని నిర్వాహకాధికారి రిలీజ్ చేశారు. కార్యక్రమంలో దరఖాస్తు మహిళలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 29,30వ తేదీలలో వ్యవసాయ వర్సిటీ వజ్రోత్సవాలు

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, లాంఫారం ఆడిటోరియంలో ఈనెల 29,30వ తేదీల్లో వజ్రోత్సవాలు నిర్వహించబడతాయని, ఈ కార్యక్రమం యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి ఆధ్వర్యంలో జరుగుతాయని ప్రకాశం జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ తెలిపారు. యూనివర్సిటీ వజ్రోత్సవాలకు ముఖ్య అతిథులుగా గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ హాజరవుతారని పేర్కొన్నారు. యూనివర్సిటీలోని శాస్త్రవేత్తలు అందరూ పాల్గొంటారని, మొదటి రోజు వ్యవసాయ, అనుబంధ విభాగాల్లో అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న మార్పులు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం గురించి, సదస్సు జరుగుతుందన్నారు. రెండవ రోజున అభ్యుదయ రైతులతో వ్యవసాయ వర్సిటీ ద్వారా 60 సంవత్సరాల నుండి రూపొందిన కొత్త వంగడాలు, సాంకేతిక పరిజ్ఞానంపై చర్చ జరుగుతుందని తెలిపారు. కావున మన జిల్లా రైతులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం లో చదివిన పూర్వ విద్యార్థులు ఈ అవకాశంను వినియోగించుకోగలరు.

## ప్రతి గ్రామంలో ఫారం పాండ్ పనులు కల్పించాలి

**- ఎంపీడీఓ ఆర్.జనార్ధన్**



**ముండ్లమూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ఎంపీడీఓ రావూరి జనార్ధన్ అధ్యక్షతన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా ఫారం పాండ్ పనులు ప్రారంభించాలని, యావరేజ్ వేజ్ రేట్ రూ.290 తగ్గకుండా మార్కింగ్ ఇవ్వాలని, ప్రతి రోజు లేబర్ మొబలైజేషన్ 6000 మంది కూలీలకు పని కల్పించాలని ఆదేశించి ఉన్నారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకంలో ఉపాధి హామీ కూలీని భాగస్వాములు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టి.వెంకటరావు, ఈసీ శివరామకృష్ణ, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కార్మికుల సాధికారిత కల్పించేందుకు సమగ్ర సర్వే

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



దర్శి నగర పంచాయతీ పరిధిలో ఉన్న పొడి చెత్తను సేకరించి, అసంఘటిత కార్మికులు, వ్యక్తిగత వివరాలు, వారి సామర్థ్యాలు అంచనా కోసం, సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు దర్శి నగర పంచాయతీ కమీషనర్ వై.మహేష్ అన్నారు. నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకం అనేది పొడి వ్యర్థాలను ఏరుకునే వారు, పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి ఆరోగ్య ప్రయోజనాలు, నైపుణ్యం మెరుగుదలకు తగిన శిక్షణ అందించడం ద్వారా వారికి సాధికారిత కల్పించేందుకు ఉద్దేశించి ఈ పథకం కింద ప్రతి పట్టణంలో పొడి చెత్త ఏరుకునే అసంఘటిత కార్మికులను నమస్తే పథకం పేరిట ఎన్యుమరేషన్ నిర్వహించేందుకు ఒక యాప్‌ను కూడా రూపొందించామన్నారు. ఈ పథకంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడారు. దర్శి నగర పంచాయతీ కమీషనర్ వై.మహేష్‌ని కలిసి కేంద్రం ఎన్ఎస్ఎఫ్‌డీసీ కమీషనర్ ఇచ్చిన ఆర్డర్ కాపీని వారికి అందించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో చనిపోయిన మహిళ కుటుంబానికి మానవతా సంస్థ ఆర్థిక సాయం

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



ఇటీవల గ్రామానికి చెందిన సారమ్మ కూలి పనికి వెళ్తూ ఉల్లగల్లు గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో చనిపోగా బండి శారమ్మ కుటుంబ సభ్యులకు రూ.11,000లు ఆర్థిక సాయం అందజేసిన మానవత చైర్మన్ దేవతి వరప్రసాద్, అధ్యక్షులు డి.వెంకటరెడ్డి, ఎడ్యుకేషన్ అడ్వైజర్ పి.రాజశేఖర్‌రెడ్డి, ట్రెజరర్ జి.వేణు, ఏ.వెంకటేశ్వర్లు, సీహెచ్ తిరుపతి రెడ్డి, ఎల్.వెంకటేశ్వరరెడ్డి, బి.రంగారావు, ఎన్.వెంకటరావు, ప్రేమ్‌కుమార్, మోషే, పాస్టర్ యోహాను, లయన్స్ క్లబ్ జిల్లా ఎన్విరాన్‌మెంట్ చైర్‌పర్సన్ కే.విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జామాయిల్ తోట దగ్ధం

**ముండ్లమూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన అనుమర్ల జాన్ ప్రభాకర్ జామాయిల్ తోట శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని దుండగులు పూర్తిగా తగలబెట్టారు. ఈ జామాయిల్ తోట సుమారు రెండు ఎకరాలు ఉండగా మొత్తంరెండు ఎకరాలు జామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైంది. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని జాన్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు.

## బీజేపీ బూత్ కమిటీలను పూర్తి చేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసులు**



**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఐదు మండలాల క్రియాశీలక కార్యకర్తల సమావేశం దర్శిలోని కురిచేడు రోడ్డులోని అభినయ ఫంక్షన్ హాల్ నందు దర్శి నియోజకవర్గ ముఖ్య నేతలతో దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాదపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసులు ముందుగా కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన టూరిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ మండల అధ్యక్షులు అందరూ వారి యొక్క బూత్ కమిటీలను పూర్తి చేయాలని, 282 బూత్‌లు త్వరగా పూర్తి చేసి రాష్ట్ర పార్టీకి పంపించాలని దర్శి నియోజకవర్గ ముఖ్య నేతలను కోరారు. తదుపరి కూటమి నాయకులతో సమన్వయం చేసుకుని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వల్లభ వరకు అమరేశ్వరరావు, దొనకొండ మండల అధ్యక్షులు మునయ్య యాదవ్, ముండ్లమూరు మండల అధ్యక్షుడు శేషయ్య, దూరాల్ మండల అధ్యక్షుడు కారక నాగ సాయి, కురిచేడు మండల అధ్యక్షుడు కోరంగి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ గతివిధి

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ గతివిధి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకటేశ్వర్లురెడ్డి, డాక్టర్ శివాజీ తమ ప్రసంగంలో పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్య పాత్ర గురించి వివరించారు. విద్యార్థులు తమ అనుభవాలు తెలిపి పర్యావరణ ప్రతిజ్ఞ చేసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ కిషోర్‌బాబు, గతివిధి ప్రతినిధులు చంద్రశేఖర్, అశోక్, డాక్టర్ మస్తాన్‌రావు వ్యక్తపరిచారు.

## క్యాంపస్ సెలక్షన్స్‌లో 57 మందికి ఉద్యోగాలు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**




ఆల్ డిజి టెక్నాలజీస్ ఎంపిక పోటీలలో 57 మంది రైజ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. కంపెనీ తరుపున హెచ్‌ఆర్ సురేందర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగనాయ్జ్లార్, డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రఘుబాబు అభినందించారు.

## కనిగిరికి సాగర్ నీటి సరఫరాలో రెండు రోజుల అంతరాయం

**కనిగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



సాగర్ కాలువ ద్వారా దర్శి నుండి కనిగిరి వరకు మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే తాగునీరు సరఫరాలో రెండు రోజుల పాటు అంతరాయం ఏర్పడ నుంది. మల్లవరం, కుంచేపల్లి గ్రామాల వద్ద దర్శి- పొదిలి మార్గమధ్యలో పైపులు పగలడం, లీకులు కావడం వంటి సమస్యలు తలెత్తాయని అధికారులు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధించి మరమ్మత్తులు ప్రారంభించినట్లు వాటిని పూర్తి చేయడానికి రెండు రోజుల సమయం అవసరమవు తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోకి సాగర్ నీరు వచ్చే ప్రణాళిక తాత్కాలికంగా నిలిపివేయబడింది. ఈ విషయాన్ని మున్సిపాలిటీ అధికారులు డీఈ తిరుపతిరావు, ఏఈ మాధవ్ వెల్లడించారు. ప్రస్తుతం సంబంధిత ప్రాంతాల్లో ఉప ఇంజనీర్లు తమ సిబ్బందితో కలిసి పరిశీలనలు నిర్వహిస్తూ మరమ్మత్తులను వేగవంతం చేస్తున్నారని సమాచారం.

## గర్భస్థ శిశు లింగ నిర్ధారణపై నిషేధ చట్టం అమలుపై శిక్షణ

**కనిగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**




సమాజంలో బాలికల సంఖ్య తగ్గిపోయే పరిస్థితిని అరికట్టే లక్ష్యంతో గర్భస్థ శిశు లింగ నిర్ధారణపై నిషేధించిన పీసీ- పీఎన్డీటీ చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరుకుంటున్నారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు ప్రత్యేకశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ 1994లో రూపొందించిన ఈ చట్టం ప్రకారం లింగ నిర్ధారణకు సంబంధించిన పరీక్షలు, భ్రూణ హత్యలు చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.50వేలు జరిమాన విధించబడుతుందని వివరించారు. మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఈ చట్టం అమలులో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఆడశిశువును కాపాడటం ద్వారా సమాజ సమతుల్యతను నిలబెట్టువచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీ- పీఎన్డీటీ యాక్ట్ కమిటీ సభ్యులు, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ నుండి రమేష్‌బాబు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

**- ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్**



**కనిగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల తక్షణ స్పందనతో గిట్టుబాటు ధరను కల్పించి రైతులను ఆదుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కనిగిరి పొగాకు వేలం కేంద్రాన్ని వైసీపీ నాయకులతో కలిసి సందర్శించిన ఆయన, అక్కడ రైతులు, కొనుగోలుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పొగాకు రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేజీ పొగాకు ధర గరిష్టంగా రూ.360, కనిష్టంగా రూ.230 పలికిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.220కి పడిపోయిందని, ఇది రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని ఆరోపించారు. లక్షల రూపాయల పెట్టుబడులతో పండించిన పంటలకు కనీస పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. వేలం కేంద్రాలకు తీసుకొచ్చిన బేళ్లకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో కొందరు ఇళ్లకు తిరిగి తరలిస్తున్నారు. మరికొందరు కోల్డ్ స్టోరేజీలలో నిల్వ చేస్తున్నారని రైతులు తమ బాధను వాపోయారని దద్దాల నారాయణ తెలిపారు. ఇంకా మాట్లాడుతూ కష్టపడి అన్నం పెడుతున్న రైతుల పట్ల కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇవ్వాలని హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయకపోవడం దారుణం అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. పొగాకు రైతులకు మద్దతుగా పోరాటాన్ని కొనసాగిస్తూ మద్దతు ధర సాధించే వరకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్‌రాజ్, గాయం బలరామిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కస్తాల బాలాజీ, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కాల్పులకు వ్యతిరేకంగా ఏపీయూడబ్ల్యూజే నిరసన

**దర్శి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**




కాశ్మీర్‌లో తీవ్ర వాదులు కాల్పులకు నిరసనగా దర్శిలోనిఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేశారు. 28 మంది ప్రాణాలు బలిగొన్న దోషులను కఠినంగా శిక్షించాలి. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ప్రకాశం జిల్లా కార్యదర్శి పోలినేని వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేత

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



మండలంలోని పోతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ శనివారం ఏర్పాటు చేశారు. ఈ సభలో పాఠశాలలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు పోతవరం గ్రామానికి చెందిన కోరే బాలరంగసాయి రూ.7వేలు నగదును అందజేశారు. మార్కులు సాధించిన విద్యార్థులు గురు ప్రసన్న 586, ప్రదీప్ 547, తోక రామలక్ష్మీ 541మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్రా వెంకటేశ్వర్లు, పోతవరం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు టి.విజయ భాస్కర్‌రెడ్డి, ఐవీఎల్ నారాయణ, వైజి లివింగ్‌స్టన్, వీవీఎస్ శాస్త్రి, టి.బాల సుబ్బయ్య, డి.మాన్ సింగ్, జి.శిల్ప కుమారి, జి.సుధారాణి, ఏ.కాశీం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పదో తరగతి టాపర్‌ని అభినందించిన తహశీల్దార్ శ్రావణ్ కుమార్

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



దర్శి తహశీల్దార్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ప్రకాశం జిల్లాలో మొదటి స్థానం 600 మార్కులకు 598 పశ్చిమ ప్రకాశానికి రాగా, 600 మార్కులకు 597 మార్కులు సాధించి ఒకే ఒక్క మార్కు తేడాతో దర్శి ప్రాంతానికి చెందిన ఆణిముత్యం యరగూటి నిత్య జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సొంతం చేసికున్న సందర్భంగా దర్శి మండల తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ శ్రావణ్‌కుమార్, కపురం శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా దుశ్శాలువాతో పూలమాలతో నిత్యను ఘనంగా సత్కరించి స్వీట్లు పంచుకుని మధురానుభూతులు పొందారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇలాంటి శుభ సందర్భాలు జీవితంలో చాలా రావాలని నిత్యను కొనియాడి, మనసారా దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన నిత్య నిరుపేద విద్యార్థులందరికి ఆదర్శవంతంగా ఉండాలని దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిత్య తండ్రి రాజశేఖర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



టిడిపి మైనార్టీసెల్ నేత షేక్ హుస్సేన్ సారథ్యంలో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాలకు చెందిన పలువురు టిడిపి నేతలు విజయవాడలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించిన అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ముస్లిం మైనారిటీలకు నష్టం అని తేలిపోయిందని, వైసిపిని నమ్మలేని స్థితిలో ముస్లింలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, లౌకిక వాదానికి కట్టుబడిన కాంగ్రెస్‌తోనే మైనారిటీల సంక్షేమం అన్నారు. ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతానికి డిసిసి అధ్యక్షులుషేక్ సైదా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) పాలపర్తి విజేష్ రాజ్, మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పైనం మధు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర గ్రీవెన్స్ జనరల్ సెక్రటరీగా పేరాల

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ జనరల్ సెక్రటరీగా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పేరాట చెన్నకేశవులను నియమించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీగా నియమించినందుకు మాజీ మంత్రి మేరుగ నాగార్జునకు ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర నాయకులకు జిల్లాలోని ముఖ్య నాయకులకు పేరాట హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెన్నకేశవులు తెలిపారు.

### ఎమ్మెల్యే ఉగ్రకు కుమార్తె వివాహ పత్రికను అందజేసిన కోటపాటి జనార్ధన్‌రావు

**పామూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏఆర్‌కే ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు తన కనిష్ట కుమార్తె వివాహ పత్రికను శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి కనిగిరిలోని తన స్వగృహంలో శనివారం అందజేశారు. ఇటీవల విజయవాడ లో నిశ్చితార్థం జరుపుకున్న తన కుమార్తె వివాహం ఈనెల 10వ తేదీన విజయవాడలో జరుగుతున్నందున ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఉగ్ర కోరారు. వివాహ పత్రికను అందజేసిన వారిలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పారిశ్రామిక వేత్త కోటపాటి నరసింహారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుగళ్ళచెన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### నెల్లూరు నగర పంచాయతీ కమీషనర్‌ను కలిసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు

**పామూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



నెల్లూరు నగర పంచాయతీ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎద్దుల ఓగుల నందన్‌ను ఆయన కుటుంబ సన్నిహిత మిత్రులు అయిన నెల్లూరు జిల్లా జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి రామిరెడ్డి, ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గౌస్ భాషా, సైఫ్ తదితరులు ఓబులేష్ నందన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం స్వగ్రామం అయిన పామూరు మండలం ఇనిమెర్ల పంచాయతీ అభివృద్ధి గురించి చర్చించుకున్నారు. వేసవి కాలంలో నీటి సమస్య ఉత్పన్నమవుతున్నందున ప్రభుత్వ సహకారంతో పాటు తమను సహకారం అందించాలని నెల్లూరు కమీషనర్‌ను రామిరెడ్డి కోరారు. అందుకు కమీషనర్ నందన్ స్పందిస్తూ జన్మభూమి అభివృద్ధికి తన వంతు విధిగా కృషి చేస్తానని, ప్రకాశం జిల్లా ఉన్నతాధికారులతో కూడా సంప్రదించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణాను అరికట్టాలి

**- ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ**



**పామూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

బాల్య వివాహాలను అరికట్టి బాలికల అక్రమ రవాణాను నిర్మూలించి చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడిని అత్యాచారాలను అరికట్టేందుకు గ్రామగ్రామాన అవాహన సదస్సులునిర్వహించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఐసీడీస్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజలు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు, మండల పరిషత్ సిబ్బందితో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటికి మారుమూల ప్రాంతాల్లో అక్షర జ్ఞానం లేక కొంత మంది తమ చిన్నారులను వదిలించుకుందామనే ఉద్దేశంతో వివాహాలు జరిపించి వారి తనువును అర్థాంతరంగా ముగింపు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్థోమత లేని ఎన్నో కుటుంబాలు తమ ఆడ పిల్లలను చదువుకు దూరంగా ఉంచుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పథకాలు సౌకర్యాలు గురించి తెలియజేయాలన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు తమకు అందుబాటులో ఉన్న ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు సైతం బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లయితే తమకు సమాచారం అందించి బాల్య వివాహాలను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి చెన్నకేశవరెడ్డి, కరుణకుమారి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్‌సెల్ విభాగం సెక్రటరీగా గట్ల విజయభాస్కర్‌రెడ్డి

**పామూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో పామూరు మండలానికి చెందిన సీనియర్ పార్టీ నాయకుడు, వాగ్దాటి కలిగిన నేత అయిన గట్ల విజయభాస్కర్‌రెడ్డికి రాష్ట్ర వైసీపీ గ్రీవెన్స్ విభాగం సెక్రటరీగా నియమితులు కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. పార్టీ పుట్టుక, జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ఎన్నికల్లో ఓటును మరలించేందుకు భాస్కర్‌రెడ్డి కృషి చేశారని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రీవెన్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర స్థాయి పదవిని కట్టబెట్టడం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ముచేయనని, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

# సమ్మర్ కరాటే కోచింగ్ క్యాంప్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

సిద్దార్థ కరాటే-డో అకాడమి ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 నుండి మే 31 వరకు హైదరీ క్లబ్ నందు సమ్మర్ కరాటే కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌కెడిఎ ఉపాధ్యక్షులు క్యోషి నల్లూరి మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ కరాటే, సెల్ఫ్ డిఫెన్స్, బాడీ ఫిట్‌నెస్ అంశాలలో నిపుణులచే శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు 988520899, 8074706061, 9885208991 సెల్ నంబర్‌లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ఉగ్రవాదుల దాడి మృతులకు నివాళి

**టంగుటూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**




జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అమాయక భారతీయ పర్యాటకులు 28మంది ప్రాణాలు కోల్పోయిన దారుణ ఘటనపై జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సంతాప కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరు రాంబాబు ఆధ్వర్యంలో టంగుటూరు బొమ్మల సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కామని నాగశ్రీను, పొన్నలూరు నాయకులు పీటర్ బాబు, ఉపాధ్యక్షులు మట్టా రమేష్, పేర్ల మురళి, అంకమ్మ, శ్రీరామ్, ప్రధాన కార్యదర్శులు గొల్లకారం రాము, బత్తుల నాగరాజు, రామారావు, వెంకటరావు, కామేష్, రమేష్, శ్రీకాంత్, వీరమహిళలు ప్రసన్న, అలేఖ్య, సురేఖ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు ప్రజలు కొవ్వొత్తులతో ఉగ్రవాదాన్ని తరిమికొడదాం, అమరుల త్యాగాన్ని మర్చిపోలేం, భారత మాతాకి జై వంటి నినాదాలతో గళమెత్తారు.

# టూరిస్టులపై దాడి పిరికిపంద చర్య

**దర్శి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**




టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని కైపు వెంకట కృష్ణారెడ్డి విమర్శించారు. స్థానిక గడియారస్తంభం దగ్గర కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ దాడిలో 26 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర అధ్యక్షులు పొలేష్, దర్శి మండల అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, తాళ్లూరు మండల అధ్యక్షులు కూకట్ల వీరబ్రహ్మం, కురిచేడు మండల అధ్యక్షులు మీరావలి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటన్ వెంకట రమణారెడ్డి, ప్రశాంత్, బుజ్జి పాల్గొన్నారు.

27-4Pg5exHMNWJQE.qxd:27-4Pg5exHMNWJQE.qxd 01/01/01 8:47 AM Page 1



## సిక్కింలో విరిగిపడిన కొండచరియలు


### చిక్కుకుపోయిన 1000 మంది పర్యాటకులు

**గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 26:** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్‌చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు. కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



## బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు

**టెహ్రాన్, ఏప్రిల్ 26:** ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నగరంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. ఈ పేలుడులో ఇప్పటివరకు 406 మంది గాయపడినట్లు సమాచారం. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బందర్ అబ్బాస్ నగరంలోని రాజాయ్ ఓడరేవులో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పేలుడుతో పెద్ద ఎత్తున పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేసింది. రాజాయ్ ఓడరేవు ఇరాన్ ఓడరేవుల్లో ఒకటి. పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తో అనుబంధంగా ఉన్న సినా కంటైనర్ యార్డ్‌లో శనివారం పేలుడు జరిగిందని ఇరాన్‌కస్టమ్స్ అథారిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. పేలుడు కారణంగా ఓ భవనం కుప్పకూలిపోయింది. ఇరాన్ స్టేట్ టెలివిజన్ ప్రాథమిక నివేదిక ప్రకారం సంఘటనా స్థలంలో మండే గుణం ఉన్న పదా ర్థాలు ఉన్నాయని, నిల్వలో నిరక్ష్యం వహిం చడమే ఈ పేలుడుకు కారణమని పేర్కొంది. పోర్ట్‌లో జరిగిన ఈ భారీ పేలుడు కారణంగా ఓ భవనం కూలిపోయిందని తెలుస్తున్నది. కిలోమీటర్ల దూరం పాటు భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నట్లు సమాచారం.




## మానస్‌సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కైలాస మానససరోవర్ యాత్ర ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు కొనసాగుతుందని విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఏడాది 50 మంది యాత్రికుల ఐదు బ్యాచ్‌లు ఉత్తరాఖండ్ నుంచి లిపులేఖ్ పాస్ మీదుగా యాత్రకు వెళ్తాయని పేర్కొంది. మరో 50 మంది పర్యాటకుల పది బ్యాచులు సిక్కిం నుంచి నాథు లా పాస్ మీదుగా ప్రయాణిస్తాయని పేర్కొంది. ఆసక్తి ఉన్న వారు యాత్ర కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్, ర్యాండమైజ్, జండర్ బేస్డ్ విధానంలో ఎంపిక చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించనున్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి కైలాస మానస సరోవర యాత్ర నిర్వహించని విషయం తెలిసిందే. ఈ సారి నిర్వహించనున్న యాత్రపై ద్రవ్యోల్బణం ప్రభావం పడే అవకాశం ఉన్నది. కైలాస మానస సరోవర్ యాత్ర కోసం పర్యాటకులు కుమావున్ మండల్ వికాస్ నిగమ్ కి రూ.35 వేలకు బదులుగా రూ.56 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ప్రయాణం, వసతి, ఆహారం తదితరాల కోసం వికాస్ నిగమ్ వెచ్చిస్తుంది. దాంతో పాటు వైద్య పరీక్షలు, చైనా వీసా, పోర్టర్, టిబెట్ అటానమస్ రీజియన్, చైనా బోర్డర్ ఫీజులను ప్రత్యేకంగా చెల్లించాల్సి ఉంటుంది. కుమావున్ మండల్ వికాస్ నిగమ్ లిపులేఖ్ పాస్ ద్వారా కైలాస్ మానస సరోవర్ యాత్ర కోసంఏర్పాట్లు చేస్తుంది. ఈ సారి రిజిస్ట్రేషన్‌తోపాటు, యాత్రికులు ఆహారం, ప్రయాణం, వసతి కోసం కేఎంవీఎన్‌కు రూ. 56వేలు చెల్లించాలి. ఈ యాత్ర ఢిల్లీ నుంచి ప్రారంభమై ఫితోర్‌గఢ్‌లోని లిపులేఖ్ పాస్ ద్వారా యాత్ర సాగుతుంది. యాత్ర తొలి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలోకి ప్రవేశిస్తుంది.

# ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే..

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పహల్గాం దాడి తరువాత భారతదేశానికి ప్రపంచ దేశాల మద్దతు పెరుగుతోంది. దీనితో పాకిస్థాన్‌పై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనితో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ నోరు మెదిపారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్, భారత్‌పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ఓ విషాదకర ఘటన జరిగింది. దీంతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఉగ్రదాడిపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తునకు మేము సిద్ధంగా ఉన్నాం. శాంతికే మేము ప్రాధాన్యత ఇస్తాం అని షరీఫ్ అన్నారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్న విషయాన్ని దాచిపెట్టి, ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వం విషయంలో ఎన్నటికీ రాజీపడం. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇండియా ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఇలాంటి చర్యలతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మేము చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పటికే పలువురు పాక్ మంత్రులు భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలను బలితీసుకుని నరమేధం సృష్టించారు. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫోర్స్ ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించుకుంది. దీంతో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు ఆంక్షలు విధించింది. పాక్ పౌరులు తక్షణమే భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీనితో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# ఉగ్రమూకల రహస్య స్థావరం ధ్వంసం



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాం ఘటనతర్వాత ఉగ్రమూకలను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు ముమ్మరంచేసాయి. ఇందులో కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతా దలాలు గుర్తించి ధ్వంసంచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆప్రాంతంనుంచి భారీగా ఆయుధాలు మందుగుండుసామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తర కశ్మీర్

### భారీగా మందు గుండు సామగ్రి స్వాధీనం

జిల్లాలోనిసెడోరి నాలా అటవీప్రాంతంలో భద్రతా దళాలు సోదాలునిర్వహించాయి. దీనితో ఈప్రాంతంలో కుట్రలు చేస్తున్నట్లు అనుమానాలు రావడంతో సైన్యం వారి స్థావరాలను ధ్వంసంచేయడం ఉగ్రవేటలో మరో భాగమని చెపుతున్నారు. పహల్గాం దాడి తర్వాత రాష్ట్రం అంతటా మిలిటెంట్లకోసం జల్లెడ పడుతున్నారు. కుల్గాం ఇల్లాలో ఉగ్రవాదులతోకలిసి పనిచేస్తున్న ఇద్దరిని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేసాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలు మాత్రం వెల్లడించలేదు.

# నిరసనకారుల గొంతు కోస్తానని సంజ్ఞలు చేసిన పాక్ ఆఫీసర్

**లండన్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించడంపై భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను పాకిస్థాన్ అధికారి బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ప్రవాస భారతీయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 500 మంది బ్రిటీష్ హిందువులు ఇందులో పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిని వారు ఖండించారు. ఉగ్రవాదం, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందని విమర్శించారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలకు న్యాయం




జరుగాలని డిమాండ్ చేశారు. అక్కడ దేశ భక్తి గీతాలు ప్లే చేశారు. కాగా, లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌లో ఉన్న ఆ దేశ ఆర్మీ, ఎయిర్ అడ్వైజర్ కల్నల్ తైమూర్ రహత్ ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను బహిరంగంగా బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి తీరుతోపాటు ఆ దేశంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# కారు చోరీచేసి మళ్లీ అదే యజమానికి అమ్మకం

**లండన్, ఏప్రిల్ 15:** బ్రిటన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈవాన్ వాలెంటైన్‌కు చెందిన నల్ల రంగు హోండా సివిక్ కారును ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటి ముందు పార్క్ చేసి ఉంచగా గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కారు తిరిగి దొరికే అవకాశాలు చాలా తక్కువ అని నిరాశ వ్యక్తం చేశారు. అయితే అదృష్టం కొద్దీ బీమా కంపెనీ నుండి పూర్తి పరిహారం అందింది. దీనితో తనకు ఎంతో ఇష్టమైన అదే మోడల్, అదే రంగు హోండా సివిక్ కారును మళ్లీ కొనాలని ఈవాన్ నిర్ణయించుకున్నారు. కొద్ది రోజుల తర్వాత ఆన్‌లైన్ కార్ సేల్స్ ప్లాట్‌ఫామ్‌లో బ్రౌజ్ చేస్తుండగా, అచ్చం తన పాత కారులాంటి ఒక వాహనం కనిపించింది. రూపం, రంగు, మోడల్ అన్నీ కూడా ఏ మాత్రం తేడా లేకుండా ఉం



డటంతో ఆ వాహనాన్ని సుమారు రూ. 22 లక్షల కు కొనుగోలు చేశారు. కారు ఇంటికి వచ్చాక మొదటిదైన ఆనందం కనిపించినా, క్రమంగా కొన్ని అనుమానాలు ఈవాన్ మదిలో మొదలయ్యాయి. కారులో ఉన్న పాత వస్తువులు టెంట్ మేకు, క్రిస్మస్ చెట్టు ఆకులు, చాక్లెట్ రేపర్లు అతడికి చాలా పరిచయంగా అనిపించాయి. ఇవన్నీ గతంలో తన కారులో వదిలిపెట్టినవే అని గుర్తుకు వచ్చాయి. ఈ అనుమానంతో కారులోని శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్ హిస్టరీని చెక్ చేసిన ఈవాన్, అక్కడ తన పాత చిరునామాలు, ప్రయాణ మార్గాలు కనిపించటంతో షాక్‌కు గురయ్యారు. తాను కొత్తగా కొనుక్కున్నది అసలు కొత్త కారు కాదని తాను పోగొట్టుకున్నకారునే మళ్లీ కొనుక్కున్నట్లు గ్రహించాడు. ఒకవైపు మళ్లీ తన కారును తిరిగి పొందిన ఆనందం, మరోవైపు దొంగల చేతిలో మోసపోయిన బాధ ఆతడిని గందరగోళంలోకి నెట్టేసాయి. దొంగలు కారు నంబర్ ప్లేట్‌ను మార్చి, మైలేజీని ఫేక్ చేసి, అసలు వివరాలు దాచిపెట్టి దానిని రీసెల్ చేయడంతో తన కారును ఈవాన్ గుర్తించలేకపోయాడు. కారు పోయి నదానికంటే చోరీకి గురయిన తన కారును తిరిగి తానే 22 లక్షలకు కొనుగోలు చేయడంతో సొమ్ముపోయిందని తల పట్టుకున్నాడు.

# సరిహద్దుల్లో కవ్విస్తున్న పాక్ జవాన్లు



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంట మరోసారి కాల్పుల కలకలం రేగింది. రెచ్చగొట్టే ధోరణితో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. వెంటనే భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు జరిపింది. సమర్థంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 2526 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24, 25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్ఓసీ వద్ద కాల్పులు జరిపింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. దీంతో ఆ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపున పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం ప్రదర్శనలుచేపట్టారు. చేతికి నల్లరంగు బ్యాండ్లు ధరించి నిరసన తెలిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజా దాడి నేపథ్యంలో పాక్‌పై దౌత్యపరంగా, సైనిక పరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు పహల్గాంలో దాడికి పాల్పడిన వ్యక్తు లు తమను తాము ముస్లింలుగా చెప్పుకొం టున్నప్పటికీ వారి చర్య ఇస్లామ్ మతానికి పూర్తి విరుద్ధమైనదని దిల్లీలోని చారిత్రక జామా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు.



## పాక్‌పై సొంత పౌరులే జోకులు..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి మాట్లాడుతూ సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. భారత్ తమకు నీళ్లు ఆపేస్తే నదుల్లో మళ్లీ రక్తం పారుతుందని మరో నేత హెచ్చరించారు. కాగా వారి మాటలపై స్పందిస్తూ పాక్ నెటిజన్లు తమ ప్రభుత్వంపై అసంతృప్తిని తెలిపేలా జోకులు పేల్చుతున్నారు. భారత్ తీసుకున్న పలు చర్యలపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో నీళ్లు ఆగిపోయిన ఫొటోను షేర్ చేస్తూ 'సబ్బు కళ్లల్లోకి వెళ్లింది.. భారత్ నీళ్లువదులు' అని నెటిజన్ రాసుకొచ్చారు. పాకిస్థాన్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తూ ఓ నెటిజన్ పేపర్‌బోర్డుతో తయారుచేసిన ఫైటర్ జెట్ లాంటి నిర్మాణంతో తయారుచేసిన మోటార్‌సైకిల్‌ను నడుపుతున్న పాక్ వ్యక్తి ఫొటోను షేర్ చేశారు. అలాంటి మరికొన్ని కొన్ని సరదా మీమ్స్ ఇవి..

'మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం రోజూ చంపేస్తోంది. లాహోర్ తీసుకుంటారా? అరగంటలో అక్కడేమీ లేదని తిరిగి ఇచ్చేస్తారు'

'భారత్.. పాకిస్థాన్‌ను స్వాధీనం చేసుకోవాలని అనుకుంటోంది. అదే జరిగితే ప్రజలపై డబ్బు ఖర్చు చేయడానికి, ప్రపంచ దేశాలను రుణ మాఫీలు చేయమని అడిగే అవసరం ఇక్కడి ప్రభుత్వానికి ఉండదు'.

## వాటికన్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ.. సానుకూలంగా చర్చలు

**వాటికన్, ఏప్రిల్ 26:** వాటికన్‌సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమైనట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు, ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారి చర్చించినట్లు, ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి. అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటిసారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్



స్పందిస్తూ.. కార్యక్ర మంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని అంతకుమించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతిఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతు న్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చు కోవాలని పుతిన్‌కు సూచించారు.

## గుజరాత్‌లో 450 మంది అక్రమ బంగ్లా శరణార్థులు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 26:** గుజరాత్‌లో అక్రమంగా ఉంటున్న సుమారు 450 మంది బంగ్లాదేశీ శరణార్థులను అరెస్టు చేశారు. అహ్మదాబాద్ సిటీలో నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ ద్వారా వీళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున పోలీసులు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్లు క్రైం బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియాన్ తెలిపారు. చాలా వరకు బంగ్లాదేశ్‌కు చెందిన శరణార్థుల్ని పట్టుకున్నామని, వాళ్లను దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ సరైన డాక్యుమెంట్లు లేకపోతే వాళ్లను డిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు, ఎకనామిక్ అఫెన్స్ వింగ్, ఆరో జోన్‌తో పాటు హెడ్‌క్వా ర్టర్స్‌కు చెందిన పోలీసులు ఈ కూంబింగ్ ఆపరే షన్‌లో పాల్గొన్నారు. కాంకరియా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆ అక్రమ వలసదారుల్ని బంధిం చినట్లు తెలిపారు. సూరత్‌లో కూడా గత రాత్రి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఎస్ఓజీ, డీసీబీ, ఏహెచ్‌టియూ, పీసీబీ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు వంద మందికిపైగా బంగ్లాదేశీలను అరెస్టు చేశారు. అక్ర మంగా ఇండియాలోకి ప్రవేశించిన బంగ్లాదేశీలు ఫేక్ డాక్యుమెంట్లతో సూరత్‌లో నివసిస్తున్నట్లు తెలిసింది. విచారణ తర్వాత అందర్నీ బం గ్లాదేశ్‌కు పంపనున్నట్లు స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు డీసీపీ రాజ్‌దీప్ సింగ్ నాకుం తెలిపారు.

## భారత్‌కు కోడలిని..ఇక్కడే ఉంటా..

### సీమా హైదర్

**లక్నో, ఏప్రిల్ 26:** భారత్‌లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సీమా హైదర్ విజ్ఞప్తి చేశారు. తాను ఖచ్చితంగా పాక్ కూతురినే అయినప్పటికీ ప్రస్తుతం భారత్‌కు కోడలినని ఈ క్రమంలో భారత్‌లో ఉండనివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంది. సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భారత్‌కు వచ్చిన వారంతా వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఆ తర్వాత సీమా హైదర్‌ను పాక్‌కు పంపాలనే డిమాండ్ మొదలైంది. వైరల్ అవుతున్న వీడియోలో సీమా హైదర్ మాట్లా



డుతూ 'నేను పాక్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఇప్పుడు వారి ఆశ్రయంలో ఉన్నానని మోదీ జీ, యోగి జీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను పాకిస్తాన్ కూతురిని, కానీ ఇప్పుడు నేను భారత్ కోడలిని. నన్ను ఇక్కడే ఉండనివ్వండి' అని పేర్కొంది. సచిన్ మీనాను వివాహం చేసుకున్న తర్వాత తాను హిందూ మతాన్ని స్వీకరించానని హైదర్ తెలిపింది. గ్రేటర్ నొయిడా నివాస సచిన్ మీనాతో ఆన్‌లైన్ పబ్‌జీ గేమ్ ద్వారా కనెక్ట్ అయ్యింది.

## అయోధ్య భక్తులకోసం భారీ ఓపెన్ పార్కింగ్


**అయోధ్య, ఏప్రిల్ 25:** అయోధ్య రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు శుభవార్త. ఐదు అంతస్తుల భవన సముదాయంలో భక్తుల సౌలభ్యం కోసం ఆధునిక ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మించాలని ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంఝా జంతారా సమీపంలోని 35 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పార్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పార్కింగ్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ మోడ్ కింద నిర్మితమవ్వనుంది. ఈ ప్రాజెక్టును ప్రజా పనుల శాఖకు చెందిన సీడీ2 యూనిట్ నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్ ఖర్చు అంచనా రూ.16,557 కోట్లు. అయోధ్యలో ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల భక్తుల రద్దీని అరికట్టడం సులువు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నిర్వహణ కూడా ఈజీ అవుతుందని యోచిస్తున్నారు. శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం తర్వాత అయోధ్యకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతిరోజూ లక్షలాది మంది రామయ్య దర్శనం కోసం వస్తున్నారు. దీంతో అయోధ్యలో పార్కింగ్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవడం పెద్ద సవాలుగా మారింది. ఈ ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల అయోధ్యలో ట్రాఫిక్ తగ్గుతుంది. అలాగే భక్తులు తమ వాహనాలను సురక్షితంగా, క్రమపద్ధతిలో పార్క్ చేసుకోవచ్చు. ఈ పార్కింగ్ ప్రాజెక్ట్ స్థానిక వ్యాపారాన్ని కూడా పెంచుతుంది. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 475 వాహనాలను పార్క్ చేయవచ్చు. ఇందులో చిన్న, పెద్ద వాహనాలకు ప్రత్యేక ప్రాంతాలను కేటాయించనున్నారు. ఐదు అంతస్తుల భవనంలో పార్కింగ్ స్థలంతో పాటు రెండు వసతి గృహాలు, 13 దుకాణాలు ఉంటాయి. దుకాణాల్లో స్థానిక ఉత్పత్తులు, ప్రసాదం, ఇతర వస్తువులను విక్రయిస్తారు. ఈ ప్రాజెక్టును ఈపీసీ మోడ్ కింద పూర్తి చేస్తారు.

27-4Pg6exHMNWJQE.qxd:27-4Pg6exHMNWJQE.qxd 01/01/01 10:27 AM Page 1



# మాలకొండలో అమ్మవారి దర్శనానికి మెట్లదారిలో భక్తుల ఇక్కట్లు

**వలేటివారిపాలెం (నెల్లూరు)ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** శనివారం నానా ఇబ్బందులుకు గురైనారు.క్యూలైన్‌లో ఒకరినొకరు రాసుకుంటూ,చెమటకి, ఉక్కపోతతో ఇబ్బందిపడ్డారు. నిర్వహకులును,పాలకులను నిందించారు.లక్ష్మీదేవీ అమ్మవారూ..కరుణించు తల్లీ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.అమ్మవారి ఆలయంకు రానూ,పోనూ వేరు వేరు దారి సౌకర్యం కలి ్పంచాలని అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు.ఆలయంకు వెళ్లే భక్తులకు,దర్శనానంతరం తిరిగి వచ్చే భక్తులుకు ఒకటే దారి కావడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అమ ్మవారు కొండశిఖరంపై కొలువై ఉన్నారు.ఈ ఆలయాన్ని లక్ష్మమ్మపేటగా పిలుస్తారు.ఇక్కడ కొలువై ఉండడానికి ఓ ప్రత్యేకత ఉంది.స్వామివారు వేటకై వెళ్లిన సందర్భంలో అడవిలో చెంచులక్ష్మిని పరిణయమాడడంతో లక్ష్మీదేవి కోపోద్రిక్తులైందట.ఆమె అలకపూని కొండశిఖరం మీదుకు వెళ్లి కొలువైనట్లు స్థలపురాణం చెప్తుంది.లక్ష్మక్కపేటకు వెళ్ల సందర ్భంగా పెద్దపెద్ద బండలుసైతం ఆమె కోపాగ్నికి బద్దలై రెండుగా చీలి దారి మార్గం ఏర్పాటుచేశాయి.ఈ చీలికదారికి ఓ ప్రత్యేకత ఉంది.ఈ దారిలో 340కి పైగా మెట్లు ఏర్పాటుచేశారు.ఎంతటి స్థూలకాయులైన అవలీలగా లక్ష్మక్కపేటకు చేరతారన్న నానుడి ఉంది. దీంతో మాలకొండవచ్చిన భక్తులు అమ్మవారి ఆలయంను సైతం సందర్శించిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ప్రస్తుతం దర్శనానికి వెళ్లే భక్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయంకు వెళ్లే మార్గమధ్యంలోని



మెట్లదారి ఇబ్బంది కలిగిస్తుంది.కొంతదూరం వరకు రానూ పోనూ ఒకటే మెట్లదారి.అక్కడ నుంచి కొండ పగుళ్లలో గల మెట్లదారిన అమ్మవారి ఆలయం చేరుకుంటారు.క్యూలో దర్శనానికి వెళ్లే భక్తులుకు,దర్శనం చేసుకొని తిరిగి వచ్చే భక్తులు ఎదురవుతున్నారు.దీంతో వందలాది మంది భక్తులు ప్రతిశనివారం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.పైగా కోతులు బెడద అధికంగా ఉంటుంది.చేతుల్లో ప్రసాదాలను లాక్కొని పోతుంటాయి.దీనితో భక్తులు అసహనానికి గురవుతున్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన నెల్లూరు పోలీసులు

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఇన్వెస్ట్మెంట్ పేరుతో అదనపు ఆదాయం ఆర్జించమంటూ ఆశ చూపి, ఆన్ లైన్ లో నగదు పెడితే 10 నుండి 15 ఆదాయం సంపాదించవచ్చని, ట్రేడింగ్ చేసే వారినే లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల ఆట కట్టించారు నెల్లూరు చిన్న బజార్ పోలీసులు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. నెల్లూరుకు చెందిన ఓ మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులకు తీగ లాగితే డొంకంతా కదిలినట్లు తరచూ ఎన్నో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా పోలీసుల వలలో చిక్కింది. నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠా ఇప్పటివరకు సుమారు రూ.2.46 కోట్లు బాధితుల నగదు కాజేసినట్లు పోలీసుల దర్యాప్తులో దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. - కేసు నమోదు: నెల్లూరు టౌన్ పరిధికి చెందిన మహిళకు, ఇన్వెస్ట్మెంట్ పేరుతో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని ఆశ చూపి, పలు దపాలుగా జమ చేసిన నగదుకు రెట్టింపు నగదు చూపిస్తూ 2.46 కోట్లు వేయించుకొని, బాధితురాలు నగదు బదిలీ చేసేందుకు ప్రయత్నించగా, వీలుకాకపోవడంతో మోసపోయానని గ్రహించి, ఈ నెల 9వ తేదీ చిన్నబజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసారు. - కేసు చేధన: జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య సూచనల మేరకు, టౌన్ డిఎస్పి సింధు ప్రియ పర్యవేక్షణలో, చిన్నబజార్ సిఐ చిట్టెం కోటేశ్వరరావు, సైబర్ క్రైమ్ సిఐవెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ముద్దాయిలను ఈనెల 25వ తేదీ సాయంత్రం సౌత్ నెల్లూరు రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చిన్న బజార్ పోలీసులు అరెస్టు చేశారు. - జరిగిన వృత్తాంతం:రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గోగారామ్, హేమంత్ కుమార్, కైలాష్, నగరమ్, రామారామ్ లతో పాటు చెన్నైకు చెందిన రామిశెట్టి వీరేశ్వర రావు, ఎం. రవి లు ముఠాగా



ఏర్పడి నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు వినియోగిస్తారు.

బయోమెట్రిక్ ధృవీకరణ అవసరం లేని రోడ్‌సైడ్ సేల్ పాయింట్ల నుండి డికేవైసీ ద్వారా సిమ్ కార్డులను పొందుతారు.

బ్యాంకు అధికారులను సంప్రదించి ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి కరెంట్ ఖాతాలను ఓపెన్ చేస్తారు.

## ఏనుగుల దాడిలో దుర్మరణం చెందిన సిద్ధయ్య కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్త,ప్రతినిధి:** తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో దుర్మరణం సిద్దయ్య చెందడం పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించాలని అన్నారు.

# కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ : మాజీ మంత్రి పేర్ని నాని

**- జగన్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు**

**- రాష్ట్రం అంటే అమరావతి అన్నట్లుగా రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు**

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్త,ప్రతినిధి:** చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ...బిజినెస్ తక్కువ అని వైసిపి నేత,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు ప్రగల్బాలు పలికి అధికారం లోకి వచ్చారు. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రచారం చేశారు. కలెక్టర్ కార్యాలయాలు కూడ తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు. ఇప్పుడు చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు...ప్రపంచ ఆర్థికవేత్తలకు కూడ చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు. చంద్రబాబును సిఎం చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు...జగన్ చేసిన అప్పులు కూడ తీరుస్తారని డబ్బాలు కొట్టారు...ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు...ఇపుపడు తలకు మించిన అప్పులు చేస్తున్నారని పేర్ని నాని తెలిపారు. ఇక కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్దంగా అప్పులు చేస్తున్నారని వైసిపి నేత పేర్ని నాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్దతి ప్రకారం అప్పులు తీసుకుంటారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయడం లేదు. బిల్డపు బాబాయ్ చంద్రబాబు,చిన్న బిల్డపు బాబాయి పవన్‌కళ్యాణ్






ఎన్నో కథలు చెప్పారు. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు. రాష్ట్రఅంటే అమరావతి మాత్రమే అన్నట్లుగా లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు.తగుదునమ్మా అన ్నట్లుగా మరో 44వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారు. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు వేయించుకొని మీ సంపద పెంచుకుంటున్నారు. ఇవాళ చూస్తూ చంద్రబాబు ఆస్థులు పెరిగాయి....స్పెషల్ ఫ్లైట్‌లో తిరిగుతున్నారు.... డిప్యూటీ సిఎం విమానాలు,హెలికాప్టర్‌లలో తిరుగుతున్నారంటూ పేర్ని నాని మండిపడ్డారు.ఇక జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

# పోలవరంపై రీ సర్వే చేయాలి : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు సర్వే సరిగా జరగలేదని, రీసర్వే నిర్వహించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం నిర్వాసితులు శనివారం ఆమెను కలిశారు. తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ జగన్‌హయాంలో ప్రాజెక్టు సర్వే సరిగా జరగలేదు. రీసర్వే నిర్వహించాలి. గతంలో ఆమోదయోగ్యం కాని ముంపు భూములిచ్చారు. కొత్తగా తరలించిన ప్రాంతాల్లో సరైన వసతులు లేవు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇతరుల పేర్లు ఉన్నట్లు ప్రజలు వాపోతున్నారు అని అన్నారు.పోలవరం ముంపు ప్రాంతాల నిర్వాసితులతో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ముఖాముఖిగా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ కి గిరిజనులు భూములు ఇచ్చారు మొత్తం 1.06 లక్షల కుటుంబాల త్యాగ ఫలం పోలవర అటువంటి నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం చేయలేదు కింద ఇప్పటికీ న్యాయం చేయలేదు ప్రాజెక్ట్ ను ఫేజ్ 1 , ఫేజ్ 2 అంటూ ముక్కలు



చేశారు 45.7 మీటర్ల ఎత్తు ప్రాజెక్ట్ ను 41.15 మీటర్ల కు కుదించారు దీనికి కారణం గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నే ఎత్తు తగ్గించి ప్యాకేజీలో చీలిక తెచ్చారు ఒక వీధికి అవతల 45 అంట... వీధికి ఇవతల 41 అంట అంటూ వ్యాఖ్యానించారు. ప్యాకేజీ ఇవ్వడంలో చేసిన సర్వే మొత్తం తప్పు ఈ సర్వే సాంకేతికంగా జరుగలేదు 2017 లో కటాఫ్ డేట్ పెట్టారు అప్పటికి 18 ఏళ్లు నిండని వాళ్లను పరిగణలోకి తీసుకోలేదు అప్పుడు 17 ఏళ్లు ఉన్న వాళ్ళు ఇప్పుడు 25 ఏళ్ళు ముంపు ప్రాంత బాధితుల సంఖ్య పై మళ్ళీ చేయాలిఇప్పటికీ వరకు ఇచ్చిన ళి ళి ప్యాకేజీలో ఇళ్లకు కనీస వసతులు లేవు మంచినీళ్ళు కూడా కిరోసిన్ వాసన వస్తుందట వసతులు కల్పించకుండా కొన్ని కుటుంబాలను తరలించారు భూమి కోల్పోయిన వాళ్లకు భూమి కింద పనికి రాని భూమి ఇచ్చారు ఇచ్చిన భూమి పై కూడా ఎటువంటి హక్కులు లేవు ఇచ్చిన భూమి ఎవరిదో కూడా తెలియదు అనే స్థాయిలో ఉంది ఇంకా 95 వేల కుటుంబాలకు ఇంకా న్యాయం చేయాల్సి ంది ఉంది కేవలం 11 వేల కుటుంబాలకు దక్కింది అరకొర పరిష్కారం మాత్రమే 95 వేల మంది బాధితుల భూములకు ఎటువంటి ప్రయోజనాలు లేవు ప్రభుత్వ ప్రయోజనాలు కూడా అందడం లేదు లోన్లు లేవు..క్రాప్ డ్యామేజి అమలు లేదు. కనీసం కరెంట్ స్తంభం పోతే వేసే దిక్కులేదు బాబు కి ,జగన్ కి పోలవరం నిర్వాసితులపై చిత్తశుద్ధి లేదు పోలవరం నిర్వాసితులను అశ్రద్ధ చేశారు.

# రీ సర్వే అధికారులకు బెదిరింపులు

## లంచాలు అడుగుతున్నారని ఫిర్యాదు చేస్తామన్న రైతులు

**తొట్టంబేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** పిజిఆర్ఎస్ పిర్యాదుపై రీసర్వే చేయడానికి విచ్చేసిన టాస్క్‌ఫోర్స్ సర్వేయర్ వి.రాంప్రసాద్, మండల సర్వేయర్ హరనాథ్‌లు శ్రీకృష్ణాపురంలో ఉన్న పొలంను సర్వేయాలని పిజిఆర్ఎస్‌లో టిపిటి 202503246368 దామోదర్‌రెడ్డి పిర్యాదు చేశారు దీంతో సమస్యను పరిష్కరించడానికి వచ్చిన అధికారులు ఇక్కడకు చేదు అనుభవం ఎదురైంది. అధికారులు లంచాలు తీసుకుంటున్నారని పేర్కొంటూ తాము మంత్రి నారాలోకేష్‌కు పిర్యాదు చేస్తామని తెలియజేయడంతో వారు వెనుదిరగాల్సి న పిరిస్థితి ఎదురైంది. వివరాల్లోకివెళితే కంచనపల్లి గ్రామంకుచెందిన దగ్గోలు దామోదర్‌రెడ్డి తన పొలాన్ని సర్వేచేయించి చూపించాలని కోరారు. ఇతనికి 4.20ఎకరాలు భూమి ఉండగా మాజీ ఎంపిపి కోవి చంద్రయ్యనాయుడు, కుటుంబసభ్యులపేరుపై బ్లాక్ నంబర్ 100లో 15.35ఎకరాలు ఉంది. అయితే దామోదర్‌రెడ్డి బోనుపల్లికి వెళ్ళేమార్గంలో ఉన్న భూములు తమవేనంటూ పిర్యాదు చేశారు. అయితే ఇక్కడ మట్టిని తొలగించడంతోపాటు తాము ఎలా సాగుచేసుకోవాలో తెలియడం లేదని పేర్కొన్నారు. వీరు సాగుచేసుకుంటున్న పొలంలో ఏఒక్కరికి పట్టాలు కానీ, ఎఫ్ఎంబి స్కెచ్‌లు లేవని తెలిపారు. ముందు ఒప్పుకున్నా తర్వాత తనకు సంబందం లేదని తన భూమి తనకు చూపీయాలంటూ పట్టుబట్టారు. అధికారులు ఎంతచెప్పినా వినకపోవడంతో ఉదయం 10గంటలకు అక్కడకు చేరిన వారు రాత్రి 8గంటల వరకు ఇక్కడే ఉన్నారు. రైతులే అధికారులను బెదిరిస్తుంటే తాము ఏం ఉద్యోగం చేయాలో తెలియడం లేదన్నారు. ఇరు వర్గాలు మద్య దామోదర్‌రెడ్డి తొలుత ఒప్పుకున్నా తర్వాత అడ్డం తిరిగాడు. అయితే మాజీ ఎంపిపి కోవిచంద్రయ్యనాయుడు మాత్రం వారికి భూమి వారికి కేటాయించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నా దామోదర్‌రెడ్డి ఒప్పుకోకపోవడంతో వెనుదిరిగారు.

# అభివృద్ధి పథంలో శ్రీకాకుళం

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతోందనికేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారన్నారు. జిల్లా లోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్ల పాలెం లో శనివారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాను స్వర్ణాంధ్ర రూపంలో తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. . జిల్లాలో కోస్టల్ కారిడార్, టూరిజం కారిడార్, విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు సీఎం దృష్టిలో ఉన్నాయని చెప్పారు. జిల్లా ఇన్చార్జి, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే ముఖ్యమంత్రి తపనని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లా డుతూ, గత ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.10 వేలు మినహా ఏదీ అందలేదని ఆక్షేపించారు.



# డ్వాక్రా మహిళలు వ్యాపారస్తులుగా

## రాణించాలన్నదే సిఎం సంకల్పం

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌ను ప్రారంభించనున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగర పాలక సంస్థకార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డవలప్‌మెంట్ ఫ్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండార్స్ కు మూడు రోజుల శిక్షనా కార్యక్రమం ముగింపు సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సాధారణంగా చేసే చిన్న చిన్న వృత్తులు కాకుడా పెద్దపెద్ద వ్యాపారాలు చేసే స్థాయికి ఎదగాలనేదే తన అభిమతమన్నారు. వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలంటే కంప్యూటర్‌పై కనీస అవగాహన ఉండాలన్నారు. అందుకు అవసరమైతే నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని ముఖ్యమంత్రి నమ్మకమన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ద్వాక్రా, మెప్మా మహిళలకు రూ.2500 కోట్ల విలువ చేసే ఇసుక వ్యాపారాన్ని అందించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నెల్లూరు నగరంలోని నిరుపేదలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతామని వెయ్యి మందితో దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 163 మంది వీధి వ్యాపారులను ఎంపిక చేసి వారితో దేశంలో ఎక్కడా లేని విధంగా స్మార్ట్ బజార్లను నిర్వహింపచేస్తున్నామన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడి హేయమైన చర్య

**-ఎపియూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:**కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్ర -దుల దాడి పిరికిపందల చర్యగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అభివర్ణించారు. ఏపీయూడబ్ల్యూజె అధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శనివారం విజయవాడ





ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పాత్రికేయుల పాద యాత్ర

ప్రెస్ క్లబ్ నుండి ధర్నాచౌక్ వరకు శాంతి యాత్రను కొనసాగించారు. ర్యాలీని ఉద్దేశించి ఐ వి సుబ్బారావు ప్రసంగిస్తూ శాంతియుత పర్యాటక ప్రాంతమైన పెహల్గాం లో పాక్ ఉగ్రవాదులు బరితెగించి పర్యాటకులను కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రతి ఒక్కరూ ఖండించాల్సి న అవసరం ఉందని, అందులో భాగంగానే ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో శాంతి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో నియంత్రణ రేఖ(ఎల్ఓసి) వెంబడి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇది భారత్, పాక్ ల మధ్య యుద్ధానికి దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ దేశాలు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఏపీయూడబ్ల్యూజే సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ కౌన్సి ల్ సభ్యుడు ఎస్కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జీ.రామారావు, శివరామ కృష్ణ, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడదల రజనికి హైకోర్టులో ఊరట

**-ఎడ్లపాడు స్టోన్ క్రషర్ కేసులో పిటిషన్ డిస్పోజ్ చేస్తూ ఉత్తర్వులు**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి విడదల రజనికి ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. ఎడ్లపాడు స్టోన్ క్రషర్ యాజమాన్యం నుండి 2.20 కోట్లు బలవంతంగా వసూలు చేశారని విడదల రజని,ఆమె మరిది గోపి,పిఏ రామకృష్ణపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ముగ్గురు హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేయగా హైకోర్టు విచారించింది. ఇందులో భాగంగా విడదల రజనీతో పాటు పిఏ రామకృష్ణకు 41ఎ నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసిబీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా విచారణకు సహకరించాలని విడదల రజనీకి,పిఏ రామకృష్ణకి ఆదేశాలు జారీ చేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. విడదల రజని మరిది గోపిని ఇప్పటికే అరెస్ట్ చేసామని ఏసిబి కోర్టుకు తెలపడంతో గోపీ పిటీషన్‌ను డిస్పోజ్ చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు.

# నీట్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో మెరిసిన గూడూరు వాసి డాక్టర్ పర్వత కీర్తి కుమార్



**గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** గూడూరు పట్టణం కర్ణాలవీధికి చెందిన డాక్టర్ పర్వత కీర్తి కుమార్ దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటాడు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఆయన 132వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం కీర్తి కుమార్ గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ ఈ ర్యాంక్ సాధించడంతో ఆయన తల్లిదండ్రులు,బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని (ప్రస్తుతం తిరుపతి జిల్లా) గూడూరులోని కర్ణాలవీధికి చెందిన పర్వత వెంకట రమణయ్య, కోటేశ్వరి దంపతుల కుమారుడు డాక్టర్ పర్వత కీర్తి కుమార్ వారి కుటుంబంలో చిన్నవాడుఆయన తండ్రి పర్వత వెంకట రమణయ్య వృత్తిరీత్యా నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ ప్రయివేట్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆమె వృత్తి రిత్యా ఏపీఎస్పీడీసీఎల్ గూడూరులో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అన్న(పెద్దవాడు) పర్వత క్రాంతి కుమార్, వృత్తిరిత్యా పంచాయతీ రాజ్ శాఖ డిపార్ట్మెంట్ లో వర్క్ చేస్తూ డిప్యూటేషన్ మీద ప్రస్తుతం ప్రభుత్వ పర్సనల్ అసిస్టెంట్(పి.ఏ)గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి వద్ద విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ విద్యాభ్యాసం టెన్త్ వరకు చిల్లకూరులోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్, ఇంటర్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎంబిబిఎస్ కడపలోని రిమ్స్, పి.జీ(ఎండీ) తెలంగాణలోని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్లో పూర్తి చేశారు. డాక్టర్ కీర్తి కుమార్ ప్రస్తుతం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తూ నీట్ సూపర్ స్పెషాలిటీ 2025 ప్రవేశాల పరీక్షలో జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించారు.

# రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిచేస్తాం మంత్రి నారాయణ

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ పరిధిలో రాయపాలెం అంబేద్కర్ పార్కును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్థానిక చిన్నారులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ డివిజన్ ఇన్‌ఛార్జ్ కువారపు బాలాజీ స్థానిక ముఖ్య నాయకులు మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన ఆట వస్తువులను పరిశీలించి చిన్నారులతో కాసేపు ఆటలాడారు. వేసవి సెలవుల్లో పిల్లలందరూ పార్కులో చక్కగా ఆడుకోవాలని, మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 9వ డివిజన్లో పార్కు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్కులో చిన్నారుల కోసం అధునాతన ఆట వస్తువులను ఏర్పాటు చేశారన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్నప్పుడు 103 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధితో పాటు సెంట్రల్ డివైడర్లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పార్కులను సరిగ్గా మెయింటైన్ చేయక తుప్పు పట్టి మూలనపడ్డాయన్నారు.

# చెరువులో మునిగి నలుగురు మృతి

**మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త.** ములకలచెరువు మండలంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాత మొలకలచెరువులోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఒక యువకుడు, మరో బాలిక ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లావణ్య (12), నందకిషోర్ (10) అనే ఇద్దరు పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వచ్చారు. వారు చెరువులోకి దిగారు.

# దుర్గమ్మ ఆలయంలో భగవత్ గీతోపదేశం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధ సమయంలో నరుడైన అర్జునునికి నారాయణుడైన శ్రీకృష్ణభగవానుడు చెప్పిన భగవత్‌గీతోపదేశాన్ని శనివారం దుర్గమ్మ వారి ఆలయంలో కళావేదికపై ఉపద్రష్ట గంగాధర్ అందించారు. విజయవాడకు చెందిన గంగాధర్ తన 3 సంవత్సరాల ప్రాయం లోనే దుర్గమ్మవారి ఆలయంలోనే గీతా ప్రవచనం ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజ రుగ్మతలు, పరిస్థితుల ప్రభావాలను ఎదుర్కొనే సామర్థ్యం ఒక భగవద్గీత పఠనంతోనే సాధ్యమని ఆయన ఉపదేశించారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి కంకిపాడుకు చెందిన పి శ్రీనివాసరావు, సత్యవతిల పేరిట రు.1లక్ష 1వేయి 116ల విరాళం శనివారం ఆలయాధికారులకు వారి కుటుంబసభ్యులు అందించారు. దాత కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య!

## ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న.. అంటూ లేఖ

**గంగవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన ఇంటర్ చదువుతున్న ఎస్ఎస్ యోగేష్(17) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది.ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న అంటూ ఓ లేఖ రాసి దయచేసి ఈ లెటర్‌ను మా నాన్నకు ఇవ్వండి అంటూ ఆపై విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పలువురిని కంటతడి పెట్టించిన సంఘటన ఇది.గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా..కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన సుబ్రమణ్యం మొదటి భార్య కుమారుడు యోగేష్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12న ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది.ఈ ఫలితాల్లో యోగేష్ మూడు సబ్జక్టులలో ఫెలవ్వడంతో ప్రైవేటు కళాశాల ప్రాంగణంలోని హాస్టల్‌లోనే ఉంటూ సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి చదువుకుంటున్నాడు.

27-4Pg7exHMNWJQE.qxd:27-4Pg7exHMNWJQE.qxd 01/01/01 10:12 AM Page 1





## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో జెఎన్‌టియు విసి కిషన్‌కుమార్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టీయూహెచ్) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిశారు. జెఎన్‌టియూ విసిగా నియమితులైన అనంతరం మొదటిసారి గవర్నర్‌ను కలిశారు. తాను గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు విసి తెలిపారు. గవర్నర్‌తో భేటి సందర్భంగా విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా పరమైన వినూత్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికల గురించి గవర్నర్‌కి వివరించారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధనలో నూతనత, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో సమన్వయాన్ని పెంపొందించడంలో యూనివర్సిటీ తీసుకుంటున్న చొరవను గవర్నర్ అభినందించారని విసి తెలిపారు.

## నాపై దాడి చేసిన వారిని న్యాయపరంగా ఎదుర్కొంటా

### చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కారణంగా తనపై దాడిచేసి కొట్టి, అవమా నించిన నిందితులను న్యాయపరంగా ఎదుర్కొంటానని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానార్చకులు రంగరాజన్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6న కుంభమేళాకు వెళ్లి తిరిగి వచ్చి అలసిపోయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నానన్నారు. మరుసటి రోజు అంటే 7న 20 మంది దుండగులు తన ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి రామరాజ్య స్థాపనకు తమకు సహకరించాలని కోరారన్నారు. అసలు వారి ఉద్దేశ్యమేమిటో అడిగానని, దీంతో కోపంతో తనపై దాడి చేసి కొట్టారన్నారు. భుజంపై నామాలున్న చోట తన్నారని, వీడియో రికార్డు చేసి తనను బెదిరించారన్నారు. తమ తర్వాతి టార్గెట్ చిన్నజీయర్ స్వామి అంటూ బెదిరిస్తూ వెళ్లిపోయారన్నారు. తమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డితో పాటు పలువురిని అరెస్టు చేశారని తెలిపారు. ప్రస్తుతం బెయిల్‌పై వచ్చిన వీరరాఘవ రెడ్డి పలు ప్రైవేట్ యూట్యూబ్ చానెళ్లలో తనపై అసత్యపు ఆరోణలు చేస్తున్నాడన్నారు. తనను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడంతో పాటు తన పరువుకు భంగం వాటిల్లేలా బహిరంగంగా మాట్లాడుతున్నాడన్నారు. అతని వ్యాఖ్యలపై న్యాయం పోరాటం చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని పేర్కొన్నారు. తనపై దాడి చేసిన రోజు ఒక్క ఫోన్ చేస్తే వారు చిలుకూరు దాటే వారు కాదని, కాని తాను అలా చేయలేదని, న్యాయపరంగానే వారిని ఎదుర్కొనేందుకు పోలీసులను ఆశ్రయించానన్నారు. వారికి శిక్షపడే వరకు వదిలిపెట్టేది లేదన్నారు.

## బంకర్లకు చేరుతున్న సరిహద్దు గ్రామాల ప్రజలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత భారత్...పాక్ సరిహద్దులో పరిస్థితులు క్రమేపి వేడెక్కుతున్నాయి. పహల్గాం దాడికి ముందు అంతా సవ్యంగా వున్న సరిహద్దు గ్రామాలలో ఇప్పుడు ఉద్రిక్తత పరిస్థితుల ఏర్పడ్డాయి. భారత్ తరపున ఇప్పటికే భారీగా భద్రతా బలగాలు సరిహద్దు వెంట మోహరించగా పాక్ కూడా అందుకు తగినట్లుగా బలగాలను దిం చింది. ఈ క్రమంలో సరిహద్దు గ్రామాలైన కర్మర్వ సహా మరికొన్ని చోట్ల బంకర్లను వాడడం గురించి ప్రజలకు పోలీసులు సూచనలు చేయసాగారు. అత్యవసర పరిస్థితుల్లో బంకర్లలో ఎలా జాగ్రత్తగా వుండాలి, నిత్యావసర వస్తువులను ఎలా జాగ్రత్త పరచుకోవాలి...? అనే విషయాలను పోలీసులు సరిహద్దు గ్రామాల ప్రజలకు చెబుతున్నారు. దీంతో కొందరు గ్రామస్తులు బంకర్లలో నిత్యావసర సరు కులతో వెళ్లడం ప్రారంభించారు.

సరిహద్దుల్లో ఇప్పటికే పాకిస్తాన్ కవ్వింపు చర్యల్లో భాగంగా కాల్పులకు దిగుతుండగా, దీనికి ధీటుగా భారత సైనికులు కూడా కాల్పులు జరుపుతుండడం విదితమే. ప హల్గాం దాడి తరువాత పాక్ నుంచి ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు కొనసాగుతుం డగా దీనిని భారత్ తిప్పికొడుతుందని రక్షణ రంగ అధికారులు చెబుతున్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా సరిహద్దు గ్రామాల ప్రజలను బంకర్లలో వుండేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. పోలీసులతో పాటు పౌర అధికారులు కూడా బంకర్ల వద్ద ఏర్పాట్లు చూడసాగారు. కార్గిల్ ఉదంతం తరువాత, పుల్వామలో సిఆర్‌పిఎఫ్ బలగాలపై జరిగిన ఆత్మాహుతి దాడి తరువాత బంకర్ల వాడకం పెరిగింది. వీటిని గతంలో కంటే మరింత ఆధునీకరించి, ఎక్కువ మంది వుండేలా తీర్చిదిద్దారు. పహ ల్గాం దాడి తరువాత తీర ప్రాంతాలలో భద్రతా బలగాలు భారీగా గాలింపు చర్యలు చేబడుతూ ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయసాగింది. ఉగ్రవాదుల ఇళ్లను కూడా పేల్చి వేసింది. దీనికి ప్రతీ కారంగా ఉగ్రవాదుల తరపున సరిహద్దుల్లోని గ్రామాలపై దాడులు జరిగే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో బంకర్లలో ప్రజల తరలింపు మొదలయ్యింది. గతంలో అనేకసార్లు ఇక్కడి ప్రజలు రోజుల తరబడి బంకర్లలో తలదాచుకున్న ఘటనలు వున్నాయి. అధికారికంగా పోలీసులు ప్రకటించే వరకు వీరంతా బంకర్లలోనే జీవనం సాగించారు. ఈసారి పరిస్థితులు ఎలా వుంటాయో? చూడాల్సి వుంది.

## ఓదెల-2 చిత్రానికి కులం చిచ్చు

### అభ్యంతరకర సన్నివేశాలు తొలగించాలని బిసి కమిషన్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఓదెల-2 చిత్రానికి భారీ షాక్ తగిలింది. ఈ చిత్రంలో కులం పేరుతో ఉన్న అభ్యంతరకరమైన దృశ్యాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ఆయా సన్నివేశాలను తొలగించాలని ప్రాంతీయ సెన్సార్ బోర్డు కమిషన్ సూచించింది. ఈ నెల విడుదల్న ఓదెల2 సినిమాలో ఒక వివాహ సన్నివేశంలో సర్పంచ్ 116 రూపాయలు కానుక రాయించిన విషయమై జరిగిన వాద ప్రతివాదనలో పిచ్చగుంట్ల కులం పేరును అభ్యంతరకరంగా వాడినట్టు తమ దృష్టికి వచ్చిందని బీసీ కమిషన్ పేర్కొంది. ఈ విషయంపై పిచ్చగుంట్ల కులానికి చెందిన వారు బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో దీనిపై స్పందించింది. ఆ సన్నివేశంలోని అభ్యంతరకర పదాలను తొలగించాలని కోరినట్టు వెల్లడించింది. ఆ సినిమా ప్రొడ్యూసర్, డెరెక్టర్, రచయిత, అభ్యంతర పదాలను వాడిన నటులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ విజ్ఞప్తి చేసింది. అలాగే ఫిలిం సెన్సార్ బోర్డు ఈ అభ్యంతరకర పదాలు ఉన్నటువంటి చిత్రాన్ని, ఆ పదాలు తొలగించకుండా కూడా సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వడాన్ని కమిషన్ తప్పు పట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం సినిమా థియేటర్లో నడుస్తున్నందున ఇకపైన జరిగే చిత్ర ప్రదర్శనలో ఈ అభ్యంతర పదాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. దీనిపై స్పందించిన సెన్సార్ బోర్డు అధికారి రాహుల్ గౌలీకర్ ఆ సన్నివేశంలోని అభ్యంతరకర పదాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారికి స్కిల్ కోర్సుల్లో శిక్షణ!

### ఎన్ఎస్‌డిసితో ఎంఒయు చేసుకోనున్న ఉన్నత విద్యామండలి

### జిల్లాకొక సెంటర్ ఏర్పాటు.. పైలట్ ప్రాజెక్టుగా నాగర్‌కర్నూల్‌లో ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యువత ప్రపంచంతో పోటీ పడేలా చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ముందుకు తీసుకుపోతోంది. రాష్ట్రంలో టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారికి స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించేలా చర్యలు తీసుకుంటోంది. టెన్త్, ఇంటర్ ఫెయిలైన వారితో పాటు డ్రాపౌట్ అయిన వారికి కూడా స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించడానికి ఉన్నత విద్యా మండలి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డిసి)తో అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకోవాలని భావిస్తోంది. ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకుని యువతకు వివిధ స్కిల్ కోరుసల్లో శిక్షణను ఇప్పించాలని భావిస్తోంది. ఇటువంటి శిక్షణా కేంద్రం ప్రతి జిల్లాలోనూ ఒకటి ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. సుమారు 39 స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. అయితే యువతకు స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం కోసం ఉన్నత విద్యా మండలి ఎదురు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ అక్కడ శిక్షణ ఇప్పించడం సాధ్యం కాదు కాబట్టి.. ప్రతి జిల్లాలోనూ ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి.. ఆ జిల్లాలో ఉన్న యువత దేని గురించి ఆలోచిస్తుందో సర్వే చేయించి తద్వారా అవే కోర్సుల్లో శిక్షణ ఇప్పించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. మే నెలలో ముఖ్యమంత్రి సమయం మేరకు ఎన్ఎస్‌డిసితో ఎంవోయూ చేసుకొన్న అనంతరం కేంద్రం నుంచి వచ్చే శిక్షకులతోపాటు రాష్ట్రం లోనూ శిక్షణ ఇచ్చిన వారితో యువతకు స్కిల్ కోర్సుల్లో ట్రెయినింగ్‌ను ఇవ్వాలని భావి స్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ట్రెయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నప్పటికీ.. పైలట్ ప్రాజెక్టుగా మొదటగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో వచ్చిన ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ స్కిల్ కోర్సు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తు న్నారు. రాష్ట్రంలోని యువతకు ఇంజనీరింగ్ కోర్సులు కాకుండా మిగిలిన సుమారు 39 కోర్సుల్లో ట్రెయినింగ్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారు. వాటిలో అగ్రికల్చర్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, డ్రోన్ టెక్నాలజీ తదితర 39 కోర్సుల్లో ట్రెయినింగ్ ఇవ్వాలని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో నలుగురు పాకిస్థానీయులకు నోటీసులు

### ఆదివారం రాత్రిలోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పహల్గాం దాడి తరువాత భారత్‌లో అక్ర మంగా లేదా వీసాలపై ఉంటున్న పాకిస్థానీయులను వెనక్కు పంపేందుకు చర్యలు తీసుకున్న కేంద్రం ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వ డం తెలిసిందే.

జంట నగరాలు, శివారు ప్రాంతాల్లో (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిష నరేట్ల పరిధులు) మొత్తం 213 మంది ఉన్నట్లుగా గుర్తించారు. వీరిలో తాత్కాలిక వీసాపై ఉన్న నలుగురిని వెనక్కు పంపేందుకు పోలీసు శాఖ చర్యలు చేబట్టి పాతబస్తీలో ఉంటున్న వారికి హైదరాబాద్ పోలీసులు శనివారం నోటీసులు ఇచ్చారు.

వీరిని ఆదివారం రాత్రిలోగా భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. వీరికి ఇచ్చిన తాత్కాలిక వీసాలు ఆదివారం తరువాత పని చేయవని పోలీసు శాఖ పేర్కొంది. హైదరాబాద్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్లే ఆ దేశ స్తులు విమానాల్లో లేదా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుగుండా వెళ్లేందుకు వీలు కల్పించారు. ఈ సరిహద్దు ఈ నెల 30వ తేదీవరకు తెరిచి ఉంటుంది. కాగా మిగతావారు దీర్ఘకాలిక వీసాపైవున్న వారు కావడంతో వారి విషయంలో ఏం చేయాలనే దానిపై రాష్ట్ర పోలీసు శాఖ కేంద్ర హోంశాఖతో సంప్రదింపులు జరు పుతోంది. ఇదే సమయంలో తెలంగాణలో మరో 13మంది పలు రకాల వీసాలపై ఉండగా వారిని కూడా వెనక్కు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉగ్రవాద దాడి బాధితులకు ఎల్ఐసీ సడలింపులు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు ఎల్ఐసీ సడలింపులు ప్రకటించింది. ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పౌరులు మరణించడం పట్ల ఎల్ఐసీ ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. బాధితులైన వారికి మద్దతు ఇవ్వడానికి, ఆర్థిక ఉపశమనం అందించడానికి క్లెయిమ్ పరిష్కారాలను వేగవంతం చేయనున్నట్లు ఆ సంస్థ సిఇఒ, ఎండి సిద్ధార్థ మొహంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలసీల హక్కుదారుల కష్టాలను తగ్గించడానికి అనేక రాయితీలను ప్రకటించారు. ఉగ్రవాద దాడిలో మృతి చెందినట్లు మరణ ధృవీకరణ పత్రాలకు బదులుగా, ప్రభుత్వ రికార్డులలోని ఏదైనా ఆధారాలు పాలసీదారు మరణించినట్లు లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన ఏదైనా పరిహారాన్ని మరణ రుజువుగా అంగీకరించబడుతుందన వెల్లడించారు. హక్కుదారులను చేరుకోవడానికి మరియు క్లెయిమ్‌లు బాధిత కుటుంబాలకు త్వరగా పరిష్కరించబడతాయని నిర్ధారించడానికి అన్ని ప్రయత్నాలు చేయబడతాయన్నారు. తదుపరి సహాయం కోసం హక్కుదారులు సమీపంలోని ఎల్ఐసీ బ్రాంచ్, డివిజన్, కస్టమర్ జోన్‌లను సంప్రదించవచ్చని, అలాగే హక్కుదారులు మా కాల్ సెంటర్ 022 68276827 కు కూడా కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.

## రవాణా రంగ రక్షణకు మోటార్ వాహన చట్టాన్ని సవరించాలి



రాష్ట్ర మోటార్ ట్రాన్స్ పోర్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సదస్సులో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

### కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** రవాణా రంగ రక్షణకై, మోటార్ వాహన చట్టం2019ని సవరించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికై, కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్రం లోని రవాణా రంగ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవాణారంగ కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019లో మోటారు వాహనాల చట్టానికి చేసిన సవరణలు ఉనికికే ప్రమాదాన్ని తెచ్చిపెట్టాయని, అప్పో సప్పో చేసి ఆటో, టాక్సీ, లారీ లాంటి వాహనాలు కొనుక్కొని బతుకుతున్న వారిని గెంటివేసి ఉబర్, ఓలా, రాపిడో, పోర్టర్ లాంటి కార్పొరేట్ సంస్థ లకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహ నాల చట్టంలో అగ్రిగేటర్ అనే కొత్త సెక్షన్93ను చేర్చింది. మొత్తంగా రవాణారంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్ట బడింది. రవాణా రం గాన్ని కాపాడడానికి, కార్మికుల సంక్షేమం, భారీగా పెరిగిన పెనాల్టీల తగ్గింపు, ఆత్మగౌరవంతో విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసింది. అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించినా, ప్రభుత్వంలో మాత్రం చలనం రాలేదు. నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నది. ఈ దుస్థితి ఇంకా కొనసాగాలా? బ్రతికినంత కాలం వెట్టిచాకిరీ చేస్తూ బానిస బతుకులు బతకాలా? ఇక సహించేది లేదని ఎలుగెత్తాలి! ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పికొట్టాలి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. అందుకే మేం 20న దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత రవాణారంగ కార్మికుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుష్పాల శ్రీకాంత్, ఎస్. దయానంద్ (ఐఎన్టియుసి), సిహెచ్. జంగయ్య (ఏఐటియుసి), వి. ప్రవీణ్ (టియుసిఐ), పి. రాంరెడ్డి (ఐఎఫ్ టియు), సిహెచ్. బాల నర్సింహా (బిఆర్టియు), పి. యాదగిరి (టిఎన్‌టియుసి), ఈ సదస్సుకు కె. అజయ్ బాబు (సిఐటియు), బి. రామకృష్ణారెడ్డి (ఐఎన్టియుసి), ఎస్. అశోక్ (ఏఐటియుసి), ఆర్. లింగం గౌడ్ (టియుసిఐ), ఎస్. రామకృష్ణ (బిఆర్టియు)లు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఎల్. కోటయ్య, సతీష్, రవి, ఉమరాఖాన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. రవాణారంగ కార్మికులందరూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## విద్యార్థిగా పాక్‌కు వెళ్లి ఉగ్రవాదిగా మారి..

### పహల్గాం ఉగ్రదాడి నిందితుడు ఆదిల్ హుస్సేన్ థోకర్ నేపథ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన పహల్గాం ఉగ్రదాడిలో నిందితుడుగా వున్న కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాకు చెందిన ఆదిల్ హుస్సేన్ థోకర్ వయస్సు కేవలం 20 ఏళ్లు మాత్రమే. ఇతను స్వగ్రామం బిజ్‌బెహారాకు సమీపంలోని గురీ. ఇది ఓ చిన్న గ్రామం. 2018లో 13 ఏళ్ల వయస్సులో ఓ ఉగ్రవాది అంతిమయాత్రలో ఇతను పాల్గొన్నాడు. ఆ తరువాత వున్నట్లుండి నిషిద్ధ ఛాందస సంస్థలు, ఉగ్రవాద సంస్థల సభ్యులతో సంబంధాలు పెంచుకున్నాడు. దీని తరువాత థోకర్ చదువుల కోసమని పాక్‌కు వీసా కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే లభించి ంది. 13 ఏళ్ల వయస్సులో టీనేజిలో పాకిస్తాన్‌కు చదువుకోసం వెళ్లిన థోకర్ అక్కడ ఏం చదువుకున్నాడో తెలియదు కానీ...ఉగ్రవాద సంస్థలు నిర్వహించే భారత వ్యతిరేక శిబిరాలలో చేరి భారత్‌కు బద్ధ వ్యతిరేకిగా మారాడు. 2018 నుంచి 2024 వరకు ఇతను ఎక్కడ వెళ్లిందనేది తెలియరాలేదు. భారత్ నుంచి పాకిస్తాన్‌కు వాఘా సరిహద్దు గుండా వెళ్లిన థోకర్ మళ్లీ రాకపోవడంతో ఇతని గు రించి నిఘా వర్గాలు ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కనిపించకుండా పోయిన బాలుడి కేసుగా పరిగణించారు. దీని తరువాత పాక్‌లోని పలు ఉగ్ర శిబిరాలలో శిక్షణ పొంది చివరగా లష్కర్ ఏ తోయిబాలో చేరాడు. అనంతరం ఆ సంస్థకు అనుబంధంగా వుండి కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న ఆర్‌టిఎఫ్‌లో చేరాడు. దీని తరువాత 2024 డిసెంబర్ నెలలో థోకర్ నలుగురు పాక్ ఉగ్రవాదులతో కలిసి పుంచ్ సెక్టార్ ద్వారా దొంగదారిన భారత్‌లోకి చొరబడ్డాడు. ఈ ప్రాంతం అంతా దట్టమైన అటవీ ప్రాంతం కావ డంతో గస్తీ పూర్తిస్థాయిలో వుండక పోవ డాన్ని థోకర్ తనకు అనుకూలంగా మలచుకుని భారత్‌లోకి వచ్చాడు. థోకర్‌తో పాటు భారత్‌లో అక్రమంగా వచ్చిన నలుగురు పాక్ ఉగ్రవాదుల్లో హాషీం మూసా అలియాస్ సులేమాన్ కూడా వున్నా డు. సులేమాన్ పహల్గాం దాడుల్లో కీలక సభ్యుడు కావడం గమనార్హం. కాగా గత ఏడాది డిసెంబర్ నెలలో భారత్‌కు వచ్చిన థోకర్ తన బృందంతో భద్రతా బలగాలకు చిక్కకుండా పలుమార్లు స్థావ రాలు మార్చినట్లు తేలింది. చివరగా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్‌లో పర్యటించిన సమయంలో థోకర్, సులేమాన్ సహా మరో ఇద్దరు పర్యాటకులపై దాడికి వ్యూహం రచించారని నిఘా వర్గాలు తేల్చాయి. ఇందుకోసం రెండు నెలలుగా రెక్కీ నిర్వహించాయి. పర్యాటకులు ఎక్కువగా వచ్చే వీలున్న బైసరీన్ లోయను ఎంచుకుని వారంతా ఒకచోట గు మికూడే చోటును ఎంచుకుని ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నలుగురు ముష్కరులు ఆటోమేటిక్ తుపాకులతో కాల్పులకు దిగారని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ కాల్పుల్లో 28 మంది పర్యాటకులు మరణించగా ఇందులో ఇద్దరు విదేశీయులు వున్నారు. ఈ దాడికి కారణమైన నలుగురిలో ఒకడైన థోకర్ అనంతనాగ్ జిల్లాకు చెందినవాడు కావడం స్థానికులను షాక్‌కు గురిచేసింది. ఈ దారుణం తరువాత అనంతనాగ్‌తో పాటు పరిసర ప్రాంతా లలో భద్రతా బలగాలు గాలింపు ముమ్మరం చేశాయి. ఉగ్రవాదుల స్థావ రాలతో పాటు వారి ఇళ్లను ధ్వంసం చేశారు.

## కరెంట్ బిల్లుల చెల్లింపుపై సమాచారం నమ్మొద్దు

### సంస్థ ద్వారా ఎటువంటి సందేశాలు రావు

### ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** విద్యుత్ వాడకం బిల్లులు, బకాయిల పేరుతో కొంతమంది వ్యక్తులు వినియోగదారులను మోసాలకు గురి చేస్తు న్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని దక్షిణ తెలంగాణ విద్యు త్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) హెచ్చరించింది. ప్రధానంగా వినియోగదారుల సెల్ ఫోన్లకు మెసేజ్, ఫోన్ చేయడం వంటి వాటి ద్వారా సంప్రదించి విద్యుత్ బిల్లులు, వాటి బకాయిలు పెండింగ్ లో ఉన్నా యని అవి వెంటనే కట్టకుంటే రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెబుతున్నారని శనివారం ఒక ప్రకటనలో ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఈ కరెంటు బిల్లుల విషయమై వెంటనే సంప్రదించాలిసిందిగా ఒక మొబైల్ నెం బర్‌ను ఆగంతకులు పంపుతున్నారని చెప్పారు. ఆ మెసేజ్‌లను నమ్మి ఎవరైనా వారిని సంప్రదిస్తే అటువంటి వినియోగదారుని బ్యాంకు అకౌంట్ మరియు డెబిట్ కార్డు వివరాలు తీసుకుని వారి అకౌంట్ల నుండి నగదును విత్ డ్రా చేస్తూ మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కనుక విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఇలాంటి మోసపూరిత మెసేజ్‌లు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు.

ఇక ఎస్పీడీసీఎల్ పంపించే మెసేజ్‌ల్లో విభాగం పేరు, యుఎస్‌సి, సర్వీస్ నంబర్, వినియోగదారుని పేరు బిల్లు మొత్తం ఉంటాయన్నారు. తమ సంస్థ ఎప్పుడూ మొబైల్ నంబర్ నుండి సందేశాలు పంపదని తేల్చిచెప్పారు. అలాగే తమ సంస్థ ఉద్యోగులు చెల్లింపు రసీదు తప్ప, బ్యాంక్ ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డ్ వివరాలను ఎన్నడూ సేకరించరని వెల్లడించారు.

అంతేకాకుండా సంస్థ విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం ఎస్ఎంఎస్, సందేశం ద్వారా ఎటువంటి వెబ్‌సైట్ లింకులను పంపదని తేల్చిచెప్పారు. విద్యుత్ వాడకం బిల్లులు, బకాయిల వివరాలను విద్యుత్ బిల్లు ద్వారా మాత్రమే వినియోగదారులకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. అలాగే వినియోగదారులు సంస్థ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ప్రస్తుత వినియోగ బిల్లులు మరియు బకాయిల సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. ఇక తమ సంస్థ రాత్రిపూట, అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను నిలిపివేయదని ఫరూఖీ స్పష్టం చేశారు.

# విద్య, పరిశోధనా రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలి

### ఘనంగా ఒయు 108వ వార్షికోత్సవాలు

### ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు ఆకాంక్ష




ఒయు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, నగర సిపి సివి ఆనంద్, వైస్‌ఛాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం 108 ఆవిర్భావ వేడుకలు ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరి గాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అశు వులు బాసిన వారికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రారం భమైన ఆవిర్భావ వేడుకల్లో కిక్కిరిసిన విద్యార్థులు, అధ్యా పకులు, పూర్వ విద్యార్థులు, ఉద్యోగుల మధ్య పునర్వైభవాన్ని సాధిద్దామని ఒయు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవ హారాల సలహాదారు, రాజ్యసభ మాజీ సభ్యుడు కె. కేశవ రావు మాట్లాడుతూ విద్య, పరిశోధనా రంగాల్లో ఒయు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఒయు పాత్ర కీలక మైనదన్నారు. సమకాలీన స్థితుగతులు, పరిస్థి తులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందిం చాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్, హైదరాబాద్ నగర పోలీ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ఒయూ విద్యార్థులు సమగ్ర ప్రతిభకు పర్యాయపదంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు కీలక భూమిక పోషించే అవకాశాన్ని వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. అతి చిన్న వయసులో ఐపీఎస్ అధికారిగా ఎంపిక య్యానని చెప్పుకొచ్చారు. ఓయూకు రుణపడి ఉన్నానన్న ఆనంద్ ఏదైనా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. తన తాత దూరదృష్టి పట్ల ఏడో నిజాం మీర్‌ఉస్మాన్ ఆలీఖాన్ మనవడు నవాబ్ మీర్ నజాఫ్‌అలీఖాన్ భావోద్వేగానికి లోనయ్యారు.

ఒయు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ విద్యా, పరిశోధనా రంగాల్లో ఓయూ ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రానున్న రోజుల్లో జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ 1966లో నియమించపడ్డ కొఠారి కమీషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరుకున్నప్పటికీ నేటికీ నాలుగు శాతానికి మించి కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఓ గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నానని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ గాలికి, నేలకు వైబ్రేషన్ ఉంటుందని అవకాశం దొరికిన ప్రతి సందర్భం ఓయూలో గడిపేందుకే ఇష్టపడుతానని అన్నారు. ఈ చెట్ల కిందే ఎన్నో పాటలు రాసిన సందర్భాన్ని గుర్తు చేశారు. జై భోలో తెలంగాణ... జనగర్జనలో జడివాన అంటూ తెలంగాణ ఉద్య మంలో ఉర్రూతలూగించిన తన పాటన మరో సారి పాడటంతో విద్యార్థులంగా గొంతు కలిపారు. తాను రాసిన జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం తెలంగాణ రాష్ట్ర గీతం కావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారి, కమిషనర్ కాలేజియేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఓయూకు అవసరమైన సహకారాన్ని అందిం చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఒఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్రనాయక్, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు సహా ఇతర సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ప్లే ఆఫ్స్‌పై ఉత్కంఠ

## టీమ్‌ల మధ్య పోటా పోటీ పోరు.. వెనకబడిన జట్లు అదుకునేనా!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజను అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటి వరకూ 49 మ్యాచ్‌లు జరిగాయి. ఇక ఐపీఎల్‌లో సాధారణంగా ఏవైనా జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే కనీసం 8 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఇక దీని ప్రకారం చూసినట్టయితే శనివారం రాత్రి జరగాల్సిన మ్యాచ్‌ను మినహాయిస్తే ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లు గెలిచి 1.104 నెట్ రన్ రేటుతో పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో మాత్రం ఓడిపోయింది. రన్ రేట్ కాస్త తక్కువగా ఉండటంతో 0.657 తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 9 మ్యాచ్‌లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మూడింటిలో ఓటమి పాలైంది. ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయం సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు టాప్ 4లో కొనసాగుతున్నాయి. ఇక పంజాబ్ కింగ్స్ 8 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో విజయంతో ప్రస్తుతం 5వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 8 మ్యాచ్‌ల్లో 3 మాత్రమే విజయం సాధించి మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఫలితంగా 7వ స్థానంలో కొనసాగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ చివరి నుంచి మూడో స్థానానికి చేరింది. అంటే పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్‌రైజర్స్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, 3 మ్యాచ్‌లు గెలిసి 6 మ్యాచ్‌ల్లో ఓడి -1.103 నెట్ రన్ రేట్‌తో కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ 9 మ్యాచ్‌లకు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో 8 వ స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ 9 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 మ్యాచ్‌ల్లో ఆధిక్యం కనబరిచి, -1.302 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో మాత్రం చిట్టచివరగా కొనసాగుతోంది. కాగా వాస్తవానికి చివరి నుంచి నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ అవకాశాలకు దాదాపు దారులు మూసుకుపోయనట్లే. కానీ గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి 7 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. ఆ తరవాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించింది. ఈ సీజన్ లో కూడా ఆర్సీబీ మాదిరిగానే ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తామని హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ ధీమా కనపరుస్తుండటం గమనార్హం. ఈ సీజన్‌లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ జట్లు ముందంజలో ఉన్నాయి. వీటిని దాటి పంజాబ్ మినహా ఏ జట్టు కూడా అర్హత సాధించే అవకాశాలు లేనట్లేనని లెక్కలు కడుతున్నారు. వీటిలో ఏయే జట్లు ఎన్ని మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ కి వెళ్తాయనేది ఆసక్తికరంగా తయారయింది.

## ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్ కోసం రంగం సిద్ధమైంది. తాయ్ లాండ్ వేదికగా ఈనెల జరుగనున్న 27వ రేసింగ్ కోసం హోండా ప్రకటించిన జట్టులో భారత్ నుంచి జోహన్ రీవ్స్, కెవిన్ కింటాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పోటీ ఉండే రేసింగ్ సర్క్యూట్లలో ఒకటైన ధజాయ్‌లాండ్ రేసింగ్‌లో జోహన్, కెవిన్..అంతర్జాతీయ రేసర్లతో పోటీపడనున్నారు. 2025 ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొత్తం ఆరు రౌండ్లు జరుగనున్నాయి. థాయ్‌లాండ్‌లోని చాంగ్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో తొలి రౌండ్ మొదలుకానుంది. కెవిన్ ఇప్పటికే ఏఆర్ఆర్‌సీ సీజన్లలో అనుభవం పొందిన రైడర్ కాగా, జోహన్ మాత్రం తొలిసారి అంతర్జాతీయ టోర్నీలో పోటీపడుతున్నాడు. సీజన్ ఏడు రౌండ్లు కలిగి ఉంటుంది, ప్రతి రౌండ్‌కు రెండు రేసులు నిర్వహించబడతాయి. కాగా ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను మొదటిసారిగా 1996లో నిర్వహించారు, ఇది మోటార్ సైకిల్ రేసింగ్ క్రీడ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆసియావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ 1997లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మ్ (ఇంటర్నేషనల్ మోటార్ సైక్లింగ్ ఫెడరేషన్) ఆమోదం పొందింది. అప్పటి నుండి ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మ్ ఆసియా ఖండాంతర ఛాంపియన్‌షిప్‌గా గుర్తించబడింది.

## భారత యువ బాక్సర్ల జోరు.. 43 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు పంచ్‌లతో చెలరేగుతున్నారు. ప్రత్యర్థులను అలవోకగా చిత్తు చేస్తూ పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే 39 పతకాలు ఖరారు కాగా శనివారం మరో నలుగురు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. దాంతో, ఈసారి దాదాపు 43 పతకాలు భారత బాక్సర్ల ఖాతాలో చేరనున్నాయి. జోర్డాన్ వేదికగా ఆసియా బాక్సింగ్ సమాఖ్య నిర్వహిస్తున్న అండర్ 15, అండర్ 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత కుర్రాళ్లు, అమ్మాయిలు తమ పంచ్ పవర్ చూపిస్తున్నారు. అండర్ 17 పురుషుల విభాగంలో అమన్ సివచ్ (63 కిలోలు), దేవాన్ష్ (80 కిలోలు) తమ తడాఖా చూపించారు. ఐదో రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఫిలిప్పీన్స్, జోర్డాన్‌కు చెందిన ఆటగాళ్లను మట్టికరిపించారు. మహిళల 60 కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్ పంచ్‌కు జోర్డాన్ బాక్సర్ అయా అల్హసనత్ చేతులెత్తేసింది. కనీస పోరాటం చేయకుండానే 50తో చిత్తుగా ఓడిపోయింది. ఇక 70 కిలోల ఫైట్‌లో హిమాన్షు పాలస్తీనా బాక్సర్ చేతిలో పోరాడి ఓడిపోయింది.







## వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో..
# భారత్ క్రీడాకారిణుల ఓటమి

### ముగిసిన శ్రీజ, మనిక, యశస్వి పోరు

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నమెంట్‌లో భారత్ రెండో ర్యాంకర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాలం ముగిసింది. మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన శ్రీజ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. ఇక సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ శ్రీజ 6-11, 9-11, 8-11తో ప్రపంచ 76వ ర్యాంకర్, స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కాల్‌బెర్గ్ చేతిలో పరాజయం చెందింది. 23 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ తన సర్వీస్‌లో 12 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 11 పాయింట్లు సాధించింది. భారత్ నంబర్ వన్, ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక బత్రా కూడా అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్‌కే చెందిన దియా చిటాలె 12-10, 5-11, 9-11, 11-4, 11-4తో మనికను బోల్తా కొట్టించి ప్రీక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన దియా 38 నిమిషాల్లో మనికను ఓడించింది. తన సర్వీస్ 29 పాయింట్లను సాధించిన దియా ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సొంతం చేసుకుంది. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ యశస్విని ఘోర్పడే తొలి రౌండ్‌లో 7-11, 6-11, 9-11తో జపాన్‌కు చెందిన అనె యుసెవా చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సుతీర్థ ముఖర్జీ భారత్ ద్వయం 11-7, 8-11, 8-11, 10-12తో చైనా జంట జు కిహు-యంగ్ హుజి చేతిలో పరాజయం చెందింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సత్యన్ జ్ఞానశేఖరన్ ద్వయం 11-6, 11-9, 11-9తో సెర్బియి జోడీ దిమిత్రి లెవాజెక్-ఇజబెలాపై గెలిచింది. అయితే అనంతరం క్వార్టర్ ఫైనల్లో శ్రీజ-సత్యన్ 6-11, 11-2, 18-16, 2-11, 4-11తో భారత్‌కే చెందిన మనుష్ షా -దియా చిటాలె చేతిలో ఓడిపోయారు.

## అజ్లాన్ షా కప్‌లో పాక్‌కు నో

### కోలుకోలేని దెబ్బతీసిన మలేసియా హాకీ సమాఖ్య

**న్యూఢిల్లీ:** సుప్రసిద్ధ హాకీ టోర్నమెంట్ అజ్లాన్ షా కప్‌లో పాకిస్థాన్‌కు ఘోరమైన ఎదురు దెబ్బ తగలింది. ఈ టోర్నీలో పాకిస్థాన్ జట్టు ఈసారి పోటీ పడే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీ నిర్వహకులకు పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీహెచ్‌ఎఫ్) బకాయిలు పడటంతో మలేషియా హాకీ సమాఖ్య (ఎమ్‌హెచ్‌ఎఫ్) అహ్వానాన్ని నిలిపివేసింది. దీంతో పాకిస్థాన్ హాకీ జట్టుకు కోలుకోలేని పరాభవం చవిచూసినట్లయింది. రెండేళ్ల క్రితం 2023లో జరిగిన హాకీ టోర్నమెంట్‌కు సంబంధించిన 10,349 డాలర్లు (8,83,582 రూపాయలు) బకాయిలను జోహర్ హాకీ సంఘం (జేహెచ్‌ఏ)కు ఇంకా చెల్లించ లేదు. అందుకే ఈసారి పాకిస్థాన్‌కు అహ్వానాన్ని పంపడం లేదనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు నిర్వహకులు ప్రకటించారు. జోహర్ హాకీ సంఘం నిబంధనల ప్రకారం ఆ లోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల సభ్యులకు మాత్రం ఆతిధ్య ఏర్పాట్లు చేస్తారు. అంతేకాని వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు, హాకీ సమాఖ్య ఉన్నతాధికారులు వస్తే బస, స్థానిక రవాణా, ఇతరత్రా ఖర్చులన్నీ వారే భరించాల్సి ఉంటుంది. 2023 అక్టోబరులో జరిగిన టోర్నమెంట్కుఉ సంబంధించి ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, హాకీ అధికారులకు అయిన ఖర్చులను చెల్లించ లేదు. ఇందుకు సంబంధించి ఇది వరకే మలేషియా హాకీ, జేహెచ్‌ఏ వర్గాలు పాకిస్థాన్ సమాఖ్యకు లేఖ రాసినప్పటికీ చెల్లింపులు మాత్రం చేయలేదు. కుటుంబ సభ్యులు, సమాఖ్య అధికారులు ఆటగాళ్లకు బస కల్పించిన లగ్జరీ హోటల్స్‌లోనే గడిపారు. దీనిపై జోహర్ సంఘం మలేషియా సమాఖ్యకు తెలపడంతో బకాయిలు రాబట్టేందుకు పాకిస్థాన్ హాకీ సమాఖ్యకు అహ్వానం పంపకూడదని కీలక నిర్ణయం తీసుకుంది.

# వాణిజ్యం

## రూ.57.5 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షి త ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుఎస్ డాలర్‌లో హెచ్చుతగ్గులు, యుఎస్ ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి.



కొత్త డేటా ప్రకారం, మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6 టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదేకాలంలో ఇది 822.1 టన్నులు. ఇటి నివేదిక ప్రకారం, 2021-22లో ఆర్‌బిఐ 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత 2023, 2024లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది.


## డిసిబి లాభాలు అప్, ఆర్‌బిఎల్ లాభాలు డౌన్..




**ముంబై, ఫిబ్రవరి 26:** ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్చితో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన పనితీరు చూపించింది. లాభం క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే 14శాతం పెరిగి రూ.177 కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.156 కోట్లుగానే ఉండడం విశేషం. మొత్తం ఆదాయం రూ.1,581 కోట్ల నుంచి రూ.1,961కోట్లకు వృద్ధి చెందింది. బ్యాంకు స్థూల నిరర్థక రుణ ఆస్తులు (ఎన్‌పిఎలు) 2.99 శాతంగా నమోదయ్యాయి. క్రితం యేడాది ఇదే త్రైమాసికం చివరికి ఇవి 3.23 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు పెద్దగా మార్పు లేకుండా 1.12 శాతానికి పరిమితమయ్యాయి. క్రితం యేడాది ఇదే కాలంలో ఇవి 1.11 శాతంగా ఉన్నాయి. వాటాదారుల వద్దనున్న ప్రతి షేరుకు రూ.1.35 చొప్పున డివిడెంట్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఎజిఎం) వాటాదారులు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగ ఆర్‌బిఎల్ బ్యాంకు కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో గణనీయంగా అంటే 76శాతం తగ్గిపోయింది. రూ.89 కోట్ల లాభం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.364 కోట్లుగా ఉండగా, 2024 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.47 కోట్లుగా ఉండడం విశేషం. నికర వడ్డీ ఆదాయం 2 శాతం తగ్గి రూ.1,563 కోట్లుగా నమోదైంది. రుణాల్లో 7 శాతం వృద్ధి కనిపించింది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు కేటాయింపులు రూ.785 కోట్లకు పెరిగిపోవడం లాభాలకు కోత పెట్టింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఇవి రూ.414 కోట్లుగానే ఉన్నాయి. నికర వడ్డీ మార్జిన్ 5.54 శాతం నుంచి 4.89 శాతానికి తగ్గింది. బ్యాంకు రుణ ఆస్తుల నాణ్యతను గమనిస్తే, స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు)2.6 శాతంగా నమోదయ్యాయి. క్రితంయేడాది ఇదేకాలంలో ఇవి 2.65శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు కూడా 0.74 శాతం నుంచి 0.29 శాతానికి తగ్గాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.695 కోట్ల లాభం నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,168కోట్లుగా ఉంది. ప్రతీ షేరుకు రూ.1 చొప్పున డివిడెండ్ పంపిణీకి బోర్డు సిఫారసు చేసింది.

## విమాన సంస్థలకు డిజిసిఎ అడ్వైజరీ

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది. పాక్ గగనతలం మూసి వేత కారణంగా ఎయిర్‌లైన్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయని డీజీసీఏ పేర్కొంది. అంతర్జాతీయ విమానాల రాకపోకల కు ప్రయాణ సమయం పెరగనున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే విమాన యాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. అంతేకాక విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతూ.. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కన బెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



## పత్యక్ష పన్ను వసూళ్లు రూ.27.02 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ప్రత్యక్ష పన్ను వసూళ్లలో భారతదేశం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించింది. స్థూల వసూళ్లు 15.59శాతం పెరిగి రూ.27.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అధిక కార్పొరేట్, నాన్-కార్పొరేట్ పన్ను ఆదాయాలు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (ఎస్‌టిటి) రాబడుల్లో పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల దేశం బలమైన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను విధానాన్ని ప్రతిబింబిస్తుంది. కార్పొరేట్ పన్ను వసూళ్లు 2024-25లో రూ.12.72 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు యేడాది ఇది రూ.11.31 లక్షల కోట్లుగా ఉంది. నాన్ కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.11.68 లక్షల కోట్ల నుంచి 2024-25లో రూ.13.73 లక్షల కోట్లకు పెరిగాయి. కేపిటల్ మార్కెట్లలో కార్యకలాపాలు పెరగడంతో ఎస్‌టిటి రాబడులు రూ.34,192 కోట్ల నుంచి రూ.53,296 కోట్లకు పెరిగాయి. రిఫండ్లను పరిగణనలోకి తీసుకుంటే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.26 లక్షల కోట్లతో 26.04 శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.60 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 13.57శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఇది ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ చట్టబద్ధమైన రీఫండ్ క్లెయిమ్‌లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తుంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరగడం భారత ఆర్థిక వృద్ధికి సానుకూల సంకేతం. ప్రభుత్వ ఆదాయాన్ని బలోపేతం చేయడం, రుణాలపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు ఇది తోడ్పడుతుంది. అధిక పన్ను ఆదాయాలు మౌలిక సదుపాయాలు, సాంఘిక సంక్షేమం, ఇతర కీలక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి వీలు కల్పిస్తాయి.



## మారుతి రాబడులు రూ.40,920 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా గతేడాది చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్ప వెనకడుగుతో రూ.3,911 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు ప్రభావం చూపాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.3,952 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.38,471 కోట్ల నుంచి రూ.40,920 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు 8శాతానికిపైగా పెరిగి రూ.37,585 కోట్లకు చేరాయి. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ.135 డివిడెండ్ ప్రకటించింది. ఈ కాలంలో 3శాతం అధికంగా 6,04,635 యూనిట్ల అమ్మకాలు సాధించింది. ఒక త్రైమాసికంకు ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధికం. దేశీయ విక్రయాలు 3శాతం వృద్ధితో 5,19,546 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు 8శాతం పెరిగి 85,089గా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి మారుతీ కన్సాలిడేటెడ్ నికర లాభం 7.5శాతం పుంజుకుని రూ.14,500 కోట్లయింది. 2023-24లో రూ.13,488 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,41,858 కోట్ల నుంచి రూ.1,52,913 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో మొత్తం 22,34,266 వాహనాలను విక్రయించింది. వెరసి గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు, ఎగుమతులను నమోదు చేసింది. దేశీయంగా మందగమనం ఉన్నప్పటికీ పటిష్ట ఫలితాలు సాధించినట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌సి భార్గవ్ పేర్కొన్నారు.




## 'ఇవి' విడిభాగాల తయారీలోకి హిండాల్కో..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) విడిభాగాల తయారీ విభాగంలోకి ప్రవేశించినట్లు హిండాల్కో వెల్లడించింది. ఇందుకు సంబంధించి పుణెలోని చకాన్‌లో రూ.500 కోట్లతో తేలికపాటి బ్యాటరీ సొల్యూషన్స్ ఉత్పత్తి కోసం తయారీ ప్లాంటును ప్రారంభించింది. ఎంఅండ్ఎం సంస్థకు 10వేల అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్లను కూడా అందించినట్లు కంపెనీ సందర్భంగా తెలిపింది. మహీంద్రాతో కలిసి అభివృద్ధి చేసిన ఈ బ్యాటరీ ఎన్‌క్లోజర్, సాధారణ ఉక్కు డిజైన్లతో పోలిస్తే 40శాతం తక్కువ బరువు ఉంటుంది. వాహన రేంజి సుమారు 8-10 శాతం మెరుగుపడుతుంది. దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకుని దేశీయంగానే అత్యంత నాణ్యమైన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు చకాన్ ప్లాంటు తోడ్పడగలదని హిండాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్ తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps